
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
హైదరాబాద్ fb.com/vaartha
PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
20-5-2023 శనివారం సంపుటి : 29 సంచిక : 109 పేజీలు : 10+4 వెల : 6.50

మూడు దేశాల పర్యటనకు ప్రధాని మోడీ 5లో

అదానీ, హిండెన్‌బర్గ్ కేసులో సెబీ దర్యాప్తు సహేతుకమే

## ధాన్యం కొనాలంటూ
# రోడ్డెక్కిన అన్నదాతలు
### రోజురోజుకు ఆందోళనలు ఉధృతం

**హైదరాబాద్, మే 19, ప్రభాతవార్త:** ధాన్యం కొనుగోలు చేయాలని, తరుగు తగ్గించాలంటూ తెలంగాణలో అన్నదాతలు చేస్తున్న ఆందోళనలు, నిరసనలు రోజురోజుకూ ఉధృతమవుతున్నాయి. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో అన్నదాతలు రోడ్డెక్కుతున్నారు. రోజులు గడుస్తున్నా ధాన్యం కొనుగోలు చేయడం లేదని, కాంటా పెట్టిన చోట కిలోల కొద్దీ తరుగు తీస్తున్నారని, లారీల కొరత పేరు చెబుతూ రవాణా చేయడం లేదని రైతులు ఆగ్రహాలు వ్యక్తం చేస్తున్నారు. ఎక్కడికెక్కడ నిరసనలు చేపడుతున్నారు. ధాన్యాన్ని తగులబెట్టి ఆగ్రహాలు వ్యక్తం చేస్తున్నారు. జనగామ జిల్లా స్టేషన్‌ఘన్‌పూర్‌లో ఓ రైతు పురుగు మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసుకోబోగా, దీంతో అప్రమత్తమైన తోటి రైతులు దాన్ని అడ్డుకున్నారు.
శుక్రవారం రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో ధాన్యం బస్తాలకు నిప్పుపెట్టి, అధికారుల తీరు పట్ల తీవ్ర వ్యతిరేకతను వ్యక్తంచేస్తున్నారు. ఇందులో భాగంగా ధాన్యం కొనుగోలు చేయాలని, కోత పెట్టకుండా తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ≫2



# 2వేల నోటు రద్దు

● ఆర్‌బిఐ సంచలన నిర్ణయం ● సెప్టెంబర్ 30 వరకు నోట్లు మార్చుకునే అవకాశం ● రోజుకు రూ. 20వేల చొప్పున ఏ బ్యాంక్‌లోనైనా నోట్లు మార్చుకోవచ్చు ● ప్రజలకు ఇక రెండువేల నోట్లు ఇవ్వొద్దని బ్యాంకులకు ఆదేశం

**న్యూఢిల్లీ, మే 19:** ప్రస్తుతం చెలామణీలో ఉన్న రెండువేల రూపాయల కరెన్సీనోట్లను ఇకపై ఉపసంహారిస్తున్నట్లు భారత రిజర్వుబ్యాంకుప్రకటించింది. ప్రస్తుతం చెలామణిలో ఉన్ననోట్లను బ్యాంకుల్లో డిపాజిట్ చేసుకోవాలని, లేనిపక్షంలో చిన్న స్థాయి నోట్లకు వచ్చే సెప్టెంబరు 30వ తేదీలోపు మార్పిడిచేసుకోవాలని ఆర్‌బిఐ ప్రకటించింది. నిర్వహణ సామర్థ్యం, వెసులుబాటుకోసం, బ్యాంకు రోజువారి కార్యకలాపాలకు ఎలాంటి అంతరాయం కలుకుండా రెండువేలనోట్ల ఎక్ఛేంజిని ఒకేసారి 20వేలకు మించకుండా చేసుకోవచ్చని ప్రభుత్వరంగ బ్యాంకుల్లో ఏబ్యాంకులో అయినా మార్పిడిచేసుకోవచ్చని తెలిపారు. బ్యాంకుల పనివేళల్లో రోజువారి విధులకు అడ్డంకిగా మారకుండా ఉండేందుకే రోజుకు ఒక వ్యక్తి 20వేల వరకూ నోట్లనున మార్పిడిచేసుకునే సౌలభ్యం ఈనెల 23నుంచి అమలుకు వస్తుందని ఆర్‌బిఐ స్పష్టంచేసింది. స్వచ్ఛమైన కరెన్సీన చెలామణి లక్ష్యంతో ఆర్‌బిఐ ప్రస్తుతం ఉన్న రెండువేల కరెన్సీ నోట్లను ఉపసంహారిస్తోందని, సెప్టెంబరు 30వ తేదీవరకూ అన్ని బ్యాంకులు వాటిని మార్పిడిచేసుకోవడం, లేదా డిపాజిట్ చేసుకునేందుకు కస్టమర్లకు వెడులుబాటు కల్పించాలనిసూచించింది. ఇకపై బ్యాంకులు రెండువేల నోట్లను జారీచేయవద్దని తక్షణమే ఈ ఆదేశాలు అమలుకు వస్తాయని వివరించింది. ఆర్‌బిఐ 21 ప్రాంతీయ కార్యాలయాల్లోకూడా 20వేలకు మించకుండా రెండువేల కరెన్సీనోట్లను మార్చుకోవచ్చని వివరించింది. 2000 కరెన్సీనోట్లను 2016లో అమలుకు తెచ్చింది. ఆనాడు 500రూపాయలు, 1000 రూపాయల కరెన్సీనోట్లను రద్దుచేసి వాటిస్థానంలో 2000 నోట్లను అమలుకు తెచ్చింది. వాస్తవానికి 2016లోనే ఈ నోట్లను చెలామణిలోకి తెచ్చిఆన 2018:19 సంవత్సరాలోనే ఈ నోట్ల ముద్రణను నిలిపివేసింది. 2017 నాటికి చెలామణిలో ఉన్న నగదు మొత్తంలో రూ.2 వేల నోట్ల వాటా 89శాతంగా ఉంది. 2018 మార్చి 31వ తేదీనాటికి 6.73 లక్షలకోట్ల విలువైన నోట్లు చెలామణిలో ఉన్నాయి. 2023 మార్చినాటికి ఆ విలువ రూ.3.62 లక్షలకోట్లకుతగ్గింది. చెలామణిలో ఉన్న మొత్తం నగదులో 2వేలనోట్ల వాటా 10.8శాతానికితగ్గినట్లు ఆర్‌బిఐ వెల్లడించింది.

## జూన్ 2 నుంచి దశాబ్ది ఉత్సవాలు
### 21 రోజులు నిర్వహణ
### పల్లెపల్లెలో పండుగలా ఏర్పాట్లు

**హైదరాబాద్, మే 19 ప్రభాతవార్త:** పది సంవత్సరాల సుదీర్ఘకాలం పరిపాలనలో ఓ మరిచిపోలేని మైలు రాయి అని, స్వరాష్ట్రంలో సుపరిపాలన కెసిఆర్‌కే సాధ్యమని మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. రాష్ట్రావతరణ దశాబ్ది ఉత్సవాలను ఒక పండగలా, మరిచిపోలేని ఓ తీపి జ్ఞాపకంగా ఘనంగా నిర్వహించాలని నిర్ణయించారు. అందుకు అనుగుణంగా జూన్ 2 నుంచి 23 వరకు 21 రోజుల పాటు అత్యంత వైభవంగా ఈ ఉత్సవాలు నిర్వహించాలన్నారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖలను సమున్నతంగా నిలిపే విధంగా ఉత్సవాలు నిర్వహించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. సిఎం ఆదేశాల మేరకు శుక్రవారం సచివాలయంలో ఉన్నతాధికారులు సందీప్ కుమార్ సుల్తానియాతో పాలు ఇతర అధికారులతో సమీక్షాసమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా 21 రోజులు పాటు రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలు నిర్వహించాలన్నారు. పల్లెపల్లెలో పండగలా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అదేవిధంగా గ్రామ గ్రామగ్రామ సభలు నిర్వహించాలని, పల్లె ప్రగతి నివేదికలు అందించాలన్నారు.గ్రామాల్లో మహిళా సంఘాలఉత్పత్తుల ప్రదర్శనలు నిర్వ ≫2

# యుఎస్‌లో పెట్టుబడుల వేట


వాషిగ్టన్ డిసిలో పలు ఐటి కంపెనీల ప్రతినిధులతో మంత్రి కెటిఆర్

### సెంటర్ ఫర్ ఎక్సలెన్స్‌ని ఏర్పాటు చేయనున్న జాప్‌కామ్ గ్రూప్
### కరీంనగర్‌లో మెడికల్ కోడింగ్ సేవల కేంద్రాన్ని విస్తరించనున్న ఎక్లాట్ సంస్థ
### మంత్రి కెటిఆర్‌తో సమావేశం అనంతరం ప్రకటించిన సంస్థలు

**హైదరాబాద్, మే 19 ప్రభాతవార్త:** తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు పలు కంపెనీలు ఆసక్తి చూపిస్తున్నాయి. మంత్రి కెటిఆర్ పెట్టుబడుల వేట అమెరికాలో విజయవంతంగా కొనసాగుతోంది. శుక్రవారం వాషింగ్టన్ డిసిలో కెటిఆర్‌తో సమావేశమై పలుకంపెనీలు తెలంగాణలో పెట్టుబడులకు సంబంధించిన ప్రకటనలు చేశాయి. తెలంగాణలో సెంటర్ ఆఫ్ ఎక్సలెంట్‌ని ఏర్పాటు చేయనున్న జాప్ కామ్ గ్రూప్ ప్రకటించింది. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, ఎన్‌ఎల్‌పి ఆధారిత ఉత్పత్తులను తయారీలో పేరొందిన జాప్ కాం కంపెనీ హైదరాబాద్‌లో తన కేంద్రాన్ని ఏర్పాటుచేసేందుకు ముందుకు వచ్చింది. ఫైనాన్స్, టెక్నాలజీ, రిటైల్ రంగాలకు సంబంధించిన సాఫ్ట్‌వేర్ ఉత్పత్తులను ఈ కేంద్రం నుంచి తయారు చేయనుంది. అమెరికాతో పాటు భారత దేశంలోనూ జాబ్ కాం తన కార్యకలాపాలను నిర్వహిస్తుంది. ప్రస్తుతం ఏర్పాటు చేస్తున్న ఈసెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌తో ముందుగా 500 మందిని సంవత్సరంలోగా మొత్తంగా 1000 మందికి ఉద్యోగ అవకాశాలను లభించబోతున్నాయి. మంత్రి కెటిఆర్‌తో జాఫ్ కాం ఫౌండర్, సిఇఒ కిషోర్ పల్లంరెడ్డి వాషింగ్టన్ డిసిలో సమావేశం అయ్యాక సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు తాలుకు ప్రకటన చేసింది.
ప్రపంచ ప్రఖ్యాత హెల్త్‌కేర్ కంపెనీ 3ఎంకు మెడికల్ కోడింగ్ క్లినికల్ డాక్యుమెంటేషన్ సేవలను అందించేందుకు ఎక్లాట్ హెల్త్ సొల్యూషన్ ఒక అవగాహన ఒప్పందాన్ని కుదర్చుకుంది. దీనికి సంబంధించి కేంద్రాన్ని కరీంనగర్‌లో ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తామని ప్రకటిచింది. తొలుత 100 మంది ఉద్యోగులతో ప్రారంభమయ్యే ఈ కేంద్రం భవిష్యత్తులో 200 మంది పనిచేయనున్నారు. మంత్రి కెటిఆర్ 3ఎం, ఎక్లాట్ హెల్త్ సొల్యూషన్ కంపెనీ ప్రతినిధులు సమావేశం అయ్యారు. 40 సంవత్సరాలుగా హెల్త్ కేర్ రంగంలో విస్తృతమైన సేవలు అందిస్తున్న ఈ కంపెనీలు తెలంగాణ ఉన్న అవకాశాలపై చర్చించారు.
కరీంనగర్‌లో తమ మెడికల్ కోడింగ్‌కు సంబంధించిన టెక్నాలజీ సర్వీసులను పనిచేస్తున్నామని ఎక్లాట్ కంపెనీ సిఇఒ కార్తీక్ పోలసోని తెలిపారు. కరీంనగర్‌లో తమ కంపెనీ సేవలను అందిస్తుందని, ప్రధానంగా గ్రామీణ యువతకు ముఖ్యంగా మహిళలకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు వీలు కలుగుతుందన్నారు. లైఫ్ సైన్స్ హెల్త్ కేర్ రంగాల్లో తెలంగాణ ప్రభుత్వం విజన్ పట్ల ప్రశంసలు కురిపించిన త్రీఎం సిఇఒ సందీప్ వాద్వా, తమ సేవలను మరింత విస్తరించేందుకు ఎలక్ట్రాతో భాగస్వామ్యం ఒప్పందంపట్ల హర్షంవ్యక్తం చేశారు. జెనెసిస్ బయోటెక్నాలజీ సంస్థ తన విస్తరణ ప్రణాళికలను ప్రకటించింది. మంత్రి కెటిఆర్‌తో సమావేశం అనంతరం కంపెనీ ఒక ప్రకటన విడుదల చేసింది. కంపెనీ విస్తరణపై ≫2



## 'ఉగ్ర' చర్యలు ఆపితేనే
# పాక్‌తో చర్చలు
### నిక్కీ ఏసియాతో ప్రధాని మోడీ ఇంటర్వ్యూ

**హిరోషిమా, మే 19:** జి7 దేశాల కూటమి సదస్సుల్లో పాల్గొనేందుకు జపాన్‌నగరం హిరోషిమా చేరుకున్న ప్రధాని నిక్కీ టైమ్స్‌కు ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. పాకిస్థాన్‌తో దౌత్యపరమైన, స్నేహపూర్వక సంబంధాలు కొనసాగించేందుకు తాము సిద్ధమేనని,అయితే సరిహద్దుల్లో ఉగ్రవాదాన్ని ప్రోత్సహించడం వంటి చర్యలు కట్టిపెట్టాలని, అలాగే ఉగ్రవాదులు, ఉగ్రవాద స్థావారాలకు ఆశ్రయం ఇవ్వబోమన్న స్పష్టమైన వాతావరణం ఉంటేనే తాము పాకిస్థాన్‌తో దౌత్యపరమైన చర్చలకు ముందుకువస్తామని మోడీ తెలిపారు. భారత్‌తో మైత్రీబంధం అనేది ఇపుడు పాకిస్థాన్‌పై ఆధారపడి ఉందని, పాకిస్థాన్ ఇందుకు తగిన చర్యలు తీసుకోవాల్సి ఉంటుంద ≫2


ప్రమాదంలో నుజ్జునుజ్జయిన కారు

## లారీని ఢీకొన్న కారు
### నార్సింగిలో ఘోర ప్రమాదం
### నలుగురు విద్యార్థులు మృతి
### మరికొందరికి తీవ్ర గాయాలు

**హైదరాబాద్, మే 19 ప్రభాతవార్త:** అందరూ ఇంటర్మీడియట్ కుర్రోళ్లు..అందరి వయస్సు 20 ఏళ్లలోపు..మొత్తం 12 మంది విద్యార్థులు.. అందరూ ఉండేది కూకట్‌పల్లి, నిజాంపేట, బాచుపల్లిలోనే. హాలిడేస్‌లోఎంజాయ్ చేయటం కోసం ఫ్రెండ్స్ అందరూ రిసార్ట్స్ వెళదాం అని ఫిక్స్ అయ్యారు. దీంతో 7 సీటర్ కారును తీసుకుని..అందులో 12 మంది ఎక్కారు. ప్రసాద్ అనే యువకుడు డ్రైవ్ చేస్తున్నాడు. కారు స్పీడ్ 100 కిలోమీటర్లపై ఉండగా.. ఓషెన్‌పార్క్ వైపువెళ్తుండగా నార్సింగ్ వద్ద రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. ఓ బస్సును ఓవర్ టేక్ చేయడానికి ప్రయత్నించి..రోడ్డు పక్కన ఆగి ఉన్న లారీని ఢీకొట్టాడు. కారు రైట్ సైడ్..అతి వేగంతో లారీ వెనుక భాగాన్ని ఢీకొనటంతో.. రైట్ సైడ్ కూర్చున్న నాలుగురు విద్యార్థులు చనిపోయారు. ప్రమాదం జరిగిన వెంటనే కారులోని ఎయిర్ బెలూన్స్ ఓపెన్ అయినా ఫలితం లేకుండా పోయింది. కారు నుజ్జునుజ్జు అయ్యింది.యాక్సిడెంట్ జరిగిన వెంటనే కారులోనే హర్షిత, అంకిత అనే సొంత అక్కాచెల్లెళ్లు చనిపోయారు. అదే ప్రమాదంలో నితిన్, అమృత్ అనే ఇద్దరు విద్యార్థులు సైతం చనిపోయారు. మిగతా వాళ్లకు తీవ్ర గాయాలు అయ్యాయి. గాయపడ్డ వారికి మెహిదీపట్నం ప్రీమియర్ హాస్పిటల్‌లో ట్రీట్మెంట్ అందిస్తున్నారు. డ్రైవింగ్ చేస్తున్న ప్రసాద్ కూడా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. మృతదేహాలను గాంధీ ఆస్పత్రికి తరలించారు. శుక్రవారం ఉదయం హైదరాబాద్ శివార్లలోని నార్సింగ్ దగ్గర జరిగిన ఈ ఘోర రోడ్డు ప్రమాదం తొమ్మిది కుటుంబాల్లో విషాదం నింపింది.

# కన్నడ కేబినెట్ ప్రమాణం నేడే



### సామాజిక వర్గాలను బేరీజు వేస్తూ 34 మంది మంత్రులుండే అవకాశం
### హాజరుకానున్న కాంగ్రెస్ మిత్రపక్షాల నేతలు

**న్యూఢిల్లీ, మే 19:** కర్ణాటక ముఖ్యమంత్రిగా సిద్ధరామయ్య, డిప్యూటీగా డికె శివకుమార్‌ల ప్రమాణ స్వీకారానికి సర్వం సిద్ధం అయింది. శనివారం కంఠీరవ స్టేడియంలో వీరి ప్రమాణస్వీకారానికి అధికార యంత్రాంగం సత్వర ఏర్పాట్లుచేస్తోంది ఈలోపు కర్ణాటక మంత్రివర్గంలోనికి తీసుకునే ఎమ్మెల్యేల పేర్లను ఎవరెవరిని తీసుకోవాలన్న ప్రణాళికలపై హైకమాండ్‌తో చర్చించేందుకు ఇరువురునేతలు ఢిల్లీకి వెళ్లారు. మంత్రివర్గంలోనికి తీసుకునే ఎమ్మెల్యేల వివరాలు, వారికి ఏఏ పోర్టుఫోలియోలు కేటాయించాలన్న వివరాలపై పార్టీ కేంద్ర నాయకత్వంతో చర్చించనున్నారు. ముందు రోజు సమావేశం అయిన కాంగ్రెస్ శాసనసభా పక్షం సిద్ధరామయ్యను తమ నేతగా ఎన్నుకున్నది. అంతేకాకుండా వెంటనే గవర్నర్‌ను కలిసి ప్రభుత్వం ఏర్పాటుకు ఆహ్వానించాలని లేఖ ఇచ్చారు. ప్రతిగా గవర్నర్‌కూడా సిద్ధరామయ్యను ప్రభుత్వం ఏర్పాటుచేయాలని ఆమోదం తెలిపారు.
మధ్యాహ్నం 12.30 గంటలకు కంఠీరవ స్టేడియంలో సిద్ధరామయ్య, డికె శివకుమార్‌లు ప్రమాణ స్వీకారంచేస్తారు. ఈ కార్యక్రమానికి రాహుల్, సోనియా, ఖర్గేలతోపాటు ప్రియాంకలను కూడా ఆహ్వానించేందుకు ఢిల్లీకి ఇచ్చినట్లు తెలిపారు. ప్రచారంలో వారే మాకు మార్గనిర్దేశనం చేసారని, వ్యక్తిగతంగా తాను వారందరినీ ఆహ్వానించాలని నిర్ణయించినట్లు శివకుమార్ తెలిపారు. ఎంతమంది ఇతర పార్టీల నేతలు హాజరవుతారన్న అంశంపై వారు మాట్లాడుతూ మావరకూ మేం పార్టీ కేంద్ర అధ్యక్షుడు, గాంధీ కుటుంబసభ్యులను ఆహ్వానించేం ≫2



## దళితుల భూముల్లో 'రియల్' వ్యాపారం
# ఆపండి
### సిఎం కెసిఆర్‌కు బండిసంజయ్ లేఖ

**హైదరాబాద్, మే 19 ప్రభాతవార్త:** దళితులు, గిరిజనుల భూముల్లో రియల్ ఎస్టేట్ వ్యాపారాలను ఆపాలని, వారికి ఉన్న కనీస జీవనాధారాన్ని కాపాడాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సిఎం కెసిఆర్‌కు శుక్రవారంనాడు లేఖ రాసారు. ఎన్నో ఏళ్ల క్రితం దళితులకు, గిరిజనులకు అసైన్ చేసిన ≫2

## రైతాంగం బాగుపడేదాకా
# బిఆర్ఎస్ పోరాటం
### కాంగ్రెస్ దేశానికి చేసిందేమీ లేదు..
### నాందేడ్‌లో బిఆర్ఎస్ శిక్షణ శిబిరం ప్రారంభించిన సిఎం కెసిఆర్


బిఆర్ఎస్ శిక్షణ శిబిరంలో సిఎం కెసిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మే19:** దేశంలో రైతాంగం బాగుపడే వరకు బిఆర్ఎస్ పార్టీ పోరాటం ఆగదని ఆ పార్టీ అధినేత, తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు అన్నారు. మహారాష్ట్రలోని నాందేడ్‌లో బిఆర్ఎస్ పార్టీ శిక్షణ శిబిరాన్ని శుక్రవారం నాడు సిఎం కెసిఆర్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. రెండు రోజుల పాటు ఈ శిక్షణా శిబిరాన్ని కొనసాగించనున్నారు. తర్వాత ఆయన బిఆర్ఎస్ జెండాను ఆవిష్కరించారు. మహనీయుల చిత్రపటాలకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిఎం ప్రసంగిస్తూ స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు దాటినా దేశంలో సమస్యలు పరిష్కారం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. చిన్న దేశాలైన సింగపూర్,మలేషియా గొప్పగా అభివృద్ధి చెందాయని వెల్లడించారు. మహారాష్ట్ర,తెలంగాణ రాష్ట్రాల మధ్య ఒక ప్రత్యేక అనుబంధం ఉందని సిఎం కెసిఆర్ చెప్పారు. రెండు రాష్ట్రాలు వేల కిలోమీటర్ల మేర సరిహద్దును పంచుకుంటున్నాయని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనతికాలంలోనే అనేక సమస్యలను పరిష్కరించుకున్నామని తెలిపారు. కృష్ణా, గోదావరి నదులు పుట్టిన మహారాష్ట్రలో నీటి కొరత ఎందుకని ఆయన ప్రశ్నించారు. అకోలా,ఔరంగాబాద్‌లో వారానికోసారి తాగునీరు ఇస్తున్నారని, దేశం మొత్తం దాదాపు ఒకే తరహా పరిస్థితి ఉందన్నారు. తెలంగాణలో ≫2

# వార్షిక రుణ లక్ష్యం రూ. 2.42 లక్షల కోట్లు


ఎస్ఎల్‌బిసి సమావేశంలో వార్షిక రుణ ప్రణాళికను విడుదలచేసిన మంత్రి హరీష్‌రావు

### వ్యవసాయ రంగానికి రూ. 1.12 లక్షల కోట్లు
### ప్రణాళిక లక్ష్యాలు పూర్తి చేయాలి
### బ్యాంకర్లను కోరిన మంత్రి హరీష్‌రావు

**హైదరాబాద్, మే 19, ప్రభాతవార్త:** భారీ వార్షిక రుణ ప్రణాళికను రూపొందించినా, వాటిలక్ష్యాలను పూర్తి చేయాల్సిన బాధ్యత బ్యాంకులపై ఉందని ఆర్థిక శాఖ మంత్రి హరీష్‌రావు అన్నారు. రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ సమావేశం హైదరాబాద్‌లో శుక్రవారం జరిగింది. ఇందులో వ్యవసాయ మంత్రి నిరంజన్‌రెడ్డితో కలిసి వార్షిక ప్రణాళికను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆర్థిక మంత్రి మాట్లాడుతూ వార్షిక రుణలక్ష్యం 2,42,775 కోట్ల రూపాయలుగా నిర్ధారించడం మంచి పరిణామమన్నారు. విద్య, వైద్యం, గృహసంబంధ, వ్యవసాయ, దాని అనుబంధ రంగాలతో పాటు, ప్రభుత్వ ప్రధాన్య రంగాలకు రుణాలు ఎక్కువగా మంజూరు చేయాలని సూచించారు. అలాగే డెయిరీ, మత్స్య సంబంధిత రుణ దరఖాస్తులు తిరస్కరించకుండా మంజూరు చేయాలన్నారు.
రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి ప్రణాళికలవల్ల దేశంలోనే తెలంగాణ అత్యంత వేగంగా అభివృద్ధి చెందని చెప్పారు. దేశ జిడిపికి తెలంగాణ అందిస్తున్న వాటా 2014-15లో 4.1 శాతం ఉంటే, 2022-23లో 4.8శాతానికి పెరిగిందని వివరించారు రైతు బంధు, 24 గంటల ఉచిత విద్యుత్, మిషన్ కాకతీయ, కాళేశ్వరం, ఇతర సాగు నీటి ప్రాజెక్టుల నిర్మాణం, వ్యవసాయ అనుబంధ రంగాలకు ప్రోత్సాహం, మత్స్య, గొర్రెల పంపిణీ తదితర వాటి వల్ల గణ నీయమైన వృద్ధి నమోదైందన్నారు. రాష్ట్రంలోని 100 జిల్లాలు డిజిటల్ జిల్లాలుగా గుర్తింపు పొందడం గొప్ప విషయమని పేర్కొన్నారు. రైతు బంధు, పంట సొమ్ము, ఆసరా పెన్షన్ల సొమ్మును నిలుపుదల చేయవద్దని తెలిపారు. మారుమూల గ్రామాలకు మంజూరైన బ్యాంకులను అక్కడే ఏర్పాటు చేయాలన్నారు. ఆయిల్ పామ్ విస్తరణ, ఎంఎస్ఎంఈలకు ఎక్కువగా రుణాలుఇవ్వాలని, స్వయం సహాయక సంఘాలకు నిబంధనల మేరకు వడ్డీలు వసూలు చేయాలని చెప్పారు. ఈ సమా ≫2

## సిబిఐ విచారణకు అవినాష్ మళ్లీ
# గైర్హాజర్
### తల్లికి చికిత్సకోసం కర్నూలు పయనం

**హైదరాబాద్, మే 19, ప్రభాతవార్త:** మాజీ మంత్రి వై.ఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో సహనిందితుడుగా వున్న కడప ఎంపి అవినాష్ రెడ్డి మరోసారి సిబిఐ విచారణకు గైర్హాజర్ అయ్యారు. ముందుగా నిర్ణయించిన దాని ప్రకారం శుక్రవారం నాడు అవినాష్‌రెడ్డి హైదరాబాద్‌లోని సిబిఐ కార్యాలయానికి విచారణకు రావాల్సివుంది. హైదరాబాద్‌లోనే వున్న అవినాష్ రెడ్డి సిబిఐ విచారణకు హాజరయ్యేందుకు రెడీ అవుతున్న తరుణంలో పులివెందులలో తన ఇంట్లో పూజ చేస్తున్న క్రమంలో తల్లి శ్రీలక్ష్మి కళ్లు తిరిగి పడిపోయినట్లు అందిన సమాచారంతో ఆయన హుటాహుటిన పులివెందులకు బయలుదేరారు. ఉదయం ≫2


శుక్రవారం న్యూఢిల్లీలో భూవిజ్ఞాన శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరిస్తున్న కిరణ్ రిజుజు

# బిఆర్‌ఎస్ పోరాటం

ఇంటింటికి పుష్కలంగా తాగునీరు అందిస్తున్నామని,మహారాష్ట్రలో పలుచోట్ల వారానికి ఒకసారి మాత్రమే తాగునీరు వచ్చే దుస్థితి ఉందని సిఎం గుర్తు చేశారు. కరువుతో అల్లాడిన తెలంగాణ నేడు దేశంలో అత్యధిక ధాన్యం పండిస్తున్నదని, రైతుబంధు సాయం నేరుగా రైతుల ఖాతాల్లో జమ అవుతుందని చెప్పారు. దశాబ్దాల పాటు పాలించిన కాంగ్రెస్ పార్టీ దేశానికి చేసిందేమీ లేదని ప్రశ్నించారు. దేశంలో రైతులు ఎప్పుడూ పోరాటం చేయాల్సిన దుస్థితి ఎందుకని నిలదీశారు. దేశ రైతాంగం బాగుపడే వరకు బిఆర్‌ఎస్ పోరాటం ఆగదని చెప్పారు.దేశం మొత్తం మార్పు తేవాలనే లక్ష్యంతో బిఆర్‌ఎస్ ఆవిర్భవించిందని సిఎం కెసిఆర్ పునరుద్ఘాటించారు.
దేశంలో పుష్కలంగా నీటి వనరులు ఉన్నా వాడుకోలేక వృథా చేస్తున్నామని సిఎం తెలిపారు. దేశంలో ఏటా 1.40 లక్షల టిఎంసీల వర్షం పడుతుందని మనం కేవలం 20వేల టిఎంసీల నీటిని మాత్రమే వాడుకో గలుగుతున్నామని అన్నారు. ఇది దేశాన్ని ఇన్నాళ్లు పాలించిన వారి పనితీరు అని ముఖ్యమంత్రి ఎద్దేవా చేశారు.దాదాపు అన్ని రాష్ట్రాల్లో తీవ్రమైన రైతు ఉద్యమాలు జరిగాయని, ఆందోళనల్లో ఎందరో రైతులు తూటాలకు బలయ్యారని పేర్కొన్నారు. రైతులంటే గౌరవం లేదా? రైతులు ఎల్లకాలం పోరాటాలు చేస్తూ బలి కావాల్సిందేనా అని ప్రశ్నించారు. ఇంత పెద్ద దేశంలో నాలుగైదు భారీ ప్రాజెక్టులు ఎందుకు కట్టుకుంటలేదని ప్రశ్న లేవనెత్తారు. నేడు దేశ రాజధాని ఢిల్లీలో నీరు కూడా దొరకడం లేదని, కరెంట్ ఉండదని, దేశంలో వేలాది టిఎంసీల నీరు సముద్రం పాలవుతున్నాయన్నారు. ప్రస్తుతం దేశంలోని ప్రజలంతా తెలంగాణ మాడల్ కావాలని కోరుకుంటున్నారని అన్నారు.

# దశాబ్ది ఉత్సవాలు

హించాలని, ఊరూరా మౌలిక సదుపాయాలపై దండోరా నిర్వహించాలన్నారు. అమరవీరులకు ఘనంగా నివాళులు అర్పించాలని, ప్రగతి ఫలాలు, ప్రజలకు తెలిసేనా ర్యాలీలు, మానవహారాలు నిర్వహించాలని ఆదేశించారు. అన్ని వర్గాల ప్రజలు భాగస్వామ్యం అయ్యేలా చూడాలన్నారు. రాష్ట్రావతరణ దశాబ్ది ఉత్సవాల అన్ని కార్యక్రమాలలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ పనితీరు ప్రత్యేకంగా స్పష్టంగా కనిపించాలన్నారు. అందుకు తగినట్లుగా ఆయా అంశాలను రూపొందించాలన్నారు. ఈ సమావేశంలో స్పెషల్ కమిషనర్ ప్రసాద్, డిప్యూటీ కమిషనర్ జాన్ వెస్లీ, రామారావు, రవీందర్, మిషన్ భగీరథ ఈఎన్‌సి కృపాకర్‌రెడ్డి, సెర్ప్ డైరక్టర్ రజితలు పాల్గొన్నారు.

# యుఎస్‌లో పెట్టుబడుల వేట

మంత్రి కెటిఆర్ హర్షం వ్యక్తం చేశారు. ఈ నిర్ణయంతో ఇన్సులిన్ ధరలు అందుబాటులోకి రావడంతో పాటు కోట్లాది మంది డయాబెటిస్ పేషంట్లకు ఉపయోగంగా ఉంటుందన్నారు. జినోమ్ వ్యాలీలో 50 మిలియన్ డాలర్ల పెట్టుబడిగా పెట్టిన కంపెనీ తాజాగా మరో 50 నుంచి 60 మిలియన్ల డాలర్ల అదనపు పెట్టుబడితో రీ కాంటినెంట్ బల్క్ మ్యాన్యుఫ్యాక్చరింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడంపై మంత్రి హర్షం వ్యక్తంచేశారు. ఇప్పటికే సంస్థకు 250 మందికిపైగా ఉద్యోగులు ఉన్నారని, మరో 300 మందికి ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉందన్నారు.

**ద్వితీయ శ్రేణి పట్టణాల్లో 2500 ఐటి ఉద్యోగాలు**

హైదరాబాద్ అవల అపార ఐటి ఉద్యోగ ఉపాధి అవకాశాలు రానున్నాయి. అమెరికా పర్యటనలో ఉన్న మంత్రి కెటిఆర్ వాషింగ్టన్ డిసిలో 30కి పైగా ఐటి కంపెనీ యజమాన్యాలతో సమావేశం అయ్యారు. డి కాంజెస్ట్, డీ కార్బనైజ్, డీ సెంట్రలైజ్ అనే త్రిడి మంత్రంతో తమ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. హైదరాబాద్ నగరం అవల ద్వితీయ శ్రేణి నగరాలలోనూ విస్తృతమైన ఉపాధి అవకాశాలు కల్పించాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నామన్నారు. తెలంగాణలో ద్వితీయ శ్రేణి పట్టణాల్లో ఐటి పరిశ్రమ అభివృద్ధికి తమ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల గురించి వివరించడంతో పాటు ఇక్కడ ఉన్న అనుకూలతలు, తాము కల్పించిన మౌలిక వసతులపై వివరించారు. ఇప్పటికే వరంగల్, కరీంనగర్, ఖమ్మం, మహబూబ్‌నగర్‌లో ఐటి టవర్లను ప్రారంభించుకున్నామని అన్నారు. త్వరలోనే సిద్దిపేట, నిజామాబాద్, నల్గొండలో ఐటి టవర్ల నిర్మాణం పూర్తికాబోతుందన్నారు. దీంతో పాటు ఆదిలాబాద్‌లోనూ మరోకొక ఐటి టవర్ నిర్మిస్తున్నామన్నారు. తాను ఈ మధ్యనే మంచిర్యాల జిల్లా బెల్లంపల్లిలో ఏర్పాటు చేసిన రెండు ఐటి కంపెనీలను పరిశీలించినట్లు తెలిపారు. బెల్లంపల్లిలాంటి చిన్న పట్టణంలో ఐటి కంపెనీలు ఏర్పాటు చేసి విజయవంతంగా నడుపుతున్న పుడు తెలంగాణలోని ఏ పట్టణంలోనైనా ఐటి కార్యాలయాలను ఏర్పాటు చేసి నడపడం ఈజీ అన్నారు. కరోనానంతరం తరువాత ఐటి కార్యకలాపాలను నిర్వహించడంలో కంపెనీలు వినూత్న పంథాను అనుసరిస్తున్నా మని ప్రస్తుతం పెరిగిన ఇంటర్నెట్ కనెక్టివిటీతో ద్వితీయ శ్రేణి నగరాల్లో కార్యాలయాలు ఏర్పాటు చేయడం సులభం అయిందన్నారు.
మంత్రి కెటిఆర్‌తో జరిగిన సమావేశం అనంతరం పలు కంపెనీల సిఇఒలు, ఐటి కంపెనీల ప్రతినిధులు తెలంగాణ ద్వితీయ శ్రేణి నగరాల్లో ఐటి కంపెనీలను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వంతో అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకున్నారు. ఈ ఒప్పందాల ఫలితంగా తెలంగాణలోని ద్వితీయ శ్రేణి నగరాల్లో సుమారు 2500 ఐటి ఉద్యోగాలు రాబోతున్నాయన్నారు. పరోక్షంగా మరో పది వేల మందికి ఉపాధి అవకాశాలు ఏర్పడనున్నాయి. తెలంగాణలోని పట్టణాల్లో ఐటి కార్యాలయాలను ఏర్పాటు చేసేందుకు తెలుగు ఎన్‌ఆర్‌ఐ లతో పాటు అనేక మంది నాన్ తెలుగు ఎన్‌ఆర్‌ఐలు కూడా ముందుకు వచ్చారన్నారు. ఐటి సర్వ్ అలయన్స్ సంస్థ సహకారంతో ఈ సమావేశాన్ని టెక్నోజెన్ ఇంక్ సిఈఒ లక్స్ చేపూరి, మహేష్‌బిగాలు ఏర్పాటు చేశారు. ఖమ్మం, వరంగల్, కరీంనగర్‌లో ఏర్పాటు చేసిన ఐటి హబ్ విజయవంతంగా నడపడానికి తమ వంతు సహకారాన్ని అందిస్తున్న లక్స్ చేపూరిత, వంశీరెడ్డి, కార్తిక్ పోలసానిలను కెటిఆర్ అభినందించారు.

# ప్రమాణం నేడే

దికు వచ్చామని, ఇతర అంశాలను ఎఐసిసి చూసుకుంటుందన్నారు. ఎన్నికల ప్రచారంలో రాహుల్, ప్రియాంక గాంధీలు కర్ణాటక ప్రజలకు ఇచ్చిన హామీల అమలును కేబినెట్ మొదటి సమావేశంలోనే ఆమోదిస్తామని చెప్పారు. ఎలాంటి అపోహలకు తావులేని విధంగా అన్ని వర్గాలకు ఆమోదయోగ్యంగా ఉండేవిధంగానే కేబినెట్‌కూర్పు ఉంటుందని, మొత్తం మీడియాకు వివరిస్తామని డికెఎస్ తెలిపారు. అన్ని సామాజిక వర్గాలకు ప్రాధాన్యత ఉంటుందని, అన్ని వర్గాలకు కూడా సమతూకం ఉంటుందని, కొత్తపాతతరం ఎమ్మెల్యేలకు కూడా ఆందోళన అవసరం లేదన్నారు. కర్ణాటక మంత్రివర్గ సభ్యుల సంఖ్య 34 వరకూ ఏర్పాటుచేసుకోవచ్చు. అయితే మంత్రివర్గంలో బెర్త్‌లకోసం ఆశావహుల సంఖ్య అంతకు రెట్టింపు సంఖ్యలో ఉంది. అనేకమంది జాతీయ పార్టీల నాయకులను కూడా ఆహ్వానించామని, వారంతా కూడా వస్తామని హామీ ఇచ్చారన్నారు. బిజెపి, జెడిఎస్ నాయకులనుకూడా ఆహ్వానించినట్లు శివకుమార్ తెలిపారు. ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ 200 యూనిట్లఉచిత విద్యుత్; మహిళలకు 2000 రూపాయలు, పదికిలోల బియ్యం, ప్రతి నిరుద్యోగ పట్టభద్రుడికి మూడువేల రూపాయలు భృతి, డిప్లొమా హోల్డర్లు 18నుంచి 25 ఏళ్ల లోపువారికి యువనిధికింద 1500 రూపాయలు, మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం వంటివాటిని పాలన పగ్గాలుచేపట్టిన తొలిరోజునుంచే అమలుచేస్తామని సిఎం, డిప్యూటీ సిఎం సిఎంలు తెలిపారు. కాగా ప్రమాణ స్వీకారానికి తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్‌హాజరవుతారు. ఇతర భావసారూప్యత కలిగిన ఎంవిఎ కూటమి నేతలు కూడా హాజరు కానున్నట్లు తెలిపారు.


హిరోషిమా నగరంలో ప్రధాని మోడీకి ప్రవాస భారతీయులు స్వాగతం పలుకుతున్న దృశ్యం

# 'రియల్' వ్యాపారం ఆపండి

భూములకు మీ ప్రభుత్వం రక్షణ కల్పించకపోగా, వారి జీవనాధారాన్ని దెబ్బతీస్తూ రియల్ ఎస్టేట్ వ్యాపారాన్ని ప్రోత్సాహించడం దుర్మార్గం అన్నారు. దళితులకు, గిరిజనులకు మూడు ఎకరాల సాగుభూమి ఇస్తామని హామిని మీ ప్రభుత్వం వమ్ము చేయడంతో లక్షలాది మంది దళితులు, గిరిజనులు ఆశలు అడియాసలు అయ్యాయన్నారు. గత ప్రభుత్వాలు ఇచ్చిన అసైన్డ్ భూములలో దళిత, గిరిజన కుటుంబాలు ఎన్నో ఏళ్లుగా వ్యవసాయం చేసుకుంటుంటే రియల్‌ఎస్టేట్ వ్యాపారం కోసం ఆ భూములను లాక్కోవాలని చూడటం వారి నోటి దగ్గర ముద్ద లాక్కోవడమే అవుతుందన్నారు. గిరిజనులు సాగు చేసుకుంటున్న పోడు భూములకు పట్టాలిస్తామంటూ హామిలివ్వడమే కానీ, వాటిని అమలులో చూపెట్టడం లేదన్నారు.
సిద్దిపేటలో మీరు ప్రారంభించిన వెంచర్ దళితుల భూముల్లోనే, శంషాబాద్‌లో రియల్ ఎస్టేట్ వ్యాపారాలకు ప్రయత్నిస్తున్నది గిరిజన భూముల్లోనే అన్నారు. ఇవి మచ్చుకు కొన్ని మాత్రమే అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా దళితులకు, గిరిజనులకు కేటాయించిన అసైన్డ్ భూములను వారి నుంచి లాక్కుంటున్న ఉదంతాలు కోకొల్లలు అన్నారు. సమాజంలో అత్యంత వెనుకబడిన దళితులకు, గిరిజనులకు, గిరిజనులకు మీరు ఇచ్చే గౌరవం ఇదేనా అంటూప్రశ్నించారు. మీరూ మీ కుటుంబం మాత్రం సుఖంగా ఉండాలని కోరుకుంటున్నారు. దళితులు, గిరిజనుల పట్ల మాత్రం తీవ్ర వివక్ష చూపిస్తున్నారన్నారు. దళితుల సంక్షేమం అంటే ఎత్తైన విగ్రహాలు, పాలనా భవంతులకు పేర్లు కాదని, ఖవరికి జీవనోపాధి కల్పించడమే ముఖ్యం అన్నారు. అంతో ఇంతో ఉన్న జీవనోపాధిని సైతం కోల్పోయి మీ పాలనలో దళితులు, గిరిజనులకు అన్ని విధానల తీవ్రంగా నష్టపోయారన్నారు. మీ ప్రభుత్వంలో దళితులకు, గిరిజనులకు ఏమాత్రం రక్షణ లేకుండా పోయిందన్నారు. ఫీజు రీయంబర్స్‌మెంట్ చెల్లింపులో నిర్లక్ష్యం వల్ల మీ పాలనలో ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు ఇప్పటికే చదువుకు దూరం అవుతున్నారన్నారు. ఇప్పుడు దళితులకు, గిరిజనులకు మభ్యపెట్టి, భయపెట్టి వారి భూములు లాక్కోని రియల్ ఎస్టేట్ వ్యాపారానికి పూనుకోవడం అత్యంత శోచనీయం అన్నారు. దళితులు, గిరిజనుల బతుకులు ఆగం చేసే చర్యలను ప్రబుత్వం వెంటనే విడనాడాలన్నారు. అసైన్డ్ భూముల్లో రియల్ దందాకు తెరదించాలని, దళితులకు న్యాయబద్దంగా వచ్చిన భూములకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. లేకపోతే దళితులు, గిరిజనుల పక్షాన బిజెపి పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతుందన్నారు.

**SINGAM KUIL ORANGE FRIDAY**
DrawDate on:19/05/23

DAY - SINGAM SERIES Dr No:187
1st Prize Rs.100000/- 635979
2nd Prize Rs.7000/- 87567
3rd Prize Rs.3500/-
46296 58174 59020 61192 64701
66143 66240 66279 67961 88677
4th Prize Rs.200/-
1144 1221 1366 1709 1956 2197 3315
4085 4720 7661
5th Prize Rs.100/-
2318 2482 3122 4623 5930 6135 6734
6999 8254 8928
6th Prize Rs.50/-
0133 1302 2591 4133 5833 7080 9402
0138 1304 2711 4217 5908 7081 9452
0215 1308 2763 4324 5997 7109 9527
0257 1388 2840 4398 6137 7199 9700
0345 1410 2920 4612 6163 7460 9789
0415 1471 3142 4862 6247 7599 9803
0439 1525 3381 4883 6290 7743 9816
0515 1671 3416 5003 6299 7744 9894
0573 1701 3439 5012 6339 7756 9912
0575 1727 3483 5048 6446 7791 9941
0659 1904 3672 5080 6551 7851
0789 2029 3866 5119 6907 8277
0806 2070 3949 5481 6959 8297
0946 2443 4034 5593 7000 8301
1083 2532 4128 5664 7060 9118

DAY - KUIL SERIES Dr No:187
1st Prize Rs.100000/- 826367
2nd Prize Rs.7000/- 04292
3rd Prize Rs.3500/-
01827 12223 21425 33364 50930
53031 69070 69512 74870 90060
4th Prize Rs.200/-
0244 1493 2144 2801 3946 4110 5792
8039 9250 9687
5th Prize Rs.100/-
1136 1652 1743 3123 6087 6462 6796
7422 8796 9259
6th Prize Rs.50/-
0062 1261 2140 3163 5743 7394 9019
0158 1309 2198 3208 5830 7433 9083
0235 1367 2229 3324 5836 7461 9235
0303 1414 2255 3849 5837 7533 9452
0336 1431 2312 4179 5884 7595 9467
0493 1551 2323 4207 6210 7601 9594
0549 1761 2336 4314 6416 7842 9634
0558 1804 2359 4387 6640 8104 9797
0640 1821 2419 4390 6651 8311 9906
0680 1841 2452 4510 6837 8536 9951
0762 1877 2459 4717 6937 8696
0785 1889 2777 4823 6967 8701
0786 1992 2946 5596 7022 8714
1088 2079 2952 5658 7046 8921
1208 2131 3083 5663 7162 8985

**ROSA DEAR GOLD FRIDAY**
DrawDate on:19/05/23

DAY - ROSA SERIES Dr No:187
1st Prize Rs.100000/- 992183
2nd Prize Rs.7000/- 56530
3rd Prize Rs.3500/-
01090 05172 06270 12552 30490
37953 50202 74921 82794 86401
4th Prize Rs.200/-
0133 0524 0873 3559 5501 5807 6210
6480 7484 9322
5th Prize Rs.100/-
0149 1656 2569 2772 3390 5137 5330
8525 9530 9627
6th Prize Rs.50/-
0084 1637 2955 3925 5524 7513 9145
0094 1687 2966 3942 5694 7581 9158
0297 1727 2970 4031 5723 8001 9164
0419 1802 2973 4064 5789 8076 9170
0446 1850 3025 4101 5830 8181 9347
0476 2075 3108 4269 5969 8240 9512
0531 2133 3150 4272 6229 8325 9647
0572 2196 3255 4304 6653 8432 9680
0593 2400 3273 4395 6686 8444 9734
0645 2403 3527 4483 6774 8447 9744
0671 2607 3534 4534 6952 8558
0849 2619 3628 4548 7121 8649
1273 2712 3709 4603 7196 8788
1439 2785 3802 4786 7267 8821
1578 2921 3822 5056 7507 9032

DAY - DEAR SERIES Dr No:187
1st Prize Rs.100000/- 582457
2nd Prize Rs.7000/- 41211
3rd Prize Rs.3500/-
03440 07410 31952 39186 47062
57990 66622 69865 81808 91580
4th Prize Rs.200/-
0810 0973 1591 2483 3228 4054 4707
5102 7338 8549
5th Prize Rs.100/-
1077 1537 2247 4808 5313 5588 8721
8954 9369 9833
6th Prize Rs.50/-
0026 2206 4006 4934 6942 8107 9201
0072 2425 4070 5371 7070 8338 9213
0153 2581 4071 5394 7078 8466 9214
0226 2619 4082 5439 7135 8495 9308
0306 2760 4173 5664 7157 8529 9484
0337 2933 4295 5679 7487 8537 9570
0351 3086 4314 5883 7500 8653 9583
0598 3387 4400 5964 7515 8662 9628
0690 3463 4421 6255 7543 8849 9690
1005 3497 4519 6343 7599 8900 9705
1124 3527 4581 6366 7606 8912
1136 3529 4598 6399 7641 8985
1574 3676 4686 6408 7706 9076
1761 3708 4769 6473 7737 9087
2042 3996 4864 6618 8005 9092

**THANGAM VAIRAM CHARM FRIDAY**
DrawDate on:19/05/23

DAY - THANGAM SERIES Dr No:187
1st Prize Rs.100000/- 174712
2nd Prize Rs.7000/- 48978
3rd Prize Rs.3500/-
15322 27030 37833 40904 43226
70837 72021 92706 93726 99137
4th Prize Rs.200/-
0467 1048 4086 4404 5773 6669 6840
7260 7263 8759
5th Prize Rs.100/-
1145 1659 1944 2247 2724 3565 5789
5953 9101 9895
6th Prize Rs.50/-
0174 2761 4009 4762 5900 7088 9110
0197 2774 4016 4866 5967 7114 9457
0200 2931 4034 4899 6012 7370 9600
0379 3053 4045 4901 6031 7384 9612
0539 3135 4121 5045 6121 7395 9656
0787 3208 4206 5049 6349 7612 9715
0889 3270 4217 5152 6371 7839 9742
0966 3459 4248 5205 6489 7880 9763
1022 3474 4255 5414 6541 8066 9970
1155 3638 4300 5417 6720 8169 9988
1188 3717 4333 5447 6726 8389
1239 3777 4490 5452 6729 8646
1491 3880 4513 5536 6736 8746
2200 3913 4632 5539 6884 8812
2306 3918 4759 5731 7008 8869

DAY - VAIRAM SERIES Dr No:46
1st Prize Rs.50000/- 422246
2nd Prize Rs.7000/- 33145
3rd Prize Rs.3500/-
05224 08859 41295 42051 42790
45353 52108 71881 80537 96093
4th Prize Rs.200/-
0064 0708 0918 2281 2472 3224 4519
5401 6190 8946
5th Prize Rs.100/-
4548 4618 4862 5385 5612 6184 6534
6945 7131 8629
6th Prize Rs.50/-
0083 1318 2825 4124 6014 7398 9506
0184 1658 3052 4144 6176 7811 9615
0324 1762 3132 4321 6420 7895 9620
0330 1858 3138 4576 6456 8016 9646
0477 1936 3208 4668 6708 8046 9673
0641 2048 3510 4848 6709 8230 9747
0834 2190 3606 5007 6730 8324 9812
0890 2386 3645 5171 6750 8675 9877
0907 2578 3654 5192 6761 8821 9892
0976 2582 3674 5223 6792 8970 9941
0985 2621 3735 5335 6964 9062
1145 2630 3774 5416 7258 9142
1163 2739 3947 5527 7262 9285
1222 2787 4027 5859 7286 9344
1287 2797 4036 6010 7372 9371

**NALLANERAM MANI CHARM FRIDAY**
DrawDate on:19/05/23

DAY - NALLANERAM SERIES Dr No:187
1st Prize Rs.50000/- 162947
2nd Prize Rs.7000/- 98896
3rd Prize Rs.3500/-
23581 31265 38769 52764 53949
56495 74948 96010 96746 99588
4th Prize Rs.200/-
1244 2736 3223 5908 6201 6308 6648
9059 9425 9737
5th Prize Rs.100/-
0147 0526 3308 3566 4409 5433 6328
7260 8518 9612
6th Prize Rs.50/-
0021 1788 2771 4420 6008 8068 9286
0055 1903 2796 4438 6057 8208 9549
0354 1956 2918 4447 6112 8241 9594
0533 2018 2954 4506 6174 8286 9621
0695 2176 3087 4573 6222 8315 9660
0733 2268 3106 4630 6253 8338 9688
0743 2290 3172 4738 6444 8430 9822
0765 2451 3180 4861 6640 8458 9838
0972 2502 3262 5175 6660 8526 9858
0990 2583 3349 5179 6842 8548 9901
1042 2642 3524 5214 6933 8706
1115 2651 3945 5233 7421 8709
1198 2711 4249 5429 7439 8757
1310 2724 4259 5801 7561 8893
1573 2758 4398 5815 7760 9269

DAY - MANI SERIES Dr No:46
1st Prize Rs.50000/- 652832
2nd Prize Rs.7000/- 36697
3rd Prize Rs.3500/-
10783 15141 24088 31705 66735
74206 78612 84157 86052 93563
4th Prize Rs.200/-
3703 4347 5054 5410 5817 6454 6678
6720 7996 9237
5th Prize Rs.100/-
0705 1285 3318 3935 4327 7603 7615
8012 9118 9620
6th Prize Rs.50/-
0041 1565 3778 5044 5843 7256 8909
0099 1621 3982 5065 5871 7283 8986
0106 1623 4057 5172 5873 7433 9080
0320 1706 4220 5272 5915 7452 9088
0372 2012 4262 5301 6054 7743 9303
0380 2018 4316 5313 6276 7820 9530
0790 2561 4339 5371 6623 7882 9598
0838 2564 4450 5464 6672 8110 9654
0843 2574 4485 5499 6677 8216 9732
1055 2771 4651 5552 6748 8245 9740
1130 2818 4687 5570 7041 8313
1177 2970 4771 5637 7042 8567
1260 3023 4841 5661 7148 8682
1455 3106 5018 5711 7149 8695
1467 3755 5023 5803 7233 8816

**KUMARAN VISHNU STORM FRIDAY**
DrawDate on:19/05/23

DAY - KUMARAN SERIES Dr No:187
1st Prize Rs.50000/- 172547
2nd Prize Rs.7000/- 28114
3rd Prize Rs.3500/-
16957 19093 23659 23668 44701
44962 46935 88026 88335 92942
4th Prize Rs.200/-
0597 1282 2551 3252 3339 5161 6709
7824 8187 8487
5th Prize Rs.100/-
0573 1096 1605 2073 2415 3606 6662
6749 7055 9871
6th Prize Rs.50/-
0086 2029 3820 5681 6941 7784 9205
0359 2174 3834 5718 6944 7891 9298
0899 2197 3944 5734 7017 7960 9416
0950 2498 4100 5761 7027 8302 9445
1069 2538 4291 5836 7145 8554 9469
1129 2636 4578 5865 7211 8560 9557
1212 2740 4651 5971 7244 8602 9619
1396 2795 4743 6308 7248 8674 9757
1555 2878 4798 6334 7313 8679 9918
1648 2947 4852 6667 7440 8720 9962
1685 2977 4858 6678 7444 8771
1755 3334 5219 6740 7486 8813
1858 3601 5227 6793 7697 8926
1973 3743 5297 6797 7707 9100
1999 3787 5568 6927 7721 9164

DAY - VISHNU SERIES Dr No:187
1st Prize Rs.50000/- 536741
2nd Prize Rs.7000/- 52471
3rd Prize Rs.3500/-
30053 39965 46028 49216 59338
65536 70056 82865 83949 99758
4th Prize Rs.200/-
0814 0990 1679 1897 5115 7249 7395
7789 8991 9750
5th Prize Rs.100/-
0142 0776 3169 7208 7818 8384 8692
8908 9646 9980
6th Prize Rs.50/-
0005 1231 3162 4885 6177 7598 8995
0127 1316 3310 4914 6233 7688 9045
0181 1407 3442 4987 6487 7743 9202
0427 1479 3672 5065 6592 7797 9219
0443 1539 3745 5099 6889 8083 9280
0482 1754 3767 5136 6901 8091 9502
0538 2051 3783 5149 7013 8387 9503
0548 2153 4186 5287 7059 8587 9608
0756 2237 4227 5352 7109 8625 9885
0853 2261 4287 5520 7156 8661 9896
0938 2375 4388 5533 7176 8737
0974 2685 4423 5654 7337 8905
0976 2938 4451 5838 7424 8928
1073 3002 4465 6076 7442 8980
1121 3055 4565 6093 7523 8989

**SWARNALAXMI LION DIAMOND FRIDAY**
DrawDate on:19/05/23

SWARNALAXMI SERIES Dr No:187
1st Prize Rs.50000/- 564719
2nd Prize Rs.7000/- 75706
3rd Prize Rs.3500/-
18510 29122 31829 42731 53339
64541 75423 86568 97141 97313
4th Prize Rs.200/-
1963 4134 4333 4631 6081 6390 6619
6673 7985 9539
5th Prize Rs.100/-
1346 1366 2606 2890 5547 6282 6417
9009 9238 9302
6th Prize Rs.50/-
0100 1695 2852 4471 5587 7554 9126
0116 1891 3090 4574 6158 7620 9245
0241 1953 3242 4651 6271 7833 9419
0456 1955 3472 4757 6339 7980 9424
0457 2095 3568 4795 6389 7996 9430
0579 2258 3617 4804 6446 8201 9509
0683 2331 3639 5080 6549 8217 9696
0735 2505 3709 5126 6614 8243 9701
0875 2525 3898 5137 7027 8408 9772
0888 2559 4037 5139 7042 8529 9946
0993 2596 4098 5246 7052 8535
1216 2645 4191 5392 7122 8562
1290 2647 4213 5411 7236 8758
1502 2769 4322 5490 7329 8971
1626 2845 4443 5571 7506 9003

DAY - LION SERIES Dr No:46
1st Prize Rs.50000/- 952447
2nd Prize Rs.7000/- 63215
3rd Prize Rs.3500/-
17803 28300 39512 41795 52795
63603 74187 74962 85659 96116
4th Prize Rs.200/-
0588 2648 3777 3912 4396 4622 4675
5100 6089 9349
5th Prize Rs.100/-
3755 5755 6603 7232 7923 8422 8657
9251 9521 9608
6th Prize Rs.50/-
0281 2240 3308 5236 6660 7368 8799
0290 2284 3319 5392 6678 7403 8844
0393 2286 3439 5432 6787 7421 8933
0616 2395 3460 5615 6800 7432 8970
1183 2443 3463 5724 6857 7624 8992
1203 2758 3855 5936 6949 7652 9084
1294 2783 4150 5946 7001 7784 9538
1402 2788 4204 5999 7008 7944 9783
1507 2794 4211 6114 7019 7997 9852
1564 2799 4609 6158 7050 8227 9993
1865 2801 4674 6169 7061 8295
2044 2803 4941 6183 7173 8315
2147 3055 5019 6256 7204 8348
2151 3126 5047 6351 7248 8397
2187 3209 5125 6579 7316 8438

# వార్షిక రుణ లక్ష్యం రూ. 2.42 లక్షల కోట్లు

వేశంలో ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.
తెలంగాణలో 2,42,775 కోట్ల రూపాయలతో ప్రస్తుత 2023-24 ఆర్థిక సంవత్సరంలో వార్షిక రుణ లక్ష్యాన్ని నిర్ధారించింది. గత సంవత్సరం లక్ష్యం కంటే ఇది 13 శాతం ఎక్కువ. గత ఏడాది 2.14 లక్షల కోట్ల రూపాయలుగా ఉంది. ప్రస్తుత వార్షిక సంవత్సరం లక్ష్యాల్లో ప్రాధాన్యతా రంగాలకు రూ.1,85,326 కోట్ల రూపాయలు కేటాయింపులు జరిపింది. ప్రాధాన్యతా రంగాల్లో ప్రధానంగా వ్యవసాయ రంగానికి 61 శాతం మేర 1,12,762 కోట్ల రూపాయల మేర రుణాలు సమకూర్చాలనే లక్ష్యం కలిగి ఉంది. ఈ మేరకు దీనికి సంబంధించి శుక్రవారం రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ హైదరాబాద్‌లో సమావేశమై 2023-24 వార్షిక రుణ లక్ష్యాలు, గత 2022-23లో వార్షిక లక్ష్యాల ఫలితాల నివేదికలను ప్రవేశపెట్టింది. గత 2022-23 ఆర్థిక సంవత్సర లక్ష్యాల విషయానికి వస్తే వ్యవసాయ రుణాలకు సంబంధించి 87 శాతం మేర వానాకాలం, యాసంగి సీజన్లకు 59,060 కోట్ల రూపాయల మేర రుణాలను బ్యాంకులు పంపిణీ చేశాయి. బ్యాంకుల డిపాజిట్లు మాత్రం 50,481 కోట్లకు పెరిగి మొత్తం డిపాజిట్లు 6,83,006 కోట్ల రూపాయలకు చేరుకున్నాయి. అడ్వాన్సులు 81,564 కోట్లకు పెరిగి మొత్తంగా అన్ని బ్యాంకుల అడ్వాన్సులు 8,13,896 కోట్ల రూపాయలుగా ఉన్నాయి. అగ్రి, మిత్ర, ఇన్ఫ్రాల విషయంలో పెట్టుబడి రుణంగా 44,644 కోట్ల రూపాయలను మంజూరు చేశాయి. ఇక 679 కోట్ల రూపాయల విద్యారుణాలు, సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల రంగానికి లక్ష్యాల్లో 174 శాతం చొప్పున 86,598 కోట్ల రూపాయలు, ప్రధానమంత్రి ముద్రా యోజన పథకం కింద 8,135 కోట్ల రూపాయలను పంపిణీ చేశాయి. ఇది వార్షిక లక్ష్యంలో 91 శాతంగా ఉన్నాయి. అయితే గత ఆర్థిక సంవత్సరంలో లోటును భర్తీ చేయడానికి ప్రస్తుత 2023-24లో ప్రధానమంత్రి ముద్రా యోజన పథకం కింద రుణాలను మరింత మెరుగు పరచాల్సిన అవసరం ఉందని సమావేశం తీర్మానించింది.

**వారం - వర్జ్యం**

**20-5-2023 శనివారం**
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
జ్యేష్ఠ మాసం, శుక్ల పక్షం, కార్తె కృత్తిక
పాడ్యమి రా.08-27; కృత్తిక ఉ.07-29
వర్జ్యం రా.12-03 ల 01-42
రా.కా.ఉ.9-00-10.30 వ
యమగండం మ.1-30 ల 3-00 వ
దుర్ముహూర్తం ఉ.6-00 ల 7-36 వ

# 'ఉగ్ర' చర్యలు ఆపితేనే పాక్‌తో చర్చలు

న్నారు. భారత్ ఇప్పటికే పాకిస్థాన్ సరిహద్దుల్లో ఉగ్రవాదాన్ని ప్రోత్సహించడంపై అనేకపర్యాయాలు అంతర్జాతీయ వేదికలపైనా ప్రస్తావించామన్నారు. ప్రస్తుత ప్రభుత్వం చర్చలకు తగిన వాతావరణం ఏర్పాటుచేయాల్సి ఉంటుందని, ఉగ్రవాదం, ఉగ్రవాదులకు ఆశ్రయం ఇవ్వడం వంటి వాటిని ముందు కట్టిపెట్టాల్సి ఉంటుందన్నారు. ఉగ్రవాదం, చర్చలు ఒకే దారిలో నడవలేవని చెప్పారు. నిక్కీ ఏసియా ప్రతినిధితో మాట్లాడుతూ మోడీ చైనా సంబంధాలపైనా పలు సమాధానాలిచ్చారు. దక్షిణాది ప్రపంచం వాణిని వినిపించేందుకు భారత్ ఎప్పుడూ సిద్ధంగానే ఉంటుందని, అందుకు తగిన వాతావరణం కూడా ఏర్పాటుకు కృషిచేస్తుందన్నారు. భారత సార్వభౌమత్వం పరిరక్షణకు ఎలాంటి చర్యలకైనా వెనుకాడబోమని మోడీ స్పష్టంచేసారు. చైనాతో శాంతి సామరస్య వాతావరణం నెలకొనేందుకు సరిహద్దుల్లో శాంతియుత వాతావరణం ఎంతో అవసరం అవుతుందని, పరస్పర ఒప్పందాలను గౌరవించుకోవడంద్వారానే భారత్‌చైనా మధ్య సంబంధాలు మెరుగవుతాయని మోడీ చెప్పారు.
సంబంధాలను సహజసిద్ధంగా కొనసాగించడంవంటివి ఇరుదేశాలకు మంచిదని, అలాగే ప్రపంచదేశాలకు సైతం ఎంతో ప్రయోజనకారి అవుతుందని తెలిపారు. ఇక ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధంపరంగా భారత్ మధ్యవర్తిత్వంపాత్ర వహిస్తుందా అన్న అంశంపై మోడీ స్పందిస్తూ భారత్ ఉక్రెయిన్ వివాదంపై ఇప్పటికే స్పష్టతనిచ్చిందని పేర్కొన్నారు. శాంతిమార్గంవైపే భారత్ నిలుస్తుందని, అదే మా దృఢసంకల్పం అన్నారు. ఆహారం, ఇంధనం, ఎరువులు వంటి వాటి ధరలు పెరుగుదలపై నియంత్రణ చేయాల్సి ఉంటుందన్నారు. రష్యా, ఉక్రెయిన్ రెండుదేశాలతోను నిరంతరం సంప్రదింపులు జరుపుతూనే ఉంటామని, పరస్పర సహకారం కొనసాగుతుందని అన్నారు. వివాదాలతోకాకుండా సామరస్య వాతావరణంలో కొనసాగుతామన్నారు. జపాన్,భారత్ దేశాలు ప్రజాస్వామ్య విలువలతో కొనసాగిన దేశాలన్నారు. ప్రజాస్వామ్యం, స్వేచ్ఛ, చట్టాల అమలువిధానాలే రెండుదేశాలమధ్య మరింత సాన్నిహిత్యాన్ని పెంచిందన్నారు.

# రోడ్డెక్కిన అన్నదాతలు

రాష్ట్రంలోని పెద్దపల్లి జిల్లా మంథని వ్యవసాయ మార్కెట్ యార్డు వద్ద రైతులు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. కొనుగోలు చేయడం లేదంటూ ఆగ్రహం వ్యక్తం చేసిన రైతులు రహదారిపై ధాన్యం పోసి వాటికి నిప్పు అంటించి దహనం చేశారు. రైతులు రోడ్డుపై బైఠాయించడంతో భారీగా వాహనాలు నిలిచి ట్రాఫిక్ నిలిచిపోయింది. చివరకు తహసిల్దార్ వచ్చి కొనుగోలు చేయిస్తామని హామీ ఇవ్వడంతో రైతులు శాంతించి ధర్నాను విరమించారు. అదేవిధంగా కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం మొండికుంటలో రైతులు రోడెక్కారు. రహదారిపై బైఠాయించి ధర్నా చేశారు. అనంతరం రాస్తారోకో నిర్వహించారు. దీంతో భారీగా వాహనాలు నిలిచిపోయి ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ప్రభుత్వం తక్షణమే ధాన్యం కొనుగోలు చేయాలని రైతులు డిమాండ్ చేశారు. అలాగే మెదక్ జిల్లా తూప్రాన్ పట్టణంలో గుండ్లపల్లి, ముగ్దుంపూర్ గ్రామాల రైతులు దొంతి బస్టాండు దగ్గరున్న తుప్రాన్-నర్సాపూర్ రోడ్డుపై రాస్తారోకో చేసి ఆందోళన చేశారు. నాలుగు రోజులుగా ధాన్యం తరలించేందుకు లారీలు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని రవాణా చేయకుండా జాప్యం చేస్తున్నారని తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధాన్యం కాల్చి నిరసన తెలిపారు. ఇదే జిల్లాలోని మక్కరాజ్‌పేట్‌లో కొనుగోలు చేసిన ధాన్యాన్ని తరలించడం లేదని ఆందోళన చేశారు. రైతులు ప్రధాన రహదారిపై రాస్తారోకో చేయడంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. భారీగా కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. తరుగు పేరుతో బస్తాకు 4 నుండి 6 కిలోల వరకూ ధాన్యంలో కోత పెడుతున్నారని, వారం రోజులు అవుతున్నా కొనుగోలు చేయడం లేదని జోగిపేట్ రోడ్డపై రైతులు రాస్తారోకో చేశారు.

**వార్తాఫలం**

**మేషం:** కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి. కళాకారులకు సన్మాన యోగం. ఆలయాలు సందర్శిస్తారు.
**వృషభం:** ఉద్యోగులకు సంతృప్తికరం. వ్యాపారులకు రుణాలు మంజూరు.
**మిథునం:** వృత్తి రంగాల్లోని వారికి ఖర్చులధికం. సమస్యలు పరిష్కారం.
**కర్కాటకం:** ఆరోగ్య సమస్యలు తీరు తాయి. క్రయ-విక్రయాలు సామాన్యం.
**సింహం:** రుణాలు తీరుస్తారు. ఉత్సాహంగా గడుస్తుంది.
**కన్య:** ఆరోగ్య సమస్యలుంటాయి. దూర ప్రాంత ప్రయాణ సూచనలున్నాయి.
**తుల:** సాహిత్య సభల్లో పాల్గొంటారు. ప్రతికూలతలున్నా పనులు పూర్తి చేస్తారు.
**వృశ్చికం:** ప్రయత్నాలు ఫలిస్తాయి. విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు.
**ధనుస్సు:** ఆందోళన చెందుతారు. కుటుంబంలో ఐకమత్యం ఏర్పడుతుంది.
**మకరం:** భాగస్వామ్య వ్యవహారాలు సానుకూలం. ఆర్థికంగా బాగుంటుంది.
**కుంభం:** ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. సామాన్య ధన లాభం.
**మీనం:** క్రయ-విక్రయాలు లాభదాయకం. అన్ని వ్యవహారాల్లో విజయం సాధిస్తారు.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

### అసాధ్యాలను సుసాధ్యం చేయడం..
# కెసిఆర్‌కే సాధ్యం
#### నూతన సచివాలయాన్ని సందర్శించిన ఎంపి విజయేంద్రప్రసాద్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 19:** అతి తక్కువ సమయంలో ఇంత గొప్ప సచివాలయాన్ని నిర్మించడం అద్భుతమని రాజ్యసభ సభ్యుడు, ప్రసిద్ధ సినీ రచయిత విజయేంద్ర ప్రసాద్ హర్షం వ్యక్తం చేశారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కొత్త సచివాలయాన్ని ఆయన సందర్శించారు. వారసత్వం, సాంస్కృతిక వైభవం.ఆధునికతల కలబోతకు నిలువెత్తు నిదర్శనంగా సచివాలయం ఉందని ప్రశంసించారు. ఆయన పట్టుదల,అకుంఠిత దీక్షతో అద్భుతమైన దేవాలయాలను,ప్రజా నిర్మాణాలను కెసిఆర్ చేస్తున్నారన్నారు. మనుషులు రుషులవుతారనే నానుడిని... ముఖ్యమంత్రి నిజం చేస్తున్నారని విజయేంద్రప్రసాద్ కొనియాడారు. తన కలంతో ప్రపంచం మెచ్చిన బాహుబలి,ఆర్‌ఆర్‌ఆర్ వంటి పాన్ వరల్డ్ సినిమాలను అందించిన విజయేంద్ర ప్రసాద్... కెసిఆర్ నాయకత్వంపై హర్షం వ్యక్తం చేశారు. పది నెలల సమయంలో 125 అడుగుల అంబేద్కర్ విగ్రహ నిర్మాణం. అంతకు మించిన ప్రజా సచివాలయాన్ని నిర్మించడం చాలా గొప్ప విషయమన్నారు. అసాధ్యాలను సుసాధ్యం చేయడం ముఖ్యమంత్రి కెసిఆర్‌కే సాధ్యమని కొనియాడారు. కెసిఆర్ నేతృత్వంలో రాష్ట్రం అభివృద్ధిలో జెట్ స్పీడ్‌తో పరుగులు పెడుతుందన్నారు. ఈ అభివృద్ధి పట్ల తెలంగాణ బిడ్డగా చాలా సంతోషంగా ఉందంటూ విజయేంద్రప్రసాద్ తన ఆనందాన్ని వ్యక్తం చేశారు.

# నకిలీ విత్తనాల కట్టడికి కఠినంగా వ్యవహరించాలి
### ● పోలీసు అధికారులను కోరిన హోంమంత్రి మహమూద్ అలీ

**హైదరాబాద్, మే 19, ప్రభాతవార్త:** రాష్ట్రంలో నకిలీ విత్తనాలను విక్రయించే వారిపై కఠినంగా వ్యవహరించాలని హోం మంత్రి మహమూద్ అలీ పోలీసు అధికారుల ను కోరారు. ఇదే సమయంలో అక్రమ మద్యం విషయంలోనూ కఠిన వైఖరి అవలంభించాలని ఆయన కోరారు. సచివాలయంలో శుక్రవారం నాడు డిజిపి అంజనీ కుమా ర్, హోం శాఖ ముఖ్య కార్యదర్శి జితేందర్ సహా ఇతర అధికారులతో కలిసి రాష్ట్రంలోని అన్ని జిల్లాల ఎస్‌పిలు, కమిషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు.

ఈ సందర్భంగా హోం మంత్రి మాట్లాడుతూ వానాకాలం సాగుకు రైతులు సన్నద్ధమవుతున్న వేళ రైతులకు నకిలీ విత్తనాల బెడద లేకుండా చూడాలని పోలీసు అధికారు లను కోరారు. వానాకాలం సాగు సమయంలో రైతులకు నకిలీ విత్తనాలను అంటగట్టేందుకు కొందరు వ్యాపారులు ప్రయత్నించే అవకాశం వుందని, ఈ నేపథ్యంలో పో లీసులతో పాటు వ్యవసాయ శాఖ, నిఘా వర్గాల వారు సమన్వయంతో ముందుకు సాగాలని, నకిలీలను నిరోధించాలని ఆయన కోరారు. రైతుల కోసం సర్కారు ఎన్నో పథకాలను అమలు చేస్తున్న తరుణంలో నకిలీ విత్తనాలు ఒక పీడగా



నకిలీ విత్తనాలను అరికట్టే అంశంపై సచివాలయంలో ఉన్నతాధికారులతో కలిసి వీడియో కా న్ఫరెన్స్‌లో పాల్గొన్న హోం మంత్రి మహమూద్ అలీ. చిత్రంలో డిజిపి అంజనీకుమార్ కూడా ఉన్నారు.

మారిందని ఆయన అన్నారు. ఈ విషయంలో పోలీసు శాఖ పగడ్బందీగా వ్యవహరించాలని ఆయ న కోరారు. నకిలీ విత్తనాలతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి అక్రమ మద్యం రాష్ట్రంలోకి వస్తుందనే సమాచారం వుందని, ఈ విషయంలో కూడా పోలీసులు కఠినంగా వుండాలని ఆయన కోరారు.

కాగా ఈ సమావేశంలో పాల్గొన్న డిజిపి అంజనీ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పాటయ్యాక ఇప్పటి వరకు నకిలీ విత్తనాలకు సంబంధిం చి 986 కేసులు నమోదు చేశామని, ఈ సందర్భంగా 1938 మంది నిందితులను అరెస్టు చేశామని, ఇందులో 58 మందిపై పిడి అమలు చేశామని తెలిపారు. నకిలీ విత్తనాల బెడదను నివారించేందుకు మరింత కఠినంగా వ్యవహరిస్తామని ఆయన తెలిపారు.

హోం శాఖ ము ఖ్య కార్యదర్శి జితేందర్ మాట్లాడుతూ గతంతో పోలిస్తే నకి లీ విత్తనాల బెడద ప్రస్తుతం తక్కువగానే వున్నా, వీటిని పూర్తిగా నిర్మూలించాల్సి న అవసరం వుందని తెలిపారు. ఇదే సమయంలో అక్రమ మద్యం విషయంలోనూ కఠి నంగా వుండాలని ఆయన పోలీసులను కోరారు. ఈ సమావేశంలో శాంతి భద్రతల అదనపు డిజిపి సంజయ్ కుమార్ జైన్, ఐజి షా నవాజ్ ఖాసీం తదితరులు పాల్గొ న్నారు.

## ఢిల్లీ లిక్కర్ స్కాం..
# అమిత్ అరోరా బెయిల్ పిటిషన్‌పై విచారణ వాయిదా

**హైదరాబాద్, మే 19, ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో అరెస్టయి తీహార్ జైల్లో వున్న ఢిల్లీకి చెందిన అమిత్ అరోరా బెయిల్ పిటిషన్‌పై రౌస్ అవెన్యూ కోర్టు విచారణను మరోసారి వాయిదా వేసింది. అమిత్ అరోరాను కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ (ఈడీ) అరెస్టు చేయడం తెలిసిందే. అయితే మూడు నెలలకు పైగా జైల్లో వున్న అరోరా ఆరోగ్యం దెబ్బతిందని, అనారోగ్య సమస్యలు ఎక్కువవు తుండడంతో బెయిల్ మంజూరు చేయాలని అరోరా తరపున ఆయన న్యాయవాది రౌస్‌అవెన్యూ కోర్టులో పిటిషన్ దాఖలు చేయగా దీనిని శుక్ర వారం విచారించిన కోర్టు అరోరా ఆరోగ్యంపై నివేదిక ఇవ్వాలని తీహార్ జైలు సూపరింటెండెంట్‌ను ఆదేశించింది. దీనిపై తదుపరి విచారణను న్యాయస్థానం ఈ నెల 25వ తేదీకి వాయిదా వేసింది.

### ఈటల, రాజగోపాల్‌రెడ్డి బిజెపి మతతత్వ విధానాలతో
# రాజీ పడుతున్నారా? తేల్చి చెప్పాలి
### టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు నిరంజన్

**హైదరాబాద్, మే 19, ప్రభాతవార్త:** బిజెపిలోనే కొనసాగతామంటున్న ఈటల రాజేందర్, కోమటి రాజగోపాల్‌రెడ్డి బిజెపి అనుసరిస్తున్న మతతత్వ విధానాలతో రాజీపడుతున్నారా అన్న విషయాలను తేల్చి చెప్పాలని టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు నిరంజన్ అన్నారు. తాము తప్పనిసరి పరిస్థితుల్లో, అప్పట్లో బిజెపిలో చేరినా వారి రాజకీయ నేపథ్యం, సిద్ధాంతాలు నేడు బిజెపి అనుసరిస్తున్న విధానాలకు పూర్తిగా భిన్నమైనవి కావా అంటూ ప్రశ్నించారు. రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి వస్తే ముస్లింలకు అమలులో ఉన్న నాలుగు శాతం రిజర్వేషన్లు రద్దుచేస్తామని చేవెళ్ల సభలోన అమిత్ షా చేసినప్రకటన మీకు సమ్మతమేనా అంటూప్రశ్నించారు. హిందువుల ఐక్యత పేరుతో విషం చిమ్మే ప్రసంగాలు, సమాజంలో చిచ్చుపెట్టే పోకడలతో మీరు భాగస్వామయం కావాలను కుంటున్నారా అంటూ ప్రశ్నించారు. దేశంలో మోడి, రాష్ట్రంలో కెసిఆర్ అనుసరిస్తున్న విధానాలు ఏ పార్టీ దేశానికి మేలు చేకూరుస్తాయో ఆలోచించుకోవాలన్నారు. కర్ణాటక ప్రచారంలో మోడి ఎంతగా దిగజారి మతతత్వాన్ని రెచ్చగొట్టే విధంగా మాట్లాడారో యావత్ దేశ ప్రజలు గమనించారు.

### దశాబ్ది కాలంలో శతాబ్ది అభివృద్ధి ఎన్నికల స్టంట్
## కెసిఆర్ హాయంలో అభివృద్ధి వందేళ్ల వెనక్కి
#### కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

**హైదరాబాద్, మే 19, ప్రభాతవార్త:** దశాబ్ది కాలంలో శతాబ్ది అభివృద్ధి అనేది ఎన్నికల స్టంట్ అని కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. సిఎం కెసిఆర్ హయాంలో రాష్ట్ర అభివృద్ధి కాదు, రాష్ట్రాన్ని వంద సంవత్సరాల వెనక్కి నెట్టారన్నారు. రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారన్నారు. రాష్ట్రంలో ఉద్యోగులకు జీతాలు ఇచ్చే పరిస్థితి లేదన్నారు. రాష్ట్రం వచ్చిన తరువాత కల్వకుంట్ల కుటుంబం బాగుపడిందన్నారు. కెసిఆర్ అభివృద్ధి ప్రకటనలకే పరిమితం అవుతుందని, ఆచరనలో కనిపించడం లేదన్నారు.

దళితబంధు స్కీం ప్రకటనలో ఆర్భాటం చేశారన్నారు. స్కీం అమలులో చిత్తశుద్ధి కనిపించడం లేదన్నారు. బడ్జెట్‌లో కేటాయించిన కేటాయింపులు ఒక్కపైసా ఖర్చు చేయలేదన్నారు. 2022-23 బడ్జెట్‌లో కేటాయింపులలో దళిత బందు కేటాయింపులు ఖర్చు శూన్యం అన్నారు. డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మాణం ఏమైందని ప్రశ్నించారు. ఐదు లక్షలతో డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మాణం అని చెప్పారు. ఇప్పు డు దాన్ని మూడు లక్షలకు తగ్గించి ఇస్తామంటున్నారు. కెసిఆర్ ఇచ్చిన హామీలు ప్రజలకు మరిచి పోతారని అనుకుంటున్నారా అంటూ ప్రశ్నించారు. రోజుకు ఒక తరహా వాగ్దానాలతో ప్రజలను మభ్య పెడుతూ కాలం వెళ్ల దీస్తున్నారన్నారు. దళిత బంధు లబ్దిదారుల ఎంపిక, సొంత స్థలంతో ఇళ్ల నిర్మాణం ఇప్పటి వరకు మార్గదర్శకాలు లేవన్నారు.


తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం
ఫారం-VII
(డిక్లరేషన్ /రూఢీ ప్రకటన)
జిల్లా కలెక్టర్ వారి కార్యాలయము, సంగారెడ్డి జిల్లా
(చట్టం 30/2013 యొక్క సెక్షన్ 19(1) మరియు రూల్ 25 సబ్ రూల్ (1)ను చూడగలరు)
సంఖ్య: జి1/240/2023 తేది: 05.05.2023

ఈ దిగువ జాబితాలో చూపబడిన సంగారెడ్డి జిల్లా, మనూర్ మండలం, బోరంచ గ్రామములోని సర్వే నెం. 174, 205 మరియు 206లో గల భూముల మొత్తం విస్తీర్ణం ఎ.04.16 గుంటలు భూమి ప్రజా ప్రయోజనాల నిమిత్తం అనగా "పంప్ హౌస్ (బసవేశ్వర లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్) నిర్మాణం" కొరకు అవసరమైయున్నదని తెలంగాణ ప్రభుత్వం/కలెక్టర్ గారు భావించడం జరిగినది.

తదనుగుణముగా పై ప్రాజెక్టు కోసం కొద్ది హెచ్చు తగ్గులతో సంగారెడ్డి జిల్లా, మనూర్ మండలం, బోరంచ గ్రామములో దాదాపు ఎ.04.16 గుంటలు గల భూమి ఈ దిగువ చూపిన ప్రకారం సేకరించుటకుగాను డిక్లరేషన్ (రూఢీ ప్రకటన)ను జారీచేయనైనది.

గ్రామము : బోరంచ మండలం : మనూర్ జిల్లా : సంగారెడ్డి

| క్రమ సంఖ్య | సర్వే నెం. | భూమి వివరణ | భూమి స్వభావం | భూసేకరణ విస్తీర్ణం | పట్టాదారు పేరు తండ్రి/భర్త పేరు | సరిహద్దులు ఉత్తరం | దక్షిణం | తూర్పు | పడమర | నిర్మాణాలు | వివరాలు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 206/ఆ/3 | పట్టా | మెట్ట | 0.09 | దత్తు రెడ్డి తండ్రి: రాంరెడ్డి | రోడ్డు | 209/2 | 205/1 | 222 | | |
| 2 | 206/ఆ3/2 | పట్టా | మెట్ట | 0.14 | పెద్దనోళ్లమాణిక్యం తండ్రి: మల్లయ్య | రోడ్డు | 209/2 | 205/1 | 222 | | |
| 3 | 206/ఆ4 | పట్టా | మెట్ట | 0.22 | రాంగొండ తండ్రి: నారాయణగొండ | రోడ్డు | 209/2 | 205/1 | 222 | | |
| 4 | 206/ఇ/3/1 | పట్టా | మెట్ట | 0.16 | రాగాపురం పాండు రంగారెడ్డి తండ్రి: లక్ష్మారెడ్డి | రోడ్డు | 209/2 | 205/1 | 222 | | |
| 5 | 206/ఇ/4/1 | పట్టా | మెట్ట | 0.15 | రాగాపురం పాండు రంగారెడ్డి తండ్రి: లక్ష్మారెడ్డి | రోడ్డు | 209/2 | 205/1 | 222 | | |
| 6 | 206/ఇ/5/1 | పట్టా | మెట్ట | 0.15 | రాగాపురం పాండు రంగారెడ్డి తండ్రి: లక్ష్మారెడ్డి | రోడ్డు | 209/2 | 205/1 | 222 | | |
| 7 | 206/ఇ/6/1 | పట్టా | మెట్ట | 0.06 | రాగాపురం పాండు రంగారెడ్డి తండ్రి: లక్ష్మారెడ్డి | రోడ్డు | 209/2 | 205/1 | 222 | | |
| | | మొత్తం | | 2.17 | | | | | | | |
| 8 | 205/2అ | పట్టా | మెట్ట | 0.18 | వడ్ల నగేష్ తండ్రి: వడ్ల బ్రహ్మయ్య | రోడ్డు | 204 | 201 | 206 | | |
| | | మొత్తం | | 0.18 | | | | | | | |
| 9 | 174/అ | పట్టా | మెట్ట | 0.29 | దస్తయ్య తండ్రి: నర్సప్ప | 173 | 177 | 36 (ఆటవీ) | 175/2 | | |
| 10 | 174/ఆ/1/1/1/1 | పట్టా | మెట్ట | 0.11 | మొట్లకుంట నరేష్ తండ్రి: మొట్లకుంట నర్సిములు | 173 | 177 | 36 (ఆటవీ) | 175/2 | | |
| 11 | 174/ఆ/1/1/1/2 | పట్టా | మెట్ట | 0.10 | మొట్లకుంట శంకర్ తండ్రి: మొట్లకుంట నర్సిములు | 173 | 177 | 36 (ఆటవీ) | 175/2 | | |
| 12 | 174/ఆ/1/1/2 | పట్టా | మెట్ట | 0.11 | మొట్లకుంట రమేష్ తండ్రి: మొట్లకుంట నర్సిములు | 173 | 177 | 36 (ఆటవీ) | 175/2 | | |
| | | మొత్తం | | 1.21 | | | | | | | |
| | | మొత్తం | | 4.16 | | | | | | | |

| చెట్లు రకములు | సంఖ్య |
|---|---|
| వేప | 3 |
| టేకు | 5 |
| చింత | - |
| మామిడి | 2 |
| గంధం | 1 |

| కట్టడాలు రకం | ప్రదేశం విస్తీర్ణం |
|---|---|
| పైప్‌లైన్ (12 మంది) & సోలార్ ఫెన్సింగ్ | 1.సమాధి 2.పైప్‌లైన్ (6 మంది) 3.సోలార్ ఫెన్సింగ్ (1 పట్టేదార్) |

ప్రాథమిక ప్రకటన జారీచేసిన తేదీ నుండి చట్టములో నిర్దేశించిన గడువులోపల ఎలాంటి అభ్యంతరాలు రానందున ఇట్టి డిక్లరేషన్ (రూఢీ ప్రకటన) జారీ చేయనైనది. ఈ భూసేకరణ వల్ల ఎవరూ నిర్వాసితులు కావడం లేదు. రాష్ట్ర ప్రభుత్వము జి.ఓ.నెం.10 ఇరిగేషన్ మరియు సి.ఎ.డి. (ఎల్.ఎ.ఆర్ & ఆర్(ఎ2) శాఖ తేది: 29.03.2022 నందు సామాజిక ప్రభావమందింపునకు మినహాయించనైనది. ఇట్టి తెలంగాణ రాజ పత్రం నెం. 73 తేది: 08.04.2022 నందు ప్రచురించనైనది.

భూసేకరణ తలపెట్టిన భూమిలో బొగ్గు, ఇనుము, రాతి ఫలక మరియు ఇతర ఖనిజాలు ఇట్టి భూములలో లేదా కొంత భాగములో లభ్యమైనచో ఆ ఖనిజాలు ప్రాజెక్టు నిర్మాణంనకు ఉపయోగమున్న పక్షములో వాటిని స్వీకరించడం జరుగుతుంది. లేనిచో స్వీకరించబడదు.

భూసేకరణ వేయుచున్న పై భూముల యొక్క ప్లాను భూసేకరణ అధికారి మరియు రాజస్వ మండల అధికారి, నారాయణఖేడ్ వారి కార్యాలయములో ఏదేని పని దినమున పని వేళలో చూసుకోవచ్చును.

సం/-తహశీల్దార్ మనూర్ మండలము | సం/- రాజస్వ మండల అధికారి నారాయణఖేడ్ డివిజన్ | సం/- అదనపు కలెక్టర్ సంగారెడ్డి జిల్లా | సం/-జిల్లా కలెక్టర్ సంగారెడ్డి జిల్లా

DIPR.RO.NO: 247/LA/PP/Advt/Pub/2023-24


# సిఎం కప్-2023 క్రీడోత్సవాలను ఘనంగా నిర్వహించాలి
### ● శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలి
### ● సమీక్షలో మంత్రి శ్రీనివాస్‌గౌడ్



**హైదరాబాద్, మే 19, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఈ నెల 22 నుంచి ప్రారంభం కానున్న సీఎం కప్-2023 క్రీడోత్సవాలను ఘనంగా నిర్వహించాలని మంత్రి డాక్టర్ వి శ్రీనివాస్ గౌడ్ అధికారులను ఆదేశించారు. సీఎం కప్ రాష్ట్ర స్థాయి క్రీడోత్సవాల నిర్వహణపై బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో మంత్రి శ్రీనివాస్ గౌడ్ శుక్రవారం ఉన్నతస్థాయి సమీక్షను నిర్వహించారు. సమావేశంలో వివిధ సంస్థల ఛైర్మన్‌లు రసమయి బాలకిషన్, డాక్టర్ ఆంజనేయ గౌడ్, గెల్లు శ్రీనివాస్ యాదవ్, జూలూరి గౌరీ శంకర్, సాంస్కృతిక, పర్యాటక శాఖ కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, శాట్స్ ఓఎస్‌డీ డాక్టర్ లక్ష్మి, టూరిజం శాఖ ఎండీ మనోహర్, సాంస్కృతిక శాఖ డైరక్టర్ మామిడి హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ సీఎం కప్-2023 జిల్లా స్థాయిలో ఈ నెల 22 నుంచి 24 వరు జరిగే క్రీడా పోటీలను జయప్రదం చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాస్థాయిలో జరిగే సీఎం కప్ క్రీడా పోటీలను విజయవంతం చేయడానికి జిల్లాకు చెందిన మంత్రులు, స్థానిక ఎమ్మెల్యేలు ఇతర జిల్లా ప్రజా ప్రతినిధులను జిల్లా కలెక్టర్లు, అధికారులు సమన్వయం చేసి క్రీడా పోటీలను విజయవంతం చేయాలని మంత్రి ఆదేశించారు. ఈ నెల 28 నుంచి ప్రారంభమయ్యే రాష్ట్రస్థాయి పోటీలను వైభవోపేతంగా నిర్వహించాలని మంత్రి అధికారులను ఆదేశించారు.

సీఎం కప్ రాష్ట్రస్థాయి క్రీడా పోటీలలో జీహెచ్‌ఎంసీలోని స్పోర్ట్స్ విభాగం, రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ(శాట్స్) అధికారులు సమన్వయంతో కార్యక్రమాలను విజయవంతం చేసేలా చూడాలన్నారు. మండలస్థాయిలో తెలంగాణ క్రీడాప్రాంగాణాలను గుర్తించి వాటిని శాట్స్ పర్యవేక్షణలోకి తీసుకురావాలని క్రీడా శాఖ అధికారులను మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఆదేశించారు. సీఎం కప్‌లో 18 క్రీడాంశాలకు సంబంధించి వివిధ క్రీడా సంఘాల అసోసియేషన్ ప్రతినిధులు జిల్లాస్థాయిలో క్రీడా పోటీలను విజయవంతం చేయడంలో కీలక భూమిక పోషించాలన్నారు. 33 జిల్లాల్లో క్రీడ అసోసియేషన్‌ల ప్రతినిధులు సమర్థవంతంగా పనిచేసి సీఎం కప్-2023ను విజయవంతం చేయాలని మంత్రి శ్రీనివాస్ గౌడ్ అసోసియేషన్ నాయకులను కోరారు.

# పేద, సన్నకారు రైతులకు అండగా కాంగ్రెస్ పార్టీ
#### మాజీ ఎమ్మెల్యే కోదండరెడ్డి

**హైదరాబాద్, మే 19, ప్రభాతవార్త:** జిఓ.111 పరిధిలో ఉన్న పేద, సన్నకారు రైతులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని మాజీ ఎమ్మెల్యే కోదండరెడ్డి అన్నారు. జిఓ పరిధిలో ఉన్న 80శాతం భూములు ఇప్పటికే రాజకీయ నాయకులు, రియల్ ఎస్టేట్, వ్యాపారులు అధికారులు, అనధికారికంగా తక్కువ ధరకు సొంత చేసుకున్నారు. ఎఫ్‌టిఎల్ పరిధిలో టిఆర్‌ఎస్ పార్టీ మంత్రులు, మాజీ మంత్రులు, పార్టీ నాయకులు ఫాంహౌజ్‌లు నిర్మించుకున్నారన్నారు. బిఆర్‌ఎస్ ప్రభుత్వం తరతరాలుగా వ్యవసాయం చేసుకుంటున్న రైతులకు మేలు చేయకుండా రైతులు తమ భూములను తెగనమ్ముకునే వరకు జిఓ నెంబరు.111ను అడ్డం పెట్టుకుని ధనవంతులకు, రాజకీయ నాయకులకు, రియల్ ఎస్టేట్ వ్యాపారులకు అండగా నిలిచిందన్నారు. బిఆర్‌ఎస్ ప్రభుత్వం పకడ్బందీ ప్రణాళి కలతో 111 జిఓను సంపూర్ణంగా ఎత్తేసిందన్నారు. కెసిఆర్ ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటికీ నుంచి పారిశ్రామిక వేత్తలకు అమ్ముతుందన్నారు. దళితులకు చెందిన అసైన్డ్ భూములు వేలం వేసి అమ్ముతుందన్నారు.

### శివలింగం కార్బన్ డేటింగ్‌పై
# సుప్రీంకోర్టు స్టే!

**వారణాసి, మే 19:** జ్ఞానవాపి మసీదు కేసులో కీలకపరిణామాలు ఏర్పడ్డాయి. మసీదులోని వాజుఖానాలో బయటపడిన శివలింగం వయసును నిర్ధారించేందుకు కార్బన్ డేటింగ్ పరీక్షలకు అలహాబాద్ హైకోర్టు ఇటీవలే



అనుమతులిచ్చింది. కాగా ఉన్నత న్యాయస్థానంతీర్పుతో సుప్రీంకోర్టు విభేదించింది. మరింత లోతుగాపరిశీలించాల్సి న అవసరం ఉందని తదుపరి ఉత్తర్వులు వెలువడేంతవరకూ కార్బన్ డేటింగ్ నిర్వహించవద్దంటూ హైకోర్టు తీర్పుపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం స్టే విధించింది. శివలింగానికి కార్బన్ డేటింగ్‌కు అనుమతినిస్తూ ఈనెల 12వ తేదీ అలహాబాద్ హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాల్‌చేస్తూ మసీదు నిర్వాహకులు సుప్రీంకోర్టుకువెళ్లారు. శుక్రవారం విచారించిన సర్వోన్నతన్యాయస్థానం మసీదు నిర్వాహకుల పిటిషన్‌పై కౌంటర్ దాఖలుచేయాలని, కేంద్రం, యుపి ప్రభుత్వాలను ఆదేశించింది. వీలైనంత త్వరగా శాస్త్రీయ సర్వేనిర్వహించాలనికోరగా కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు అందుకు అంగీకరించాయి. శివలింగం వయసునిర్ధారణకు ప్రత్యామ్నాయ మార్గాలు ఉంటే భారత పురావస్తు సర్వే అదికారులను సంప్రదించి యూపి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని సొలిసిటర్ జనరల్ తుషార్‌మెహతా సుప్రీంకోర్టుకు తెలిపారు. అయితే వయసునిర్ధారణకు దాఖలైన పిటిషన్‌ను గత ఏడాదే అక్టోబరు 14న వారణాసి జిల్లాకోర్టు కొట్టివేసింది. న్యాయస్థానం తీర్పును సవాల్‌చేస్తూ కొందరు హిందూత్వవాదులు హైకోర్టును ఆశ్రయించగా ఇటీవలే వారికి అనుకూలంగా తీర్పు వచ్చింది. ఈ తీర్పును సవాల్‌చేస్తూ మసీదు నిర్వాహకులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఇదిలా ఉంటే జ్ఞానవాపి కేసు విచారణలోభాగంగాసర్వేచేపట్టాలని వారణాసి న్యాయస్థానం ఆదేశాలమేరకు ప్రత్యేకబృందం గతంలోనే సర్వేపూర్తిచేసింది. ఆప్రక్రియ మొత్తం విడియోచిత్రించి నివేదికను కోర్టుకు అందచేసింది. అనంతరం సర్వే నివేదికలోని అంశాలు బహిర్గతం కావడం కొంత వివాదానికి దారితీసింది. వెంటనే ఆప్రాంతాన్ని సీల్‌చేయాలని వారణాసి కోర్టు ఆదేశించింది.

# ఎల్‌బినగర్ జంక్షన్‌కు శ్రీకాంతచారి జంక్షన్‌గా నామకరణం
### జిహెచ్‌ఎంసి స్టాండింగ్ కమిటీలో 11 అంశాలకు ఆమోదం

**హైదరాబాద్, మే 19, ప్రభాతవార్త:** ఎల్‌బినగర్ జంక్షన్‌కు తెలంగాణ అమరవీరుడు శ్రీకాంతచారి జంక్షన్‌గా రాష్ట్ర ప్రభుత్వం నామకరణం చేసింది. దీనికి సంబంధించి జిహెచ్‌ఎంసీ స్టాండింగ్ కమిటీ శుక్రవారంనాడు ఆమోదం తెలిపింది. గతంలో స్టాండింగ్ కమిటీ పంపిన ప్రతిపాదనలకు అనుకూలంగా మున్సిపల్ పరిపాలన పట్టణాభివృద్ధి శాఖ ఏప్రిల్ 4వ తేదిన ఉత్తర్వులు జారీ చేసిన ఉత్తర్వులను కమిటీ ప్రస్తావించింది. శుక్రవారం మేయర్ విజయలక్ష్మి అధ్యక్షతన జిహెచ్‌ఎంసి ప్రధాన కార్యాలయంలో స్టాండింగ్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో 11 అంశాలు స్టాండింగ్ కమిటీ సభ్యులు ఆమోదం చేశారు. ఈ సమావేశంలో కమిషనర్ లోకేష్‌కుమార్, స్టాండింగ్ కమిటీ సభ్యులు శాంతి సాయిజెన్ శేఖర్, సయ్యద్ మిన్హాజుద్దిన్, సయ్యద్ సోహెల్ ఖాద్రీ, సమీనా బేగం, అబ్దుల్ వాహెబ్, మహ్మద్ అబ్దుల్ ముక్తాదర్,మాజీద్ హుస్సేన్, వనం సంగీతయాదవ్, పండాల సతీష్‌బాబు, రాజ్ జితేంద్ర, మహేశ్వరి, అధికారులు అదనపు కమిషనర్లు ప్రియాంకఆలా, ఇఎస్ఐ జియాఉద్దిన్, సిసిపి దేవేందర్‌రెడ్డి, సిఈ దేవానంద్, అదనపు కమిషనర్ విజయలక్ష్మి, జయరాజ్ కెనడీ, జోనల్ కమిషనర్లు మమత, పంకజ, రవికిరణ్, శంకరయ్య, శ్రీనివాస్‌రెడ్డి, సామ్రాట్ అశోక్, హౌజింగ్ ఓఎస్‌డి సురేష్, చీఫ్ ఎగ్జామినర్ వెంకటేశ్వర్‌రెడ్డి, చీఫ్ ఎంటమాలజిస్టు రాంబాబులు పాల్గొన్నారు.

రోడ్‌నెంబరు.92 జుబ్లిహిల్స్ నుంచి రోడ్‌నెంబరు.12 బంజారాహిల్స్ వరకు ఆర్‌డిపి కింద 18 మీటర్ల లింక్ రోడ్డు వెడల్పుకు మాస్టర్ ప్లాన్‌లో చేర్చుట, ప్రభుత్వ ఆమోదంనకు సిఫార్సుతో పాటు 15 ఆస్తుల సేకరణ కమిటీ ఆమోదం.

ఎస్‌ఆర్‌డిపి ద్వారా నిర్మించిన ఎల్‌బినగర్ ఆర్‌హెచ్‌ఎస్ ఫ్లైఓవర్‌కు మాల్ మైసమ్మ ఫ్లైఓవర్‌గా నామకరణం చేసేందుకు మున్సిపల్ పరిపాలన పట్టణాభివృద్ధి శాఖ ద్వారా 4.4.2023న ప్రభుత్వం ఉత్తర్వు 53ను జారీచేసినందుకు కమిటీ ఆమోదం తెలిపిందన్నారు.

రంగారెడ్డి జిల్లా కుత్బుల్లాపూర్ మండలం గాజుల రామారం గ్రామం పెరికి చెరువు వద్ద డ్రైనేజీ డైవర్షన్‌ను రూ.3కోట్ల వ్యయంతో నిర్మించేందుకు పరిపాలన ఆమోదంతో పాటు టెండర్ అనుమతికి కమిటీ ఆమోదం.

జిహెచ్‌ఎంసి ఐటి సెక్షన్ ద్వారా కాల్ సెంటర్ 040 21 11 11 11 నిర్వహణ జివికె, ఇఎంఆర్ఐ ద్వారా 2023 జూన్ 1వ తేది నుంచి 2026 మే 31 మూడు సంవత్సరాల పాటు నిర్వహించేందుకు ఇఎంఆర్ఐ గ్రీన్ హెల్త్ సర్వీసెస్‌కు రూ.2,27,02,061 ఇచ్చేందుకు పరిపాలన ఆమోదానికి కమిటీ ఆమోదం.

కుకట్‌పల్లి జోన్ కుత్బుల్లాపూర్ సర్కిల్ జీడిమెట్ల వార్డునెంబరు.132, పేట్ బషీర్‌రాబాద్‌లో అపర్ణ నిర్మాణం, లిమిడెంట్ ద్వారా కార్పోరేట్ సోషల్ రెస్పాన్స్‌బలిటీ ద్వారా రోడ్డు నిర్మించేందుకు కుకట్‌పల్లి జోనల్ కమిషనర్‌తో ఎంఒయు చేసుకునేందుకు కమిటీ ఆమోదం.

శేరిలింగంపల్లి జోన్ యుబిడి ద్వారా సెంట్రల్ మీడియన్స్/ట్రాఫిక్ ఐలాండ్‌లను ఐఐటి జంక్షన్ నుంచి రాడిసన్ హోటల్ వరకు సిఎస్‌ఆర్ కింద డిఎఫ్‌ఎల్ ఫౌండేషన్‌కు 2023 మే 29 నుంచి 2026 మే 28 వరకు మూడు సంవత్సరాల పాటు మెంటనెన్స్ చేయడానికి శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్‌తో ఎంఒయు చేసుకునేందుకు కమిటీ ఆమోదం.

ఎస్‌ఆర్‌డిపి కింద 30 మీటర్ల రోడ్డును 48 మీటర్ల వెడల్పునకు పొడగించి టివి టవర్ జంక్షన్ ముసారాంబాగ్ నుంచి అలీ కేఫ్ జంక్షన్, మూసి రివర్ అంబర్‌పేట కాజ్ వే 48 మీటర్ల వెడల్పు మొత్తం 109 ఆస్తుల సేకరణకు కమిటీ ఆమోదం

సికింద్రాబాద్ జోన్ బేగంపేట సర్కిల్ దనియాల గుట్టతో మహాపరినిర్వానను ఆపరేషన్, నిర్వహణ కోసం మహాప్రస్థానం ట్రస్టుకు ఐదేళ్లపాటు సిఎస్ ఆర్ కింద నిర్వహించేందుకు కమిటీ ఆమోదం తెలిపారు.

# రాజస్థాన్ నుంచి హైదరాబాద్‌కు ఓపియం స్మగ్లింగ్
### టాస్క్‌ఫోర్స్‌కు చిక్కిన ఇద్దరు స్మగ్లర్లు

**హైదరాబాద్, మే 19, ప్రభాతవార్త:** వేల కిలోమీటర్ల దూరంలో పాకిస్థాన్‌కు సరిహద్దులో వున్న రాజస్థాన్ నుంచి హైదరాబాద్‌కు ఓపియం స్మగ్లింగ్ అవుతున్న ఘటన ఇది. రాజస్థాన్‌లో కొందరు స్మగ్లర్లు దర్జాగా ఓపియం పంట (గసగసాల పంట)ను సాగుచేస్తూ దానిని దేశ వ్యాప్తంగా అనేకచోట్ల పంపిణీ చేస్తూ రెండు చేతులా సంపాదిస్తున్నారు. ఈ క్రమంలో రాజస్థాన్ నుంచి హైదరాబాద్‌కు బతుకుదెరువు కోసం వచ్చిన ఇద్దరు రాజస్థానీయులు ఓపియం స్మగ్లింగ్ చేస్తూ టాస్క్‌ఫోర్స్ పోలీసులకు దొరికిపోయారు. పట్టుబడ్డ ఇద్దరిలో ఒకతను స్మగ్లర్ కాగా మరొకతను వినియోగదారుడు. ఈ సందర్భంగా వీరి వద్ద నుంచి రెండున్నర లక్షల రూపాయల విలువ చేసే 1400 గ్రాముల నాణ్యమైన ఓపియంను జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను టాస్క్‌ఫోర్స్ డిసిపి గుమ్మి చక్రవర్తి మీడియాకు వెల్లడించారు. రాజస్థాన్‌కు చెందిన హనుమాన్ రాంశివార్లలోని కుత్బుల్లాపూర్‌కు కొంతకాలం వలసవచ్చి దినసరి కూలీగా పనిచేయసాగాడు. కాగా నగరంలోని తిరుమల్‌గిరిలో దినసరి కూలీగా వుంటున్న చున్నీలాల్ కూడా రాజస్థాన్ వాసి. వీరిద్దరు జీడిమెట్లలోని ఓ దేవాలయానికి తరచుగా వెళ్లే సమయంలో ఇద్దరి మధ్య స్నేహం ఏర్పడింది. అయితే ఇందులో హనుమాన్ రాం తాను పనిచేసే చోట తగినంత వేతనం లభించక పోవడంతో కుటుంబ పోషణ భారంగా మారి ఓపియం స్మగ్లర్‌గా మారాడు. ఇదే సమయంలో చు న్నీలాల్ కూడా కుటుంబ పోషణకు దారితప్పాడు. తన అవసరాల కోసం హనుమాన్ రాం రాజస్థాన్‌లోని పిట్‌కాశ్మీ అనే ప్రాంతం నుంచి కిల్లు అనే బడా స్మగ్లర్ నుంచి ఓపియం కొనసాగాడు. కిల్లు తానుండే ప్రాంతంలోనే ఓపియం సాగుచేస్తూ తనకు నమ్మకంగా వుండే వారికి తక్కువ ధరకు అమ్ముతుంటాడు. కొన్ని రోజుల క్రితం హనుమాన్ రాం పిట్‌కాశ్మీకి వెళ్లి కిల్లును కలిసి 1400 గ్రాముల ఓపియంను లక్షా 18 వేల రూపాయలకు కొన్నాడు. అనంతరం దానిని భద్రంగా బస్సులో హైదరాబాద్‌కు తీసుకువచ్చాడు. అనంతరం ఇందులో 360 గ్రాముల ఓపియంను హైదరాబాద్‌లోని తన స్నేహితుడు చున్నీలాల్‌కు విక్రయించి మిగతా దానిని తన వద్ద వుంచుకున్నా డు. ఈ సరుకును నగరంలోని గౌలిగూడ వద్దకు తీసుకువచ్చి మరో వ్యక్తికి అమ్మేందుకు యత్నించసాగాడు. దీనిపై పక్కాగా సమాచారం అందుకున్న తూర్పు మండల టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ సంతోష్‌కుమార్‌తోపాటు అఫ్జల్‌గంజ్ పోలీసులు దాడిచేసి హనుమాన్ రాంను అరెస్టు చేసి అతని వద్ద వున్న 1040 గ్రాముల ఓపియంను జప్తు చేశారు. దీని తరువాత అతనిచ్చిన సమాచారం ఆధారంగా చున్నీలాల్‌ను కూడా అరెస్టు చేసి అతని వద్ద వున్న 360 గ్రాముల ఓపియంను కూడా స్వాధీనం చేసుకు న్నారు. కాగా ఇద్దరు నిందితులను, 1400 గ్రాముల ఓపియంను తదుపరి విచారణ నిమిత్తం అఫ్జల్‌గంజ్ పోలీసులకు అప్పగించారు. కాగా ఈ కేసులో ఓపియంను వీరికి అందజేసిన రాజస్థాన్‌కు చెందిన కిల్లు కోసం గాలిస్తున్నారు.


**The Singareni Collieries Company Limited**
(A Government Company)
Regd. Office: KOTHAGUDEM-507101, Telangana.
E-PROCUREMENT TENDER NOTICE

Tenders have been published for the following Services/Material Procurement through e-procurement platform. For details, please visit https://tender.telangana.gov.in-or-https://www.scclmines.com

| NIT/Enquiry No.- Description/Subject - Last date and time for Submission of bid(s) |
|---|
| E0722O0542- Refilling of CO2 and DCP Type Fire Extinguishers on Rate Contract for a period of two years - 30.05.2023 -17:00 Hrs. |
| E0623O0060- Procurement of 5 Nos. of Not less than 6.5 Cu.Mtr. Bucket Capacity Diesel Operated Crawler Mounted, Hydraulic Excavator with standard boom & arm backhoe attachment for handling sand stone, overburden and coal in opencast mines with spare parts cost cap contract of 08years/ 40,000 hours whichever is earlier from the date of commissioning- 31.05.2023- 17:00 Hrs. |
| E1423O0057- Transportation of Coal from KTK OC-II and KTK 00-III,BHP area to GDK OCP-1 CHP of RG-III area and GDK-6 CHP of RG-II area on weight basis for a period of one year- 19.05.2023-15:00Hrs |
| E0323O0051- Procurement of Plain Vaccutainers (5m1) on Rate contract basis for Use at SCCL Hospitals for a period of 2 Years- 01.06.2023 -17:00 Hrs. |
| E1223O0052- Transportation of material within the areas and out side areas with 20T, 35T and 40T Trailers under rate contract for a period of two years- 02.06.2023 -17:00 Hrs. |
| E1223O0018- Hiring of 2 (two) Nos of not less than 500 TPH capacity Mobile/Semi-Mobile Crushers for crushing total quantity of 70 LT of coal to -100mm size at JKOC, Yellandu for a period of 3 years- 05.06.2023 -17:00 Hrs. |
| E1423O0059- Transportation of Coal from PK OC (OC-IV Section) to KCHP on weight basis for a period of 2 Years- 07.06.2023 -15:00 Hrs. **General Manager (Material Procurement)** |
| **NIT/Enquiry No.- Description/Subject/Estimated Contract Value - Last date and time.** |
| CW/KGM/e-08/2023-24, Dt.11.05.2023- Repairs including replacement of existing damaged GI sheets with pre-painted sheets to Main sheds of Central Stores at Kothagudem Corporate, Bhadradri Kothagudem District, Telangana State. ("Invited under earmarked works - SCCL registered contractors belonging to SC Community only are eligible to participate")- Rs. 44,80,615.00 - 29.05.2023 - 4.00 P.M. |
| CW/KGM/e-10/2023-24, Dt.17.05.2023- Repairs to roofing of CNC section (lathem shed) & Machine shop shed at Main Workshop at Kothagudem Corporate, Bhadradri Kothagudem District, Telangana State -Rs. 40,83,323.00 - 02.06.2023 - 4.00 P.M. **General Manager (Civil)** |
| MMR/CVL/E-MM/T-21/2023-24- M and R works to pit mouth buildings at Mines and public buildings at Mandamarri Township, Mandamarri area for the year 2022-23. ("Invited under earmarked work Waddera/Sagara/Uppara Community are eligible to participate")- Rs. 42,22,120/- -30.05.2023- 4.30 P.M. **General Manager (Mandamarri Area)** |
| PR/2023-24/ADVT/M P/CVL/MMR/11 |
| DIPR.No. 1957-PP/CL/Advt/1/2023-24. Dt: 19.05.2023 |

వార్త

రాజకీయవేత్త ఎప్పుడూ ప్రజల ముందు, ప్రాత్రికేయుల ముందు సహనం కోల్పోకూడదు.

-క్రిస్టబెల్ సాంక్రుస్ట్

# కాలుష్య కాసారంలో నగరాలు!

'ఏ ఒళ్లిఒర్లి వారుపోతారు వండకతిని మనం పోదాం' అన్నట్లుగా ఉంది కాలుష్యం విషయంలో పాలకులు, కొందరు పారిశ్రామిక వేత్తలు వ్యవహరిస్తున్న తీరు. కాలకూటవిషంగా మారుతున్న కాలుష్య విషవాయువుల నుంచి ప్రజలను కాపాడేందుకు పాలకులు చట్టాల మీద చట్టాలు చేస్తున్నా ఎందరిపైనో చర్యలు తీసుకుంటున్నా కాలుష్యం కాటుకు బలయ్యేవారి సంఖ్య అంతకంతకు పెరిగిపోతుండడం ఆందోళన కలిగించే అంశం. ఈ సమస్యను పరిష్కరించడానికి ప్రభుత్వాలు ఇంకా జాప్యం చేస్తే కాలుష్యకాటుకు దేశవ్యాప్తంగా కోట్లాదిమంది బలికాకతప్పదని పర్యావరణ శాస్త్రజ్ఞులు హెచ్చరిస్తున్నారు. ఏమిచ్చినా ఇవ్వకపోయినా కనీసం జీవించే హక్కు కల్పించాల్సిందిగా కోరుతున్న ఎందరో ఈ కాలుష్యకాసారంలో చిక్కుకున్న నిర్భాగ్యుల ఆవేదన అరణ్యరోదనగా మిగిలిపోతున్నది. కాలుష్య నియంత్రణకు మండలిని ఏర్పాటు చేశారు. అనేక చట్టాలు తెచ్చారు. చర్యలు తీసుకుంటున్నారు. అవేమీ ఈ కాలుష్యం నుండి ప్రజలను కాపాడలేకపోతున్నాయి. ముఖ్యంగా నగరాల్లో కాలుష్యం అంతకంతకు పెరిగిపోయి ఇప్పుడు నగరాల పరిసరప్రాంతాలకు కూడా విస్తరిస్తున్నది. ప్రపంచ జనాభాలో ప్రస్తుతం సగం నగరాల్లోనే నివసిస్తున్నది. మరో మూడు దశాబ్దాల నాటికి జనాభా అదనంగా 300 కోట్లకుపైగా పెరుగుతుందని అధికారుల అంచనా. భూభాగంపై నగరాల వైశాల్యం రెండు శాతానికి మించకపోయినా కాలుష్యం మాత్రం ప్రపంచజనాభా ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపేస్థాయిలో విస్తరిస్తున్నది. ప్రపంచవ్యాప్తంగా స్థూల దేశీయోత్పత్తిలో అరవై శాతం కేవలం ఆరువందల పట్టణాల్లో కేంద్రీకృతమై ఉందంటే నగరాల ప్రాధాన్యత ఎంతగా ఉందో వేరే చెప్పనవసరం లేదు. భారతదేశానికి సంబంధించి వ్యవసాయరంగంలో ఏర్పడిన సంక్షోభం పల్లె సీమలను అతలాకుతలం చేయడంతో వలసలు పెరిగిపోతున్నాయి. అందుకే గ్రామీణ జనాభా తగ్గుతుండగా పట్టణాలు, నగరాల్లో జనాభా అందుకోలేనంతగా పెరిగిపోతున్నది. 2001లో పట్టణ ప్రాంతంలో జనాభా ఇరవైఎనిమిదన్నర కోట్లు ఉంటే ఇప్పుడు దాదాపు యాభైకోట్లకు చేరుకునే దశలో ఉంది. 2005లో ప్రారంభించిన జవహర్‌లాల్‌నెహ్రూ జాతీయ పట్టణ నవీకరణ పథకం (జెఎన్ఎన్‌యుఆర్ఎమ్) కింద పట్టణ ప్రాంతాలకు మరికొన్ని సౌకర్యాలు కల్పించే ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ పెరుగుతున్న అవసరాలను అవి అందుకోలేకపోతున్నాయి. భారత్‌లో హైదరాబాద్, ఢిల్లీ, చెన్నై, కోల్‌కతా, ముంబాయి, బెంగళూరు తదితర నగరాల్లో జరిపిన సర్వేల్లో కాలుష్య తీవ్రత ఆందోళనకరంగా ఉన్నట్లు వెల్లడయింది. కోల్‌కతా, ముంబాయిల్లో వాహన కాలుష్యం తీవ్రంగా ఉంది. తర్వాత స్థానం పారిశ్రామిక కాలుష్యం. బెంగళూరులో పరిస్థితి మరోరకంగా ఉంది. పరిశ్రమల కారణంగా అక్కడ వాయుకాలుష్యం తీవ్రస్థాయిలో విస్తరిస్తున్నది. ఇక వాహనాలు, నీటికాలుష్యంలో హైదరాబాద్ అగ్రస్థానంలో ఉంది. నిర్మాణరంగం వల్ల పీల్చేగాలిలో అధికశాతం దుమ్మూధూళి చేరుతుండడంతో ప్రజారోగ్యం రానురాను ప్రశ్నార్థకంగా మారుతున్నది. ఈ మహానగరంలో వాయుకాలుష్యానికి నీటి కాలుష్యం కూడా తోడుకావడంతో పరిస్థితి ఆందోళనకరంగాఉంది. నగర శివారుల్లోని పరిశ్రమల నుండి గాలిలో వదులుతున్న కాలుష్యానికి అడ్డూఅదుపు లేకుండాపోవడం దురదృష్టకరం. ఇక విషపూరితమైన వ్యర్థ రసాయనిక కలుషిత జలాలను శుద్ధిచేయకుండా మూసీలోకలుపుతున్న పరిశ్రమలపై చర్యలు అంతంత మాత్రంగానే ఉండడంతో మూసీ పరివాహక ప్రాంతం అంతా కాలుష్యకాసారంలో కొట్టుమిట్టాడుతున్నది. వాస్తవానికి ఈ సమస్య ఇప్పుడు కొత్తగా పుట్టుకొచ్చిందికాదు. ప్రభుత్వ విధానాలు, కొందరి అధికారుల అవినీతి, అసమర్థత, అంతులేని నిర్లక్ష్యం కారణంగా ఈ సమస్యరోజురోజుకూ మరింతగా పెరిగిపోతున్నది. ఐదారు దశాబ్దాల క్రితం ఉన్న మూసీ పరిస్థితి ఇలా లేదు. ఈ పరివాహక ప్రాంతాల్లో ఉన్న గ్రామీణులు చెరువుల్లోని మంచినీరు తాగేవారు. అధికారుల నిర్వాకం ఫలితంగా మూసీతోపాటు ఎన్నోచెరువులు, కుంటలు కాలుష్యకాసారాలుగా మారిపోయాయి. ఇంకా మారుతూనే ఉన్నాయి. ఆచెరువుల్లో ప్రస్తుతంచేపలు కూడా జీవించలేని పరిస్థితి ఏర్పడింది. మూసీ కాలుష్యం విస్తరించే కొద్దీ ముందు జలచరాలు, ఆ తర్వాత పశుపక్ష్యాదులతోపాటు మానవ జీవనం కూడా ప్రశ్నార్థకంగా మారుతుంది. ముఖ్యంగా ఆ నీరు ప్రవహిస్తున్న పలు ప్రాంతాల్లో ప్రజలు తీవ్ర అనారోగ్యానికి గురవుతున్నారు. వర్షాకాలంలో కిలోమీటర్ల పరిధిలో దుర్గంధపూరితమైన వాసన వెదజల్లుతూ నీరు ప్రవహిస్తున్నా పట్టించుకునేవారు లేకుండాపోయారు. ఒక్క హైదరాబాద్‌లోనే కాదు అటు ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరు, విజయవాడలాంటి పట్టణాల్లో కూడా పరిస్థితి ఇందుకు భిన్నంగా లేదు. వాయుకాలుష్యం మనిషికే కాదు దేశ సుసంపన్నమైన వారసత్వకట్టడాలకు కూడా ముంపు ముంచుకొస్తున్నదని పర్యావరణశాస్త్రజ్ఞులు హెచ్చరిస్తున్నారు. ప్రభుత్వం నిర్వహించినసర్వేలోనే ముప్పైతొమ్మిది నగరాల్లో 138వారసత్వ కట్టడాల పరిస్థితి వాయు కాలుష్యంవల్ల ఆందోళనకరంగా ఉన్నట్లు వెల్లడైంది. 'ప్రజలు తమ జీవితాలను తీర్చిదిద్దే పరిణామాలు, ప్రక్రియల్లో అర్థవంతంగా పాలుపంచుకోకపోతే జాతీయ మానవాభివృద్ధిపథంలో ఆశించినమేరకు సుస్థిరంగా సాగదని ఐక్యరాజ్యసమితి మానవాభివృద్ధి కార్యక్రమం తాజా నివేదిక వెల్లడించిన అభిప్రాయాన్ని పాలకులు ఇప్పటికైనా అర్థం చేసుకొని అందుకు అనుగుణంగా అడుగులు వేయాలి.

# మద్యాన్ని మట్టుపెట్టే మనసేది?

**మహాత్ముడు జాతికి అందించిన అమృతసందేశం ఈ మహమ్మారిని కూకటివేళ్లతో పీకివేయాలనేదే. కానీ ప్రతియేడాది క్రమంతప్పకుండా మహాత్ముని వర్ధంతులు, జయంతులు అట్టహాసంగా చేసుకునే నాయకులు మద్యాన్ని ప్రోత్సహిస్తూ, పెంచిపోషిస్తుంటే ఏమనుకోవాలి? మద్యాన్ని తాగండి, ప్రభుత్వ ఆదాయాన్ని పెంచండి అంటూ ప్రభుత్వమే తాగిస్తున్నదంటే పరిస్థితి ఏ స్థాయికి దిగజారిందో అర్థం చేసుకోవచ్చు. ఆదాయం కోసమే ఇదంతా చేస్తున్నామని చెప్పొచ్చు. సంపాదనకు ఎన్నో మార్గాలున్నాయి. వ్యక్తులు కానీ, సంస్థలు కానీ అందులో ప్రజలచేత ఎన్నికైన ప్రజాప్రభుత్వాలపై ఎంతో బాధ్యతుంటుంది. ఒకపక్క ప్రజాసంక్షేమం కోసం వారి అభ్యున్నతి కోసం ఆరోగ్యం కోసం కోట్లాది రూపాయలు ప్రజాధనాన్ని ఖర్చుపెడుతూ, మరొకపక్క మద్యం సేవించి ఆరోగ్యాన్ని పాడుచేసుకునే విధంగా ప్రభుత్వాలే వ్యవహరిస్తే ఎవరిని నిందించాలి?ఎవరికి చెప్పుకోవాలి?**


దామెర్ల సాయిబాబ

ధర్మాధర్మాలు తెలియవని కాదు. ఒకటి వంటబట్టడం లేదు. మరొకటి వదిలిపెట్టడం లేదు అన్నట్లుగా ఉంది మద్యం విషయంలో పాలకులు వ్యవహరిస్తున్న తీరు. మద్యం వల్ల ఎన్ని అనర్థాలు జరుగుతున్నాయో, ఎన్నిలక్షల కుటుంబాలు ఈ మద్యం రక్కసి కోరల్లో చిక్కి చితికిపోతున్నాయో పాలకులకు తెలియంది కాదు. కోట్లాది మంది ప్రజల ఆరోగ్యంపై మద్యం పంజా విసురుతుందనే విషయం తెలియనివారు లేరు. అయినా పాలకులు ఈ వ్యాపారాన్ని వదిలిపెట్టలేకపోతున్నారు. మద్యాదాయమే మహాప్రసాదంగా భావించే దురదృష్టపు పరిస్థితులు దాపురించాయి. దేశంలో పెరుగుతున్న నేరాలు, ఘోరాలకు మద్యం కారణాల్లో ఒకటనేది కాదనలేని వాస్తవం. మానవజాతిని పట్టిపీడిస్తున్న ఈ రక్కసిని పారద్రోలేందుకు గతంలో ఎన్నో ప్రయత్నాలు జరిగాయి. మహాత్ముడు జాతికి అందించిన అమృతసందేశం ఈ మహమ్మారిని కూకటివేళ్లతో పీకివేయాలనేదే. కానీ ప్రతియేడాది క్రమంతప్పకుండా మహాత్ముని వర్ధంతులు, జయంతులు అట్టహాసంగా చేసుకునే నాయకులు మద్యాన్ని ప్రోత్సహిస్తూ, పెంచిపోషిస్తుంటే ఏమనుకోవాలి? మద్యాన్ని తాగండి, ప్రభుత్వ ఆదాయాన్ని పెంచండి అంటూ ప్రభుత్వమే తాగిస్తున్నదంటే పరిస్థితి ఏ స్థాయికి దిగజారిందో అర్థం చేసుకోవచ్చు. ఆదాయం కోసమే ఇదంతా చేస్తున్నామని చెప్పొచ్చు. సంపాదనకు ఎన్నో మార్గాలున్నాయి. వ్యక్తులు కానీ, సంస్థలు కానీ అందులో ప్రజలచేత ఎన్నికైన ప్రజాప్రభుత్వాలపై ఎంతో బాధ్యతుంటుంది. ఒకపక్క ప్రజాసంక్షేమం కోసం వారి అభ్యున్నతి కోసం ఆరోగ్యం కోసం కోట్లాది రూపాయలు ప్రజాధనాన్ని ఖర్చుపెడుతూ, మరొకపక్క మద్యం సేవించి ఆరోగ్యాన్ని పాడుచేసుకునే విధంగా ప్రభుత్వాలే వ్యవహరిస్తే ఎవరిని నిందించాలి?ఎవరికి చెప్పుకోవాలి? ఇదంతా ఒక ఎత్తు అయితే మద్యంమత్తులో జరుగుతున్న నేరాలు, ఘోరాలు అన్నీఇన్నీకావు. మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలు, హత్యలు తదితర నేరాల్లో నిందితుల్లో తొంభైశాతంపైగా మద్యం మత్తులో ఉన్నవారే. ఢిల్లీలో జరిగిన నిర్భయ కేసులో కానీ, అంతకుముందు, ఆ తర్వాత ఇటీవల తెలుగురాష్ట్రాల్లో మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, హత్యల్లో కూడా నిందితులు మద్యం మత్తులో తూగుతున్నవారే. ఈ మద్యంమత్తులో మానవ సంబంధాలు, నైతిక విలువలకు తిలోదకాలిచ్చి భార్యలను, తల్లులను, పిల్లలను, మట్టుపెడుతున్న తాగుబోతులు ఎందరో ఉన్నారు. ఇక ప్రమాదాల విషయం చెప్పక్కర్లేదు. దేశవ్యాప్తంగా జరుగుతున్న ప్రమాదాల్లో అధికశాతం మద్యంమత్తుకు సంబంధించినవే. మద్యం మత్తులో వాహనాలు నడుపుతూ అన్నెంపున్నెం ఎరుగని అమాయకులను బలి తీసుకుంటున్నారు. లక్షలాది కుటుంబాల్లో చిచ్చుపెడుతున్నారు. హైదరాబాద్ నగరంలో చూసినా యువత మద్యంమత్తులో తూగుతూ మితిమీరిన వేగంతో ఎంతమందిని పొట్టనపెట్టుకున్నారో, ఎన్ని కుటుంబాల్లో చిచ్చుపెట్టారో లెక్కేలేదు. ఆ కుటుంబాలు దుఃఖసాగరం నుండి ఏళ్లతరబడి కోలుకోలేకపోతున్నాయి. ఎవరు ఎన్ని సంతాపాలు చెప్పినా, ఓదార్పుమాటలు చెప్పినా పోయిన ప్రాణాలు తిరిగిరావు. వారి గర్భశోకాన్ని తీర్చలేవు. ఆమధ్య సికింద్రాబాద్‌లో ఉదయమంతా పనితో అలిసిపోయి రోడ్డుపక్కనే చిన్నగుడిసెలో నిద్రిస్తున్న యువకుడిని తాగిన మత్తులో కారునడిపి పొట్టన పెట్టుకున్నాడొక వాహనదారుడు. భర్తను కోల్పోయిన ఆ ఇల్లాలు దుఃఖం మాటల్లో తీర్చగలమా? ఇలా ఎందరో భిక్షగత్తెలుగా మారిపోయారు. గతంలో రాజధాని నడిబొడ్డులో పట్టపగలు అందరు చూస్తుండగా మద్యం మత్తులో జరిగిన ప్రమాదంలో చిన్నారితోసహా ముగ్గురు ప్రాణాలు కోల్పోవడంతో అందరి హృదయాలను కలిచివేసింది. పెద్దఎత్తున చర్చ జరిగింది. భవిష్యత్తులో ఇటువంటివి పునరావృతం కాకుండా పటిష్టమైన చర్యలు తీసుకుంటామని పాలకులు పెద్దపెద్ద ప్రకటనలు కూడా చేశారు. ఆ తర్వాత కూడా యధావిధిగానే జరుగుతున్నాయి. ఔటర్‌రింగ్ రోడ్డుపై కొందరు మద్యంమత్తులో మోటార్ సైకిల్, కార్లతో చేస్తున్న విన్యాసాలు ఎందరిని బలితీసుకుంటున్నాయో ఒక్కసారి మనస్సుపెట్టి ఆలోచించాలి. ప్రమాదాల్లో శాశ్వత అంగవికలురై, కుటుంబ సభ్యులకు భారమై దుర్భరంగా జీవితం సాగిస్తున్న అభాగ్యులెందరో ఉన్నారు. మద్యం వినియోగం పెరిగే కొద్దీ ప్రమాదాల సంఖ్యకూడా పెరిగిపోతున్నది. వాస్తవంగా చూస్తే

## ఒక్క మాట

రోడ్లు అభివృద్ధికి సోపానాలు అంటారు. అలాంటి సోపానాలు, మరొకపక్క అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో తయారవుతున్న వాహనాలే కేవలం మద్యంతాగి నడపడంవల్ల నిత్యం మృత్యు కూపాలుగా మారుతున్నాయి. మొన్న హైదరాబాద్ శివారులో వివాహానంతరం వరుడు ఇంటికి వెళ్తున్న డిసిఎం వ్యాన్ కేవలం మద్యం మత్తులో ఉన్నడ్రైవర్ నడపడంతో ఎదురుగా వస్తున్న లారీని ఢీకొంది. పెళ్లిబృందంలోని ఇద్దరు మహిళలు అక్కడికక్కడే మరణించగా మరోపది మంది వరకు గాయపడ్డారు. కేబిన్‌లో కూర్చొని ఉన్న పెళ్లికూతురుకి రెండుకాళ్లు విరిగిపోగా వరుడికి తలకు తీవ్ర గాయాలయ్యాయి. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ పెండ్లికుమార్తె గురువారం మరణించింది. తాము చేయని తప్పుకు అల్లారు ముద్దుగా పెంచుకొన్న తమ బిడ్డకు వివాహం చేసి పెండ్లి కూతురుగా అత్తవారింటికి పంపిన కొన్ని గంటల్లోనే కాళ్ల పారాణి ఆరకముందే తీవ్రగాయాలపాలై ఆస్పత్రిలో మృత్యువుతో పోరాడి ప్రాణాలు వదిలితే, పెండ్లి పందిరిలో శవాన్ని పెట్టి అంత్యక్రియలు నిర్వహించిన ఆ తల్లితండ్రుల గర్భశోకం ఏమిచ్చి తీర్చగలం? ఏ ఓదార్పు మాటలు వారికి ఊరట కలిగిస్తాయి? ఆ వాహనం నడిపిన డ్రైవర్ మద్యం మత్తే ఈ దారుణానికి కారణం. పోనీ కనీసం భవిష్యత్‌లోనైనా ఆ డ్రైవర్ మద్యం తాగి వాహనాలు నడపకుండా చేయగల్గుతారా? అంటే అదీలేదు. ప్రమాదాల్లో వేలాది మంది మృతి చెందుతున్నారు. ఎందరో క్షతగాత్రులవుతున్నారు. వీటిలో అధికశాతం మద్యంమత్తులో వాహనాలు నడపడం వల్లనే జరుగుతున్నాయి. ఇన్ని అనర్థాలకు మూలమైన మద్యాన్ని పారద్రో లేందుకు పాలకులకు మనస్సు ఒప్పుకోకపోవడం దురదృష్టకరం. మద్యపాన నిషేధం అమలు, ఆచరణలో ఎన్నో కష్టనష్టాలున్నాయని, ప్రధానంగా పొరుగు రాష్ట్రాల్లో నిషేధించకుండా తెలుగు రాష్ట్రాల్లో నిలిపివేస్తే ఆశించిన ప్రయోజనాలు చేకూరవనేది ఒక వాదన. అక్కడి నుంచి మద్యం వ్యాపారులు నిషేధించిన రాష్ట్రాలకు తరలిస్తారనేది వాస్తవమే కావొచ్చు. కానీ మద్యనిషేధం మన తెలుగురాష్ట్రాలనుంచే ఎందుకు ఆరంభం కాకూడదో ఆలోచించాలి. మద్యనిషేధం మొట్టమొదటిసారిగా అమలులోకి వచ్చినప్పుడు అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 16 ఆంధ్ర జిల్లాల్లో విజయవంతంగా నిషేధాన్ని అమలు చేశారు. మద్యపానం వల్ల జరిగే కష్టనష్టాలను ప్రజలకు వివరించే ప్రయత్నం పెద్దఎత్తున చేశారు. ఫలితంగా ఆనాడు తాగుబోతులకు సమాజంలో ఏమాత్రం విలువ ఉండేదికాదు. ఒకరకంగా సామాజిక బహిష్కరణకు గురైనట్లు భావించేవారు. అందుకే ఎక్కడో రహస్యంగా మద్యం సేవించినా పదిమందిలోకి రావడానికి భయపడేవారు. ప్రభుత్వం చట్టాన్ని కట్టుదిట్టంగా అమలు చేస్తూనే మద్యం సేవించిన వారిని బహిష్కరించే స్థాయికి ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చారంటే ఆనాటి పాలకులు ఎంత త్రికరణశుద్ధిగా ప్రయత్నం చేశారో అర్థం చేసుకోవచ్చు. ఒక దశలో రాష్ట్ర రాజకీయాలు కూడా సారారాజుల ముందు దాసోహం అనే పరిస్థితి ఏర్పడింది. ఆ తరుణంలో నెల్లూరు జిల్లాలో ఉద్యమం ఉవ్వెత్తున లేచి రాష్ట్రమంతా విస్తరించింది. కొందరు స్వాతంత్ర్య సమర యోధులు, మరికొందరు అధికారులు పరోక్షంగానో, ప్రత్యక్షంగానో తమవంతు సాకారం అందించడంతో 1994 ఏప్రిల్‌లో సారాను నిషేధిస్తూ పాక్షిక మద్యనిషేధాన్ని ప్రకటించారు. ఆనాడు ప్రతిపక్షంలో ఉంటూ అధికారపీఠాన్ని అధిష్టించేందుకు ఆరాటపడుతున్న తెలుగుదేశం అధినేత ఎన్టీరామారావు పాక్షిక నిషేధంతో ఆశించిన ఫలితాలు రావని, సంపూర్ణ మద్యనిషేధమే సరైన మార్గమని పిలుపునిచ్చారు. ఆ ఎన్నికల్లో ఆ నినాదం తెలుగుదేశం పార్టీకి ఎంతగానో ఉపయోగపడింది. తెలుగుదేశం పార్టీ గద్దెనెక్కింది. వేలాదిమంది ప్రజలు, పార్టీ కార్యకర్తలు సమక్షంలో హైదరాబాద్‌లోని లాల్‌బహుదూర్ స్టేడియంలో ముఖ్యమంత్రిగా ఎన్టీరామారావు ప్రమాణస్వీకారం చేసిన వెంటనే సంపూర్ణ మద్యనిషేధాన్ని ప్రకటిస్తూ మొదటి ఫైల్‌పై సంతకం చేశారు. ఆ తర్వాత వచ్చిన చంద్రబాబు ప్రభుత్వం మద్యం అమ్మకానికి తెరలేపింది. మళ్లీ మద్యపాన నిషేధాన్ని కాంగ్రెస్ నేతలు వాడుకున్నారు. దశలవారీగా తగ్గిస్తామని ఉపన్యాసాలే కాదు మేనిఫెస్టోలో కూడా చేర్చారు. ఆనాటి నుంచి మద్యం వ్యాపారం అంతకంతకు పెరుగుతూ వస్తున్నది. ఇప్పుడు పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. మద్యాదాయమే ప్రభుత్వాలకు ప్రధాన ఆదాయంగా మారిపోయింది. మొత్తం మీద మద్యంరక్కసి అదుపుతప్పిపోతున్నది. మద్యంతో చితికిపోతున్న కుటుంబాల ఆవేదన పాలకులకు అర్థంకావడం లేదు. రోగమొక్కటైతే మందు ఒకటి ఇస్తున్నట్లుగా ఉంది. ●

స్పష్టత లేకుండా దారితప్పి మాట్లాడటం కంటే మౌనం పాటించడం ఉత్తమం.



రమణమహర్షి

ప్రజల భాషలో మాట్లాడాలి, మేధావుల ఒరవడిలో ఆలోచించాలి.



అరిస్టాటిల్

# ప్రజావాక్కు

## వాస్తవాలే ప్రామాణికం!

**గత** ఎన్నికల నాటికంటే ఇప్పుడు తమ బలం పెరిగిందని జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ అంటున్నారు. గత ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేసిన తెలుగుదేశం పార్టీ 40 శాతం ఓట్లు సాధించగా, జనసేన వామపక్ష కూటమి 8 శాతం ఓట్లు సాధించింది. తాజాగా శాసనమండలి పట్టభద్రుల నియోజకవర్గాలకు జరిగిన ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధించగా, జనసేన పార్టీ అసలు పోటీ చేయలేదు. పొత్తులో ఉన్న బిజెపిపార్టీ ధరావతులుకోల్పోయింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి, వ్యతిరేకత ఉందనడంలో భిన్నాభిప్రాయాలు లేవు. కర్ణాటక ఎన్నికలఫలితాలను విశ్లేషిస్తే, ప్రజలు బలమైన ప్రత్యామ్నాయ పార్టీకి పట్టంకట్టిన వైనం ప్రస్ఫుటం. ఎవరికైనా ఇదే హేతుబద్ధ ప్రామాణికం. ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకూడదన్నదే ప్రధానం అయితే పోటీ చేయడానికి ఆశిస్తున్న స్థానాలు త్యాగం చేయక తప్పదు. స్థానాల కంటే ప్రజల ఆకాంక్షల మేరకు కనీస ఉమ్మడి కార్యాచరణ ప్రణాళిక అవశ్యం. నేతలు ఈ దిశగా ఆలోచించి పొత్తులపై సత్వరం నిర్ణయం చేయాలి. చేసిన నిర్ణయాన్ని అమలు చేయాలి

-జి.భారతిదేవి, ఏలూరుజిల్లా

## గ్రామీణ వైద్యులను ప్రభుత్వం గుర్తించాలి

**తెలంగాణ** రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాల్లో నిరుపేదలకు మెరుగైన వైద్యసేవలు అందచేస్తున్న ఆర్ఎంపి, పిఎంపిలను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి శిక్షణ తరగతులు నిర్వహించి సర్టిఫికెట్లు అందచేయాలి. కరోనా విపత్కర పరిస్థితుల్లో ప్రజలకు చేరువగా ఉండి, వైద్యసేవలుఅందించి సుమారు యాభై మంది ఆర్ఎంపి, పిఎంపిలు ప్రాణాలు కోల్పోయారు. 2014లో టిఆర్ఎస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో శిక్షణ తరగతులు నిర్వహించి గుర్తింపు ఇస్తామని చెప్పి ఇంతవరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం సరికాదు.

-ముడితనపెల్లి ప్రభాకర్, భూపాలపల్లిజిల్లా

## అక్రమ కట్టడాలను నిరోధించాలి

**తెలంగాణ** రాష్ట్రంలోని కొన్ని పోలీసు స్టేషన్‌లలో ఇంటి స్థలాల పెండింగ్ కేసులలో అక్రమ నిర్మాణాలు ఇంటి స్థలాల కబ్జాలకు సంబంధించిన కేసులు కొన్ని నెలలుగా పెండింగ్‌లో ఉండి దరఖాస్తుదారులు న్యాయం జరగాలని చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఇంటి స్థలాల ఆక్రమణ కబ్జాదారులకట్టడాలను నిర్మూలించాలి. మహిళలకు వికలాంగులకు తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖ న్యాయం చేయాలి. అక్రమ కట్టడాలను నిరోధించాలి.

-రాపాక రవీందర్, జనగాం

## నిరుద్యోగులు మోసపోవద్దు!

**వివిధ** ప్రభుత్వశాఖల్లో విద్యాలయాల్లో ఖాళీలు ఉన్నాయని, ఉద్యోగాలు ఇప్పిస్తామని పలువురు అధికార పార్టీ నేతలు, దళారులు నిరుద్యోగుల వద్ద పెద్ద మొత్తంలో డబ్బు గుంజుతున్న వార్తలు నిత్యం పత్రికల్లో వస్తున్నాయి. నిరుద్యోగులు ఇలాంటి వారి ఉచ్చులో పడి డబ్బులు పోగొట్టుకోవద్దు. ఉన్న ఉద్యోగులకే జీతాలు చెల్లించే పరిస్థితి లేదు. ఇంకా కొత్తగా నియామకాలు ఎండమావే. దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టుకోవాలన్న దుర్బుద్ధితో నిరుద్యోగులకు వల వేస్తున్నారు. పోలీసు స్టేషన్ల చుట్టూ తిరిగినా పోయిన డబ్బు తిరిగి రాదు. ఎదురు కేసులు పెట్టే దుస్థితి నెలకొంది. వాస్తవ పరిస్థితి గుర్తెరిగి నిరుద్యోగులు అప్రమత్తంగా ఉండాలి.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

## ప్రజాధనం వృధా!

**రాష్ట్ర** రాజధానిలో ఇళ్ల స్థలాల పంపిణీకి రాష్ట్రపాలకులు కుటీల ఆలోచనలతో ప్రజాధనం వృధా తప్ప ఎటువంటి ప్రయోజనం లేదు. రాజధాని విశాఖ అంటారు. అమరావతిలో ఎటువంటి మౌలిక వసతులు లేకుండా ఉపాధి లేకుండా సెంటు స్థలం ఇచ్చి ఎవరిని మోసం చేస్తున్నారు. భూములు ఇచ్చిన రైతులకు కౌలు డబ్బులు కూడా ఇవ్వలేని దౌర్భాగ్యస్థితికి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తీసుకొచ్చారు. రాష్ట్ర హైకోర్టుకు వెళ్లే మార్గంలో వీధి దీపాలు కూడా ఏర్పాటు చేయని పాలకులు పేదలకు స్థలం ఇవ్వడం వలన ఎటువంటి ఉపయోగం ఉండదు. నాలుగు సంవత్సరాలుగా దురాలోచనలతోపాలనసాగిస్తున్నారు. ప్రజావేదిక కూలగొట్టారు. కనీసం ఆవ్యర్థాలను కూడా తొలగించలేదు. పాలకుల విధ్వంసాన్ని రాష్ట్ర ప్రజలంతా అసహ్యించుకుంటున్నారు.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

## హైకోర్టు జడ్జీల ఖాళీలు భర్తీ చేయాలి

**తాజాగా** రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి పదోన్నతిపై సుప్రీంకోర్టుకు బదలీ కావడంతో రాష్ట్ర హైకోర్టులో ఖాళీగా ఉన్న జడ్జీల పోస్టులు ఏడుకు పెరిగాయి. పలు కారణాలతో ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వ వివాదాస్పద నిర్ణయాలతో ప్రతి చిన్న విషయానికి సామాన్యులు సైతం కోర్టు గుమ్మం ఎక్కవలసి వస్తున్నది. దీంతో కేసుల సంఖ్య రోజురోజుకీ అనూహ్యంగా పెరిగిపోతున్నాయి. ప్రజలకుసత్వర న్యాయం చేకూరాలంటే ఖాళీగా ఉన్న జడ్జీల పోస్టులు సత్వరం భర్తీ చేయాలి. అలాగే జిల్లా సబార్డినేట్‌కోర్టుల, వివిధ ట్రిబ్యునల్ లోకాయుక్త కార్యాలయాల్లో ఖాళీలను యుద్ధ ప్రాతిపదికపై భర్తీ చేయాలి.


-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ఎన్నికల్లో ప్రజావసరాలే ప్రధాన అజెండా కావాలి!

ఐ.ప్రసాదరావు

రాబోయే 2024 సార్వత్రిక ఎన్నికల్లో (లోక్‌సభ ఎన్నికలు) ప్రధాన రాజకీయ పార్టీలు, ప్రజల జీవితాలను మెరుగుపరిచే అంశాలను పరిగణనలోకి తీసుకొని, వారి వారి అజెండాలను రూపుదిద్దుకుని, ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా చేసుకొని ముందుకు సాగాలి. ప్రజలు తమ కాళ్లపై తాము స్వతంత్రంగా బతికే పరిస్థితి నెలకొనే విధంగా రాజకీయ పార్టీలు తమ మేనిఫెస్టోను సిద్ధం చేసుకోవాలి. ముఖ్యంగా భవిష్యత్ ఎన్నికల్లో యువఓటర్లే కీలకం. రాజకీయ పార్టీల భవితవ్యం నిర్ణయిస్తారు అని గ్రహించాలి. ముఖ్యంగా నిరుద్యోగం రూపుమాపుతాం, ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెరుగుపరుస్తాం అనే భావన యువతలో కలిగించాలి. అలాగే 2004 సెప్టెంబర్ నుంచి దేశవ్యాప్తంగా చాలా రాష్ట్రాల్లో అమలు చేస్తున్న నూతన పెన్షన్ విధానం రద్దు చేసి, పాత పెన్షన్ విధానం పునఃప్రారంభం చేయుట ద్వారానే ఉద్యోగులు ఆయా పార్టీలకు మద్దతు ఇచ్చే పరిస్థితి కనపడుతోంది. తాజాగా హిమాచల్‌ప్రదేశ్, కర్ణాటక ఎన్నికలు ఈ విషయాన్ని రుజువు చేశారు. ఇక సామాన్య ప్రజలకు ఉచితాలు, సంక్షేమ పథకాలు ఇబ్బడిముబ్బడిగా వడ్డించే కంటే నిత్యావసర వస్తువుల ధరలు నిర్ణయం చేసే భరోసా కల్పించాలి. ముఖ్యంగా అందరికీ విద్యవైద్యం అందించేందుకు పార్టీలు సమాయత్తం కావాలి. అప్పుడు మాత్రమే ప్రజలు అండగా ఉండే అవకాశం ఉంది. ఈ దశాబ్దకాలంగా పెట్రోల్, డీజిల్ గ్యాస్‌ధరలు భారీగా పెరిగి పేద, మధ్యతరగతి ప్రజలు జీవితాలు దుర్భరం అవుతున్నాయి. ముఖ్యంగా కొవిడ్ కాలంలో ప్రజలు పడిన యాతన ముఖ్యంగా లాక్‌డౌన్ కాలంలో మొదలైన ఇబ్బందులు నేటికీ వెంటాడుతున్నాయి. ఉపాధి అవకాశాలు మెరుగుపరిచే విధంగా ప్రయత్నాలు చేయాలి. ప్రజల మధ్యన కుల, మత, ప్రాంతీయ భాషా చిచ్చులు పెట్టే సంస్కృతికి అన్ని రాజకీయపార్టీలు స్వస్తి పలకాలి. లౌకిక ప్రజాస్వామ్య విలువలకు పెద్దపీట వేయాలి. ముఖ్యంగా మన భారతదేశంలో భిన్నత్వంలో ఏకత్వం అనే భావనకు కట్టుబడి ఉంటూనే ఆయా




పార్టీల వైపు ప్రజలు చూస్తారు అనే విషయం మరువరాదు. ఏ రాజకీయ పార్టీకైనా ఆయా ప్రాధాన్యతను బట్టి కొంత సాలిడ్ ఓటు బ్యాంకు ఉంటుంది. అయితే ఇటీవల కాలంలో వివిధ శాసన సభల ఎన్నికల్లో, లేదా లోక్‌సభ ఎన్నికల్లో గెలిచిన వారిలో ఎక్కువగా స్వల్ప మెజారిటీతో విజయం సాధిస్తున్నారు అనే వాస్తవాన్ని గ్రహించాలి. ఓటర్ల సంఖ్య మాత్రం మైనారిటీ వర్గాల ప్రజలు, మేధావులు, యువత, ఉద్యోగ ఉపాధ్యాయ కార్మికులే అని అన్ని పార్టీల వారు గ్రహించి ముందుకు సాగాలి. అందుచేతనే రాబోయే ఎన్నికల్లో ప్రతీ రాజకీయ పార్టీలు తమ మేనిఫెస్టోను అందరికీ ఆమోదయోగ్యమైన రీతిలో తయారు చేసుకోవాలి. కేవలం విద్వేష ప్రసంగాలు, తాత్కాలిక ఉద్రేకాల ద్వారా కుల, మత, ప్రాంతీయ భాష వంటి విషయాల ద్వారా ఓట్లు దండుకుందాం అని అనుకుంటే పప్పులో కాలేసినట్టే. భారతదేశాన్ని భవిష్యత్తులో ఒక అభివృద్ధి చెందిన దేశంగా నిర్మించాలంటే ముఖ్యంగా భారత రాజ్యాంగం ఆశయాలకు అనుగుణంగా పార్టీల పనితీరు, మేనిఫెస్టో ఉండాలి. ప్రభుత్వ రంగాలకు ప్రాధాన్యత ఇవ్వాలి. ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణ మానుకోవాలి. కేవలం దేశ సంపద కొంతమంది పెట్టుబడిదారుల చేతిలో పెట్టడం మానుకోవాలి. వ్యవసాయ ఉత్పత్తిరంగాలకు ప్రాధాన్యత ఇవ్వాలి. ప్రజాస్వామ్యవ్యవస్థలో అధికార పక్షం, ప్రతిపక్ష పార్టీలను గౌరవించాలి. వారిచ్చే సూచనలు సలహాలు పాటించాలి. ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికైనవారు అధికారం ఉంది కదా అని నియంతల వలే పాలన చేస్తే భవిష్యత్తు భంగపాటుతప్పదు. ఇది చరిత్ర చెబుతున్న వాస్తవం. ప్రస్తుత కాలంలో మనదేశంలో పాలకులు చరిత్రను తిరగరాసే పనిలోపడ్డారు. ఒంటెద్దుపోకడపోతే, భవిష్యత్తులో వీరి చరిత్ర ప్రశ్నార్థకంగా మారుతోంది. చరిత్ర ద్వారా గత తప్పులు గ్రహించి, భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలి. ముఖ్యంగా మనదేశంలో ప్రజలు, ఓటర్లు సరైన సమయంలో సరైన నిర్ణయాలు తీసుకున్న సంఘటనలు గతంలో చాలా ఉన్నాయి. చాలా మంది పాలకులను, పార్టీలను తమ ఓటు ద్వారా భవిష్యత్తు లేకుండా చేసిన విషయం తెలిసిందే. కావున రాబోయే ఎన్నికల్లో ప్రతీ రాజకీయ పార్టీ తమ విజయానికి అనుగుణంగా ప్రజల భవిష్యత్తును మార్చడంలో క్రియాశీలకంగా వ్యవహరించాలి. అందరికి భరోసా కల్పించాలి. అప్పుడు మాత్రమే ఆయా పార్టీలు అధికార పగ్గాలు చేపట్టి మంచి పాలన అందిస్తారు అని అందరూ భావిద్దాం. ●

# వడదెబ్బకు విలవిల్లాడుతున్న జనం

ఆళవందార్ వేణుమాధవ్

ఈ సంవత్సరం గతంలో లేనివిధంగా దేశంలో అధిక ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. ఇలాంటి సమయంలో బయటకు వెళ్తే వడదెబ్బ తగలడం మాత్రం ఖాయం. ఎండలో ఎలాంటి జాగ్రత్తలు పాటించకుండా తిరిగితే శరీరం అదుపు తప్పుతుంది. శరీర ఉష్ణోగ్రతను నియంత్రించే వ్యవస్థ బలహీనపడి వడదెబ్బ తగిలే ప్రమాదం ఉంది. చల్లని మట్టి కుండలో నీళ్లు తాగుతూ శరీరాన్ని సమతులంగా ఉంచుకోవడం ద్వారా వడదెబ్బ నుంచి బయటపడొచ్చు. చాలా మంది బయట తిరిగితేనే వడదెబ్బ తగులుతుందని భావిస్తారు. అయితే ఇంట్లో కూర్చున్నవారికికూడా వడదెబ్బ తగులుతుంది. ఇంట్లో ఎక్కువ వేడి, ఉక్కపోత ఉన్నప్పుడు శరీరంలో నీటి శాతం తగ్గిపోయి వడదెబ్బకు గురయ్యే అవకాశం ఉంది. మనదేశంలో 90 శాతం భూభాగం వేడి గాలులకు గురయ్యే ప్రమాదం ఉందంటున్నారు. ఆ పరిణామాల ప్రభావం మేరకు ఉదయం నుంచే ఎండ భగభగ మండిపోతుంది. దేశవ్యాప్తంగా ఇవే పరిస్థితులు ఉంటున్నాయి. 2050 నాటికి దేశంలోని 24 నగరాల్లో వేసవి ఉష్ణోగ్రతల సగటు 35 డిగ్రీలకు మించిపోనుందని ఓ అంచనా తెలుపుతుంది. ప్రపంచంలో అధిక వేడి ఉంటున్న దేశాల్లో భారత్ ఒకటి కావడం ప్రమాద సంకేతమని అంటున్నారు. అలాగే ప్రకృతి విపత్తుల పరంగా రాష్ట్రంలో వడగాలులు ఎక్కువగా ప్రాణాలు తీస్తున్నాయి. భానుడి భగభగలతో రాష్ట్రంలో గత మూడు, నాలుగు రోజులుగా గరిష్ట ఉష్ణోగ్రతలు 45 డిగ్రీలు దాటాయి. ఈ వడ దెబ్బకు ముగ్గురు మరణించారు. ఈసారి వడగాలులు తీవ్రత పెరగనుందని అందుకు తగ్గట్టుగా కేంద్ర, రాష్ట్ర స్థానిక ప్రభుత్వాలు రాబోయే నీటి ఎద్దడిని తట్టుకునేలా వేసవి సమస్యల పరిష్కారానికి తగు చర్యలు చేపట్టాల్సి ఉంది. శరీర సాధారణ ఉష్ణోగ్రత 98.4 డిగ్రీల ఫారెన్ హీట్ ఉంటుంది. అంతకంటే ఎక్కువైతే జ్వరం వస్తుంది. మన శరీర ఉష్ణోగ్రతలు 101 డిగ్రీల ఫారెన్‌హీట్‌కు పెరిగితే వడదెబ్బకు గురైనట్లు గుర్తించాలి. ఎండలో ఎక్కువగా తిరడం వల్ల గుండె లయ తప్పుతుంది. శరీరంలోని శక్తినంతా పీల్చేసిన అనుభవం కలుగుతుంది. మెదడు కూడా సమతుల్యత తప్పుతుంది. ఈ పరిస్థితిని తట్టుకోలేకపోతే మరణాలు సంభవిస్తాయి. వడదెబ్బ



వల్ల శరీరంలోని నీటి శాతం తగ్గి చెమటపట్టడం నిలిచిపోతుంది. నాడివేగం పెరుగుతుంది. శరీరం అదుపు తప్పుతుంది. కళ్లు మసకబారుతాయి. వెంటనే నివారణ చర్యలు చేపట్టకపోతే కోమాలోకి జారుకుంటారు. పొడి చర్మం ఉండేవారు త్వరగా వడదెబ్బకు తగిలే అవకాశం ఎక్కువ. శరీరంలోని రక్తకణాలు కుంచించుకుపోవడం వల్ల కిడ్నీలు, లివర్ దెబ్బతింటాయి. వడదెబ్బ యాక్సిడెంట్ లాంటిది. అనుకోకుండా సంభవిస్తుంది. 60 సంవత్సరాలు పైబడిన వృద్ధులు, చిన్నారులు, క్రీడాకారులు, గర్భిణీలు, బాలింతలపై ఎండ ప్రభావం ఎక్కువగా ఉంటుంది. దీర్ఘకాలిక వ్యాధులు, స్థూలకాయులు, మద్యం ఎక్కువగా తాగేవాళ్లు, అతిగా ఔషధాలు తీసుకొనేవారు సైతం జాగ్రత్తగా ఉండాలి. వేసవిలో ఎక్కువ సేపు ఎండలో పనిచేసే కూలీలు, కార్మికులు, ఉద్యోగులు చాలా జాగ్రత్తగా ఉండాలి. కొందరికి కళ్లు లాగుతాయి. తలనొప్పి వస్తుంది. వడదెబ్బ ప్రభావం ఎక్కువగా ఉంటే వాంతులు, విరేచనాలు ఏర్పడతాయి. శరీర ఉష్ణోగ్రత బాగా పెరుగుతుంది. జ్వరం వస్తుంది. దాహం ఎక్కువగా ఉంటుంది. తలతిరగడం, మతి కోల్పోవడం వంటి లోపాలు కనిపిస్తాయి. వేసవిలో ఈజాగ్రత్తలు పాటించాలి. వడదెబ్బ తగిలినతర్వాత మళ్లీ ఎండలోకి వెళ్లకూడదు. విశ్రాంతి తీసుకోవాలి. వడదెబ్బ తగిలిన వ్యక్తిని చల్లని ప్రదేశంలోకి తీసుకెళ్లాలి. శరీరాన్ని ఐస్ లేదా నీటితో తుడవాలి. వెంటనే వైద్యుడి వద్దకువెళ్లాలి. వడదెబ్బ తగలకుండా ఉండాలంటే ఎండలో బయటకు వెళ్లేటప్పుడు తలకు క్యాప్‌పెట్టుకోవాలి. గొడుగు తీసుకెళ్లాలి. రోజుకు ఐదారు లీటర్లకు తగ్గకుండా నీరుతాగాలి. సమయానికి తగిన ఆహారం తీసుకోవాలి. ఉప్పు కలిపిన ద్రవాలు తాగాలి. వదులైన కాటన్‌దుస్తులు ధరించాలి. వేసవిలో శీతల పానీయాలు అంత మంచివి కాదు. వాటికి బదులు కొబ్బరి బోండాలు, మజ్జిగ తాగాలి. వడదెబ్బ వల్ల కళ్లు పొడిబారే అవకాశం ఉంది. కాబట్టి బయటకు వెళ్లేటప్పుడు తప్పకుండా సన్‌గ్లాసెస్ పెట్టుకోవాలి. బయటకు వెళ్లేటప్పుడు తప్పకుండా నీళ్ల బాటిల్ లేదా ఓఆర్ఎస్ వెంట తీసుకొని వెళ్లాలి. ఈ చిట్కాలు పాటిస్తే వడదెబ్బ నుంచి సురక్షితం. ఈ వేసవిలో కీరదోస ముక్కల్ని ఎక్కువగా తినాలి. దీనివల్ల శరీరానికి నీటితో పాటు పోషకాలు కూడా అందుతాయి. మలబద్ధక సమస్య కూడా తగ్గుతుంది. శరీరంలో నీటి శాతాన్ని పెంచే పుచ్చకాయ, కొబ్బరి నీళ్లు తాగాలి. ఈకాలంలో సలాడ్స్, కాయగూరలు, ఫ్రూట్ జ్యూస్‌లు తీసుకోవడం వల్ల మంచి ఫలితం ఉంటుంది. ●

# కాంగ్రెస్‌లో చేరిన మరుసటి రోజే అంబాసిడర్‌గా తొలగింపు!

**భోపాల్, మే 19:** మధ్యప్రదేశ్ నుంచి ఎవరెస్ట్ పర్వత శిఖరాన్ని అధిరోహించిన తొలి మహిళగా రికార్డు సృష్టించిన మేఘా పార్మర్‌కు రాష్ట్ర ప్రభుత్వం షాకిచ్చింది. బేటీ బచావో బేటీ పడావో, రాష్ట్ర డెయిరీ బ్రాండ్ సాంచికి ప్రచారకర్తగా ఉన్న ఆమెను ఆ బాధ్యతల నుంచి తొలగించింది. పార్మర్ కాంగ్రెస్‌లో చేరడమే ఇందుకు కారణంగా తెలుస్తోంది. మేఘా ఫార్మర్ ఇటీవల రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. మే 9న ఛింద్వాడాలో జరిగిన ఓ కార్యక్రమంలో మాజీ ముఖ్యమంత్రి కమల్‌నాథ్ సమక్షంలో ఆమె కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆ మరుసటి రోజే రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. బేటీ బచావో బేటీ పడావోకు రాష్ట్ర అంబాసిడర్‌గా ఉన్న ఆమెను బాధ్యతల నుంచి తప్పించింది.



ఇది జరిగిన కొద్ది రోజులకే తాజాగా మధ్యప్రదేశ్‌లోని శివరాజ్‌సింగ్ చౌహాన్ ప్రభుత్వం మరో నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర పాల ఉత్పత్తుల బ్రాండ్ సాంచికి ప్రచారకర్తగా ఉన్న మేఘాను తొలగించింది. దీంతో ఇది కాస్తా విమర్శలకు దారి తీసింది. మేఘా పార్మర్ కాంగ్రెస్‌లో చేరారన్న కారణంతోనే ఆమెను ప్రచారకర్తగా తొలగించారని బిజెపి సర్కార్‌పై కాంగ్రెస్ విమర్శలు గుప్పించింది. ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించి మేఘా యావత్ దేశం గర్వపడేలా చేశారు. అలాంటి వ్యక్తిని బ్రాండ్ అంబాసిడర్ నియమించారు. కానీ ఇప్పుడు బిజెపి ప్రభుత్వం తనన్ను ఆ బాధ్యతల నుంచి తొలగించింది. బిజెపి బేటీ బచావో ఇప్పుడు బేటీ హఠావోగా మారింది అని ఆమె మండిపడ్డారు. అయితే మేఘా కాంగ్రెస్ ఆరోపిణలపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించలేదు. కాగా 2019 మే 22న మేఘా ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించి మధ్యప్రదేశ్ నుంచి ఈ ఘతన సాధించిన తొలి మహిళగా నిలిచారు.



# భారతీయులకు గ్రీన్‌కార్డుల్లో జాప్యం అందుకే!

## దేశాల వారీ కోటా కారణంగానేనంటూ వెల్లడించిన అమెరికా

**వాషింగ్టన్, మే 19:** అమెరికాలో శాశ్వత నివాసం కోసం జారీ చేసే గ్రీన్ కార్డులను పొందడం కోసం భారత్ సహా చైనా, మెక్సికో, ఫిలిప్పీన్స్ దేశస్తులు ఏళ్ల తరబడి నిరీక్షించాల్సి వస్తుంది. అయితే దేశాల వారి కోటా కారణంగానే ఈ ప్రాంతాల వారికి గ్రీన్ కార్డుల కేటాయింపులు ఆలస్యమవుతున్నాయని అమెరికా అధికారి ఒకరు తెలిపారు. యూఎస్ కాంగ్రెస్ మాత్రమే దీన్ని మార్చగలదన్నారు. ఉపాధి కోసం అగ్రరాజ్యానికి వెళ్లి అక్కడే శాశ్వతంగా స్థిరపడాలనుకునే వలసదారులకు అమెరికా పర్మనెంట్ రెసిడెంట్ కార్డ్‌లను ఇస్తుంటుంది. అయితే ఒక్కో దేశానికి నిర్ణీత సంఖ్యలో మాత్రమే వీటిని జారీచేస్తుంటారు. మొత్తం దరఖాస్తుల్లో ఒక్కో దేశానికి కేవలం 7 శాతం మాత్రమే కేటాయించాలన్నది ప్రస్తుత విధానం. దీనిపై అమెరికా పౌరసత్వ, వలస సేవల సంస్థ డైరెక్టర్‌కు సీనియర్ అడ్వైజర్ డాగ్లస్ రాండ్ తాజాగా స్పందించారు. ఇమ్మిగ్రేషన్ చట్టాల ప్రకారం అమెరికా ఏటా 2,26,000 ఫ్యామిలీ ప్రిఫరెన్స్, 1,40,000 ఉపాధి ఆధారిత గ్రీన్‌కార్డులను జారీ చేసేందు వీలుంటుందని తెలిపారు. ఇందులో ఒక్కో దేశానికి 7 శాతం అంటే కేవలం 25,620 గ్రీన్ కార్డులను జారీ చేస్తారని పేర్కొన్నారు. చిన్న దేశాలకు ఈ కోటా సరిపోతుంది. కానీ భారత్, చైనా, మెక్సికో, ఫిలిప్పీన్స్ వంటి దేశాల నుంచి ఈ కార్డుల కోసం విపరీతమైన పోటీ ఉంటుంది. ఏటా లక్షల మంది వీటి కోసం దరఖాస్తు చేసుకుంటున్నారు. దేశాల వారి కోటా కారణంగానే వారు శాశ్వత నివాస పత్రాల కోసం ఏళ్ల తరబడి ఎదురుచూడాల్సి వస్తుంది. దీన్ని అమెరికా కాంగ్రెస్ మాత్రమే మార్చగలదు. కార్డుల జారీపై కోటాను స్థిరంగా ఉంచారు. కానీ డిమాండ్ మాత్రం ఏటేటా పెరుగుతోంది. అలాంటప్పుడు పరిమితులకు లోబడి డిమాండ్‌కు అనుగుణంగా గ్రీన్ కార్డుల జారీని పెంచడంపై కాంగ్రెస్ పునరాలోచన చేయాలి అని రాడ్ సూచించారు. గ్రీన్ కార్డుల జారీని వేగవంతం చేసేందుకు అధికార డెమోక్రటిక్ పార్టీ ఇటీవల అమెరికా కాంగ్రెస్‌లో 2023 పౌరసత్వ బిల్లు ప్రవేశపెట్టింది. గ్రీన్ కార్డుల జారీకి దేశాల వారీ కోటాల వల్ల మునుపటి సంవత్సరాల్లో ఎవరికీ కేటాయించకుండా మిగిలిపోయిన గ్రీన్ కార్డులను వలసదారుల సంతానికి, భార్యలు లేదా భర్తలకు మంజూరు చేయడం ద్వారా వారి కుటుంబాలకు ఏకం చేయాలని సిఫార్సు చేసింది. కుటుంబాల వలసకు దేశాలవారీ కోటాలను పెంచాలని ప్రతిపాదించింది. ఈ బిల్లు ఆమోదం పొందితే లక్షలాది మంది భారతీయులతో పాటు మెక్సికన్, చైనీస్ దేశస్తులకు ఎంతో ఉపయోగకరంగా మారుతుందని ప్రవాసులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# సమీర్ వాంఖడేకు హైకోర్టులో తాత్కాలిక ఉపశమనం

**ముంబయి, మే 19:** నార్కోటిక్స్ బ్యూరో జాయింట్‌డైరెక్టర్ సమీర్ వాంఖడేకు బాంబే హైకోర్టులో ఊరట లభించింది. బాలివుడ్ నటుడు షారూఖ్‌ఖాన్‌కుమారుడు ఆర్యన్‌ఖాన్ అరెస్టుకేసులో 25 కోట్లు లంచం డిమాండ్‌చేసారన్న అభియోగాలపై సిబిఐ ఆయన్ను విచారిస్తున్న సంగతి తెలిసిందే. దీనిపై వాంఖడే బాంబే హైకోర్టులో పిటిషన్ దాఖలుచేసారు. సిబిఐ దాఖలుచేసిన ఎఫ్ఐఆర్‌ను రద్దుచేయాలని కోరుతూ దాఖలుచేసి పిటిషన్‌పై బాంబే హైకోర్టు ఆయనకు రక్షణాత్మక ఉత్తర్వులు జారీచేసింది. డ్రగ్స్ క్రూయిజ్‌కేసులో ఆర్యన్‌ను తప్పించేందుకుగాను 25కోట్లు లంచం అడిగారని ఆయనపై ఆరోపణలు



వచ్చినసంగతి తెలిసిందే. హైకోర్టు వెకేషన్ బెంచ్‌పై ఈ పిటిషన్ విచారణఖు వచ్చింది. ఎలాంటి విచారణలేకుండా తనను అరెస్టుచేయకుండా ఉత్తర్వులు జారీచేయాలనిఅభ్యర్ధించిన వాంఖడేకు బాంబే హైకోర్టు ఊరటనిచ్చింది. నార్కోటిక్స్ బ్యూరోకాని, సిబిఐకానీ చేసిన ఆరోపణలకు సరైన ఆధారాలుచూపించకపోవడంతో ఆయన్ను ఐదురోజులపాటు ఎలాంటి అరెస్టు చేయవద్దని ఆదేశించింది. అంతేకాకుండా సరైన వేదికను ఆశ్రయించేందుకు ఆయనకు స్వేచ్ఛ ఉందని హైకోర్టు వెకేషన్‌బెంచ్ వెల్లడించింది. సిబిఐ అంతకుముందురోజే వాంఖడేకు సమన్లు జారీచేసింది. అయితే వాంఖడే సిబిఐ ఎదుట హాజరుకాలేదు. హైకోర్టు నూఆశ్రయించడంతో ఆయనకు ఊరటలభించింది.



# 1,100యేళ్లనాటి బైబిల్‌కు రూ.314 కోట్లు

**న్యూయార్క్, మే 19:** కోడెక్స్ సాసూన్ అనే హిబ్రూ బైబిల్ ప్రపంచంలోనే అతి పురాతనమైన బైబిల్‌లలో ఒకటి. 1,100 ఏళ్లనాటి ఈ బైబిల్‌ను న్యూయార్క్‌లో అమ్మకానికి పెడితే రూ.314 కోట్ల ధర పలికింది. చేతితో రాసిన ఈ బైబిల్ వేలంలో ప్రపంచంలోనే అత్యధిక ధర పలికిన రాతపత్రుల్లో ఒకటిగా నిలిచిందని నిర్వాహకులు తెలిపారు. రొమేనియాలో అమెరికా మాజీ రాయబారి ఆల్ఫ్రెడ్ బి.మోసెస్ దీన్ని కొనుగోలు చేశారు. ఇజ్రాయెల్‌లోని టెల్ అవీవ్‌లో ఉన్న మ్యూజియం ఆఫ్ జ్యూయిష్ పీపుల్‌కు ఈ బైబిల్‌ను విరాళంగా ఇచ్చారు. క్రీస్తు శకం 880 నుంచి 960 మధ్య కాలంలో దీన్ని రాసి ఉంటారని చరిత్రకారులు అంటున్నారు. రాతపత్రుల్లో 2021లో అమెరికా రాజ్యాంగం దాదాపు రూ.400 కోట్లకు పైగా ధర పలికింది. లియోనార్డో డావిన్సీ రాసిన కోడెక్స్ లీసెస్టర్ 1994లో జరిగిన వేలంలో అప్పట్లోనే రూ.300 కోట్లకు పైగా అమ్ముడుపోయింది.

# మూడు దేశాల పర్యటనకు ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, మే 19:** ప్రధాని నరేంద్రమోడీ మరో విదేశీ పర్యటనకు బయల్దేరారు. తాజా పర్యటన 3 దేశాల్లో సాగనుంది. ఈ పర్యటన కోసం ప్రధాని మోడీ కొద్దిసేపటి కిందట దేశ రాజధాని ఢిల్లీ నుంచి బయల్దేరారు. విదేశీ పర్యటనలో భాగంగా మోడీ జపాన్‌లోని హిరోషిమా నగరంలో జరిగే జి7, క్వాడ్ సదస్సులలో పాల్గొంటారు. ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ అల్బనీస్‌తో ద్వైపాక్షిక సమావేశాలల్లో పాల్గొంటారు. పాపువా న్యూగినియాలో నిర్వహించే ఫోరం ఫర్ ఇండియా పసిఫిక్ ఐలాండ్స్ కోపరేషన్ శిఖరాగ్ర సమావేశానికి కూడా ప్రధాని మోడీ హాజరు కానున్నారు. హిరోషిమా పర్యటనలో భాగంగా భారత జాతిపిత మహాత్మాగాంధీ ప్రతిమను మోడీ ఆవిష్కరించనున్నారు. తన పర్యటనలో భాగంగా మోడీ 40కిపైగా సమావేశాల్లో పాల్గొంటారు. రెండు డజన్ల మందికి పైగా ప్రపంచ నేతలతో ఈ సదస్సుల్లో సమావేశం కానున్నారు. ఇందులో కొన్ని ద్వైపాక్షిక సమావేశాలు కూడా ఉన్నాయి. హిరోషిమా నగరంలో జరిగే క్వాడ్ సదస్సుకు భారత ప్రధాని మోడీతో పాటు అమెరికా అధ్యక్షుడు జో బైడెన్, ఆతిథ్య దేశం జపాన్ ప్రధాని



ఫుమియో కిషిదా, ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ అల్బనీస్ కూడా హాజరు కానున్నారు. ప్రధాని మోడీ విదేశీ పర్యటన షెడ్యూల్‌ను పరిశీలిస్తే ఈ నెల 19 నుంచి 21 వరకు జపాన్‌లో వివిధ కార్యక్రమాలకు హాజరు కానున్నారు. ప్రధాని మోడీ విదేశీ పర్యటన షెడ్యూల్‌ను పరిశీలిస్తే ఈ నెల 19 నుంచి 21 వరకు జపాన్‌లో వివిధ కార్యక్రమాలకు హాజరు కానున్నారు. అనం తరం ఈ నెల 22న పాపువా న్యూ గినియాలో ఎఫ్ఐపిఐసి సదస్సులో పాల్గొం టారు. తన పర్యటన చివరిలో ఆస్ట్రేలియా చేరుకుంటారు. ఈ నెల 23న ఆస్ట్రేలియా ప్రధానితో చర్చలు, ప్రవాస భారతీయులను కలిసే కార్యక్రమాలకు హాజరవుతారు.

# ప్రపంచదేశాల్లో 68.87 కోట్లకు పెరిగిన వైరస్ కేసులు

## 68.77 లక్షలకు చేరుకున్న వైరస్ మరణాలు

**జెనీవా, మే 19:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. శుక్రవారం నాటికి ప్రపంచ వ్యాప్తంగా 68.87 కోట్లమందికి కరోనాసోకి వారిలో 68.77 లక్షలమంది చనిపోయారు. మరో 38,546 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 66.10 కోట్లకుపైగా నమోదుకాగామరో 2.07 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.91 కోట్లమందికిపైగా కరోనా బాధితులుంటే వారిలో 20.57 లక్షలమందిచనిపోయారు. మరో 5871 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.51 కోట్లకుపైగా నమోదుకాగా మరో 19.90 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.64 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 16.32 లక్షలమందిచనిపోయారు. మరో 6313 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 12.23 కోట్లకుపైగా నమోదుకాగా మరో 25.42 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాడుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.72 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 15.46 లక్షలమందిచనిపోయారు. మరో 15,605 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 20.09 కోట్లకుపైగా ఉంటే మరో 14.77 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.86 కోట్లమంది కరోనాబారినపడి 13.55 లక్షలమంది చనిపోయారు. మరో 10,123 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.64 కోట్లకుపైగా నమోదుకాగా మరో 8,57,035 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది.

# టపాసుల తయారీ ఫ్యాక్టరీలో పేలుడు

## ఘటనపై సవివరమైన నివేదిక ఇవ్వండి

## బెంగాల్ సిఎస్, డిజిపికి హక్కుల సంఘం నోటీసు

**న్యూఢిల్లీ, మే 19:** అక్రమంగా నిర్వహిస్తున్న టపాసుల తయారీ ఫ్యాక్టరీలో సంభవించిన పేలుడులో తొమ్మిది మంది కార్మికులు మృతి చెందిన సంఘటనపై సవివరమైన నివేదిక అందజేయాల్సిందిగా పశ్చిమబెంగాల్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డిజిపికి జాతీయ మానవ హక్కుల కమిషన్ (ఎన్‌హెచ్‌ఆర్‌సి) నోటీ సులు జారీ చేసింది. ఇటీవల తూర్పు మిడ్నాపూర్ జిల్లా ఖాదికుల్ గ్రామంలోని అక్రమంగా నిర్వహిస్తున్న టపాసుల తయారీ కేంద్రంలో పేలుడు సంభవించి తొమ్మిది మంది కార్మికులు మృత్యువాత పడిన సంగతి విదితమే. టపాసుల తయారీ ఫ్యాక్టరీ యజమానితో పోలీసులు కుమ్మక్కయ్యారని గ్రామస్థులు పోలీసులపై ఘర్షణకు దిగారు. ఫ్యాక్టరీలో పేలుడు సంభవించినప్పుడు 15 మంది కార్మికులు పనిచేస్తున్నారని గ్రామస్తులు పేర్కొన్నారు. టపాసుల తయారీతోపాటు యజమాని ఫ్యాక్టరీలో బాంబులు తయారుచేస్తున్నాడని, సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకోలేదని, చర్యలు తీసుకుంటే ఇంతటి ఘోరం జరిగేది కాదన్నారు.



# అదానీ హిండెన్‌బర్గ్ కేసులో సెబీ దర్యాప్తు సహేతుకమే

## హిండెన్‌బర్గ్‌పై ఎలాంటి ఆధారాల్లేవు - సుప్రీంకు నిపుణుల కమిటీ నివేదిక

**న్యూఢిల్లీ, మే 19:** ఆదాని హిండెన్‌బర్గ్ వ్యవహారంపై సుప్రీంకోర్టు నియమించిన నిపుణుల ప్యానెల్ క్లీన్ చిట్ ఇచ్చింది. సెబి పరంగా ఎలాంటి చట్టపరమైన వైఫల్యాలు లేవని నిపుణుల కమిటీ తేల్చింది. అంతేకాకుండా ఆదానిగ్రూప్‌పై హిండెన్‌బర్గ్‌చేసిన ఆరోపణలు నిరాధారమైవని సుప్రీం నియమిత కమిటీ తేల్చిచెప్పింది. స్టాక్ ధరల్ని కూడా పెంచి చూపించినట్లు, అదాని గ్రూపన అవకతవకలకు పాల్పడినట్లు కూడా ఎలాంటి ఆధారాలు లభించలేదని వెల్లడించింది. విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్ల పెట్టుబడుల్లోకూడా ఎలాంటి మోసాలు జరగలేదని తేల్చింది. హిండెన్‌బర్గ్ రిపోర్టు వెలువడేందుకు కొన్ని రోజుల ముందు మాత్రం ఆదానిగ్రూప్ స్టాక్స్‌లో షార్ట్‌పొజిషన్లు పెరిగాయని చెప్పింది. ఇందులోధరల అవకతవకలకు సంబంధించి కూడా సెబీ వైఫల్యం అని ఒక నిర్ధారణకు రావడం అసాధ్యమని నిపుణుల కమిటీ నివేదిక ఇచ్చింది. నందన్ నీలేకని సహ పలువురుప్రముఖులు ఎందరో ఉన్నారు. ఈ నిపుణల కమిటీ నిర్ణయంతో ఆదానికి ఊరట లభించింది. ఈ ఏడాదిజనవరి 24న హిండెన్‌బర్గ్ రీసెర్చి రిపోర్టు విడుదలచేసింది. ఆదానిగ్రూప్ స్టాక్ మార్కెట్లలో మోసాలకు పాల్పడుతోందని, కృత్రిమంగా షేర్లధరలను పెంచుతోందని ఆరోపించింది. దీన్ని ఖండించిన ఆదానిగ్రూప్ ఇన్వెస్టర్లలో తిరిగి విశ్వాసం నింపేప్రయత్నంచేసింది. కానీ ఇన్వెస్టర్లు విశ్వసించలేదు. దీనితోగ్రూప్‌షేర్లు దారుణంగా క్షీణించాయి. సుమారు 12 లక్షలకోట్లవరకూ నష్టపోయింది ఆ తర్వాత ఇపుడిపుడే పుంజుకుంటున్నది. ఇపుడు సుప్రీం కోర్టుకు సమర్పించిన నివేదికలో నిపుణుల కమిటీ ఎలాంటి ఆధారాలు లేవని తేల్చడంతో ఆదాని గ్రూప్‌లోని అనుబంధ కంపెనీల షేర్లు కూడా ఒక్కసారిగా జంప్ అయ్యాయి. గౌతమ్ ఆదానికి చెందిన గ్రూప్ స్టాక్ మార్కెట్లలో అవినీతికి ప్పాలడినట్లు చేసిన ఆరోపణలకు ఎక్కడా ఆధారాలు లేవని, సెబీ నియమిత దర్యాప్తు కూడా సజావుగానే కొనసాగించిందని తేల్చింది. కమిటీ ముందుకుసెబీ సుదీర్ఘ వివరణ ఇచ్చింది.

నిపుణుల కమిటీ తమ నివేదికలో ఎలాంటికృత్రిమ ట్రేడింగ్‌జరగలేదని, లేదా వాష్‌ట్రేడ్స్‌వంటివికూడా జరిగినట్లు ఆధారాలు లేవని, ఆదాని షేర్లు బహుళ పర్యాయాలు ఇలాంటి అవకతవకలకు పాల్పడినట్లు కూడా రుజువుల్లేవని వెల్లడించింది. అలాగే కనీస పబ్లిక్‌షేర్‌హోల్డింగ్‌పైనా సెబీ వైఫల్యం ఉన్నట్లు నిర్ధారించలేదని, ఎలాంటి ఉల్లంఘనలు లేవని కమిటీ వివరించింది. కమిటీ సభ్యులుగా జస్టిస్ ఎఎం సప్రే, రిటైర్డ్ బాంబే హైకోర్టు జడ్జి జస్టిస్ జెపిదేవాదర్, మాజీ ఎస్‌బిఐ ఛైర్మన్ ఒపి భట్, మాజీ ఐసిసిఐబ్యాంకు చీఫ్ కెవికామత్, ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకులు నందన్ నీలేకని, స్టాక్ మార్కెట్ల నిపుణుడు సోమశేఖర్ సుందరేశణలు ఉన్నారు. సుప్రీం కోర్టు గతంలోసెబీకి తన విచారణను ఆగస్టు 14వ తేదీలోపు పూర్తిచేయాలని ఆదేశించింది. హిండెన్‌బర్గ్ ఆరోపణలపై సవివరణ నివేదిక అవసరం అవుతుందని సూచించింది.

# అణుభూమిలో అగ్రభేటీ



**వాషింగ్టన్, మే 19:** మానవాళి చూసిన మొదటి అణు మారణహోమ క్షేత్రం హిరోషిమా! రెండో ప్రపంచ యుద్ధంలో అమెరికా ఆగ్రహానికి గురవడంతో అణు దాడి కారణంగా జపాన్‌లోని ఈ పట్టణంలో నాడు వేల మంది ప్రాణాలు కోల్పోయారు. దాని తాలూకు దుష్ప్రభావాలతో ఇప్పటికీ అక్కడ అనారోగ్యంతో అనేక మంది జీవితాలు బలవుతున్నాయి. ఈ పట్టణం వేదికగా జి7 దేశాల శిఖరాగ్ర సదస్సు శుక్రవారం ఆరంభంకాబోతోంది. మూడు రోజుల పాటు జరిగే ఈ సదస్సులో అమెరికా, జపాన్, జర్మనీ, బ్రిటన్, ఫ్రాన్స్, ఇటలీ, కెనడా దేశాల అధినేతలు పాల్గొంటారు. రష్యా, ఉక్రెయిన్ యుద్ధం, చైనా దూకుడు, మానవాళికి కృత్రిమ మేధ సవాళ్లపై ఈ భేటీలో ప్రధానంగా చర్చించే అవకాశం ఉంది. ప్రపంచ ఆర్థిక సంక్షోభం కూడా ప్రస్తావనకు రావొచ్చు. జపాన్ ప్రధాని కిషిద సొంతూరు హిరోషిమానే. ప్రస్తుత ఘర్షణాత్మక వాతావరణంలో అణ్వాస్త్రాల విషయంలో అన్ని దేశాలు స్వీయనియంత్రణతో, సంయ మనంతో వ్యవహరించాలని ఆయన జి7 వేదికగా నొక్కి చెప్పబోతున్నారు. అమెరికా అధ్యక్షుడు జోబైడెన్, బ్రిటన్ ప్రధాని రిషి సునాక్ ఇప్పటికే జపాన్ చేరుకున్నారు. జపాన్‌తో సునాక్ పలు వాణిజ్య ఒప్పందాలు కూడా చేసుకున్నారు. భారత్, ఆస్ట్రేలియా, బ్రెజిల్, ఇండోనేషియా, దక్షిణ కొరియా, వియత్నాంలాంటి మరికొన్ని దేశాల అధినేతలు జి7 సదస్సుకు ప్రత్యేక ఆహ్వానితులుగా వస్తున్నారు. భారత్ తరఫున ప్రధాని మోడీ హాజరవుతున్నారు. ఐక్యరాజ్యసమితి, అంతర్జాతీయ ఇంధన సంస్థ, అంతర్జాతీయ ద్రవ్యనిధి, ప్రపంచబ్యాంకు, ప్రపంచ ఆరోగ్య సంస్థ, ప్రపంచ వాణిజ్య సంస్థల నాయకులు సదస్సులో పాల్గొంటారు. ఆస్ట్రేలియాలో రద్దయిన క్వాడ్ సదస్సును జి7 సమావేశాల సందర్భంగా జపాన్‌లోనే నిర్వహించాలనుకుంటున్నారు. రష్యా, ఉక్రెయిన్ యుద్ధంతోపాటు వాణిజ్యపరంగా, తైవాన్ విషయంలో చైనా దూకుడును కట్టడి చేయటంపై, కృత్రిమ మేధతో తలెత్తే ముప్పులపై జి7 సదస్సులో ప్రధానంగా చర్చ జరిగే అవకాశముంది. రష్యాపై ఆంక్షలను మరింత పెంచాలని అమెరికా కోరుకుంటోంది. యుద్ధంలో ఉక్రెయిన్‌కు అమెరికా సారథ్యంలోని నాటో దేశాలన్నీ ఆర్థికంగా, ఆయుధపరంగా సాయం అందిస్తున్నా ఫ్రాన్స్, జర్మనీ, ఇటలీలు మనస్ఫూర్తిగా సహకరించటం లేదనే అనుమానాలున్నాయి. యుద్ధ విరమణ దిశగా ఈ సమావేశంలో ఏమైనా చర్చిస్తే అది సంచలనమే అవుతుంది. అనేక దేశాల్లో చైనా ఆర్థిక దూకుడును, పెత్తనాన్ని తగ్గించాలని అమెరికా భావిస్తోంది. చైనాతో పోరులో తైవాన్‌కు అండగా నిలవాలనుకుంటోంది కూడా. జి7 దేశాలది పైకి ఒకే భావజాలంగా కనిపిస్తున్నా, చైనా విషయంలో విభేదాలు కనిపిస్తున్నాయి. ముఖ్యంగా ఫ్రాన్స్ ఈ విషయాన్ని బహిరంగంగానే వ్యక్తం చేస్తోంది. తైవాన్, చైనా గొడవలతో తమకు సంబంధం లేదని ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇటీవలే ప్రకటించారు. అమెరికా ఎలా చెబితే అలా నడుచుకోవటానికి తాము వారి బానిసలమేమీ కాదని స్పష్టం చేశారు. ఈ సమావేశానికి అతిథులుగా వస్తున్న బ్రెజిల్, భారత్, ఇండోనేషియాలుకూడా రష్యాపై ఆంక్షల విషయంలో నాటోతో కలిసి రావటం లేదు. కాబట్టి రష్యా, ఉక్రెయిన్, చైనాలపై ఏకాభిప్రాయం అంత సులభం కాకపోవచ్చు. కృత్రిమ మేధ నష్టాల విషయంలో మాత్రం అన్ని దేశాలు ముక్తకంఠంతో ఓ ప్రకటన చేసే అవకాశం ఉంది.



# లేడీసింగం మృతిపై అనుమానాలు

**గౌహతి, మే19:** అస్సాంకు చెందిన మహిళా పోలీస్ సబ్ ఇన్‌స్పెక్టర్, లేడీ సింగంగా గుర్తింపు పొందిన జున్మణి రాభా మృతి పలు అనుమానాలను రేకెత్తిస్తోంది. ఆ సందేహాలను బలపరిచేలా ఇప్పటికే ఓ ఆడియో, వీడియో క్లిప్ వైరల్ కాగా, వైద్యులు ఇచ్చిన పోస్టుమార్టం నివేదిక మరింత చర్చనీయాంశంగా మారింది. ముందస్తు పథకం ప్రకారమే ఈ ఘటన జరిగి ఉండవచ్చనే అనుమానం అందులో వ్యక్తమైంది. నివేదికలో వైద్యులు పేర్కొన్న వివరాల ప్రకారం ఆమె శరీరంపై పలు చోట్ల, తల వెనుక భాగంలో గాయాలున్నాయి. ప్రమాదం తర్వాత మృతదేహాన్ని ఆసుపత్రికి తరలించగా అది పూర్తిగా బిగుసుకుపోయిన స్థితిలో ఉంది. సాధారణంగా ఒక మనిషి చనిపోయిన కొన్ని గంటల తర్వాత శరీరం అలా మారుతుంది. ఘటనాస్థలం నుంచి వెలుగులోకి వచ్చిన దృశ్యాల్లో ప్రమాదం సమయంలోనే ఆమె శరీరం బిగుసుకుపోయిందని తెలుస్తోంది. కాళ్లు, చేతులు వాటి జాయింట్స్ వద్ద రాసుకుపోయిన గాయాలు, నుదురు ఎడమవైపు భాగంలో లోతుగా గాయం ఏర్పడింది. తల వెనుకవైపు ఎముక విరిగి ఉంది. ఛాతి, పొత్తికడుపు మధ్యభాగంలో ఎర్రగా కందిపోయిన గాయాలున్నాయి. రక్తస్రావం, షాక్ వల్ల గుండె, శ్వాస వ్యవస్థల వైఫల్యంతో మరణం సంభవించింది. వాటికి పొత్తికడుపు, మెదడులో గాయాలు తోడయ్యాయి అని వైద్యులు నివేదికలో చివరిగా ఒక అంచనాకొచ్చారు. ఇదంతా పక్కా ప్రణాళిక ప్రకారం జరిగిన ఘటన కావడానికి ఆస్కారం ఎక్కువ. ఆ గాయాలు ట్రక్కు ఢీకొనడం వల్లజరిగినవిగా కనిపించడం లేదని పేర్కొన్నారు. అలాగే ఘటనా స్థలం దృశ్యాలను బట్టి ఆమె కారు ఎయిర్‌బ్యాగ్స్ తెరుచుకుని ఉన్నాయి. అలాంటి పరిస్థితుల్లో ఛాతి, పొత్తికడుపు వద్ద గాయాల తీవ్రత తక్కువగా ఉంటుందని తెలిపారు. లేడీసంగం, దబాంగ్ కాప్‌గా పేరు తెచ్చుకున్న మహిళా ఎస్సై జున్మణి రాభా తెల్లవారుఝామున కారు ప్రమాదంలో మృతి చెందారు. ఆమె ప్రయాణిసునతన్న ప్రైవేట్ కారును నగావ్ జిల్లా పరిధి జఖలాబంధా పోలీస్‌స్టేషన్ పరిధిలో ఓ కంటైనర్ ట్రక్కు ఢీకొన్నట్లు అధికారులు తెలిపారు. ఈ ప్రమాదానికి కొన్ని గంటల ముందే జున్మణిపై దోపిడీ కేసు నమోదు కావడం గమనార్హం. ప్రమాదం జరిగిన సమయంలో ఆమె ఎటువంటి సెక్యూరిటీ, యూనిఫాం లేకుండా ప్రేవేట్ కారులో ఒంటరిగా ఎందుకు వెళుతున్నారనేది తెలియాల్సి ఉంది. ఇదిలా ఉంటే ఈ రోడ్డు ప్రమాదం వెనుక ఒక నకిలీ బంగారం సిండికేట్ హస్తం ఉందని, ఆ సిండికేట్ వ్యక్తుల్ని రక్షించేందుకు పోలీసు విభాగానికి చెందిన కొందరు అధికారులు ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. అందుకే ఈ కేసుకు సంబంధించిన సాక్ష్యాలను మాయం చేసే యత్నంలో ఉన్నట్లు ఆరోపణలు వస్తున్నాయని కొన్ని మీడియా కథనాలు పేర్కొన్నాయి.

# బిజెపికి కర్ణాటక ఓటమి భయంతోనే మాపై కేసులు!

## బీహార్ డిప్యూటి సిఎం తేజస్వియాదవ్

**పాట్నా, మే 19:** కర్ణాటకలో ఓటమి తర్వాత వచ్చే ఏడాది బీహార్‌లో కూడా అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయని, అందువల్లనే తమను బిజెపి కేంద్ర ప్రభుత్వం టార్గెట్‌చేస్తోందని ఆర్జెడి అధ్యక్షుడు, డిప్యూటి సిఎం తేజస్వియాదవ్ పేర్కొన్నారు. తన తల్లిరబ్రీదేవిని ఐదు గంటలపాటు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు ప్రశ్నించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేవలం రాజకీయ లబ్దికోసమే మమ్మల్ని టార్గెట్‌చేసారని కర్ణాటక ఓటమి తర్వాత ఇపుడు బీహార్‌లో భయపడుతున్నారని బిజెపిపై తేజస్వి పరోక్ష విమర్శలుచేసారు. భవిష్యత్తులోకూడా తనను కేసుల్లో ఇరికించే అవకాశం ఉందన్నారు. కానే అవేమీ తాను లక్ష్యపెట్టనని తాను చిత్తశుద్ధితో ఉన్నానని, ఎలాంటి విషయంలో కూడా భయపడనని అన్నారు. ల్యాండ్‌ఫర్ జాబ్ కుంభకోణంలో మనీలాండరింగ్ అభియోగాలు నమోదుచేయడంతో ఇడి ఎదుట రబ్రీదేవి హాజరయ్యారు. ఇడి అధికారులు ఆమెను సుమారు ఐదు గంటలకుపైగా విచారణచేసారు. ఆర్జెడి అధినేత లాల్లూప్రసాద్ యాదవ్ సతీమణి, మాజీ సిఎం రబ్రీదేవినుంచి వారు వాంగ్మూలం నమోదుచేసారు. రబ్రీదేవి పిల్లలు బీహార్ డిప్యూటిసిఎం తేజస్వియాదవ్, కుమార్తెలు మీసాభారతి, చందా యాదవ్, రాగిణి యాదవ్‌లను కూడా ఇడి అధికారులు ప్రశ్నించారు. అంతేకాకుండా ఏజెన్సీ కోటిరూపాయల లెక్కలుతేలని సొమ్మునుకూడా స్వాధీనంచేసుకున్నారు. అలాగే సోదాల్లో 600 కోట్ల విలువైనపత్రాలనుకూడా సాధించినట్లు తేలింది. లాలూయాదవ్ రైల్వే మంత్రిగా ఉన్న కాలంలో 2000వ సంవత్సరంలో ఈ కుంభకోణం జరిగిందని సిబిఐ, ఇడి అధికారులు చెపుతున్నారు. సిబిఐ ఎఫ్ఐఆర్ ఆధారంగా ఇడి అధికారులు కూడామనీలాండరింగ్ ఆరోపణలపై కేసులునమోదుచేసారు. 2004నుంచి 2009 మధ్యకాలంలో అనేకమందిని జూనియర్‌స్థాయిల్లోనియమించారని, భారతీయ రైల్వేల్లో వివిధజోన్లలో వీరి నియామకాలు జరిగాయని, అందుకుప్రతిగా వారంతా కూడా యాదవ్‌కుటుంబసభ్యులకు భూములు రాసిచ్చారని సిబిఐ, ఇడి అభియోగాలున్నాయి. ఉద్యోగాలన్నింటినీ ముంబయి, జబల్‌పూర్, కోల్‌కత్తా, జైపూర్, హాజీపూర్ జోన్లలోనే నియమించినట్లు తేలింది. క్విడ్‌ప్రోకో కింద అభ్యర్థులు నేరుగా లేదా వారి కుటుంబసభ్యులపేరిట భూములు విక్రయించినట్లు రికార్డులు రూపొందించారని, అందులోనూ అత్యధిక డిస్కౌండ్ రేట్లకే భూములు అప్పగించినట్లు సిబిఐ గుర్తించింది. అప్పటి మార్కెట్‌ధరల్లో కేవలం నాలుగు,ఐదోవంతు ధరలకు మాత్రమే వీరికి అమ్మినట్లు రికార్డులుచూపించారని సిబిఐ అభియోగపత్రాలునమోదుచేసింది. తేజస్వియాదవ్ వీటన్నింటినీ ఖండించారు. తన తండ్రికి ఉద్యోగ నియామకాలపరంగా ఎలాంటి అధికారాలు లేవని, అందులోనూ ఎలాంటి అనుచిత లబ్దిని ఆశించి ఇచ్చే నియామకాలకు ఆయనకు ఎలాంటి అధికారాల్లేవన్నారు.



## ఒక్కరోజులో కరోనా కేసులు 864, మృతులు ముగ్గురు

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,49,84,923

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే19:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 864 కేసులు నమోదయ్యాయి. మృతి ముగ్గురు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,84,923 కి చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,44,013 మంది కోలుకోగా 9092 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందు తున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,818చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.80 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,68, 656కి చేరగా,80, 19,550మంది వరకు కోలుకున్నారు.

# సుప్రీం న్యాయమూర్తిగా విశ్వనాథన్ బాధ్యతల స్వీకారం

**న్యూఢిల్లీ, మే 19:** సీనియర్ న్యాయవాది కల్పతి వెంకటరామన్ విశ్వనాథన్ సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా శుక్రవారం పదవీబాధ్యతలు స్వీకరించారు. ఈ స్థాయిని చేరుకోడానికి ఆయన జీవితంలో ఎన్నో ఒడిదొడుకులు ఎదుర్కొన్నారు. విశ్వనాథన్ సుప్రీం కోర్టు చీఫ్‌జస్టిస్ అయ్యే అవకాశం కూడా ఉంది. జస్టిస్ జెబి పార్దీవాలా 2030 ఆగస్టు 11వ తేదీ పదవీవిరమణ చేస్తారు. ఆ తర్వాత ఆయన స్థానంలో విశ్వనాథన్ 2031 మే 25వ తేదీవరకూ కొనసాగుతారు. 1988 లోనే తమిళనాడునుంచి ఢిల్లీకి వచ్చి సుప్రీంకోర్టు న్యాయవాదిగా ప్రాక్టీసుచేసారు. దక్షిణఢిల్లీలోని ఆర్‌కెపురంలో ఒకగదిని అద్దెకు తీసుకుని అక్కడినుంచే సుప్రీంకు వెళ్లేవారు. తమిళనాడునుంచి న్యాయవాదుల బార్‌అసోసియేషన్‌నుంచి సుప్రీం న్యాయమూర్తిగా వెళుతున్న వారిలో వరుసగా నాలుగో వ్యక్తి అని చెప్పవచ్చు.



ఎస్ఎంసిక్రి, యుయులలిత్; పిఎస్ నరసింహల తర్వాత ఇపుడువిశ్వనాథన్ నాలుగో న్యాయమూర్తిగా వచ్చారు. 57 ఏళ్ల విశ్వనాథన్ తమిళనాడులోని పొల్లాచ్చి పట్టణానికి చెందిన వారు. కోయంబత్తూరు న్యాయకళాశాలలో ఆయన ఐదేళ్ల లాకోర్సు చదివారు. ఆయన తండ్రి కోయంబత్తూరులోనే పబ్లిక్‌ప్రాసిక్యూటర్‌గా పనిచేసారు. సీనియర్ న్యాయవాది కెకెవేణుగోపాల్‌వద్ద 1990 నుంచి 95 వరకూ జూనియర్‌గా పని చేసారు.

# ఎన్టీఆర్ జీవితం ప్రజా రాజకీయ రంగాల్లో ఎంతో ఘనం

- వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి
- వైభవోపేతంగా సినీదిగ్గజాలు ఎన్టీఆర్-కృష్ణ-దాసరి జయంత్యుత్సవాలు

**హైదరాబాద్ (రవీంద్రభారతి), మే 19, ప్రభాతవార్త :** డా. నందమూరి తారక రామారావు జీవితం ప్రజా, రాజకీయరంగాల్లో చాలా విశేషం, ప్రత్యేకమైనదని, రాజకీయ ప్రాతిపదిక ఏదీలేకుండా స్వీయశక్తి, ప్రజాభిమానం, స్పందనలతో రాజకీయరంగంలో తరంగంలా విచ్చేసి దేశంలో వేళ్లూనుకున్న రాజకీయ వ్యవస్థ, కాంగ్రెస్ పార్టీని కూకటివేర్లతో పెరికివేసి, ఏపి శాసనసభకు మొదటిసారి పోటీలోనే విజయదుంధుభి మ్రోగించి దేశంలో ఒక ప్రాంతీయపార్టీ కూడా జాతీయపార్టీకి ఎదురొడ్డి విజయం సాధిస్తుందని ఎలుగెత్తిచాటిన మహోన్నతుడు రాజకీయవేత్త ఎన్టీరామారావు అని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి కొనియాడారు. సాంఘిక, రాజకీయ జీవనంలో ఏపి ముఖ్యమంత్రిగా ఎంతోమందిని ప్రభావితం చేశారని, రాజకీయానికి నూతన నిర్వచనాన్ని అందించి ఆపాదించి చేకూర్చారన్నారు. రాజకీయాల్లో విద్యావంతుల్ని ప్రోత్సహించి ఎమ్మెల్యే, ఎంపిలుగా, కేంద్ర రాష్ట్ర మంత్రులుగా అవకాశమిచ్చి ఎదుగుదలకు దోహదపడ్డారని గుర్తుచేశారు. తెలుగు చిత్రసీమలో అగ్రగణ్య మహోన్నత నటుడు, ఎంతోమంది ఆరాదించే గొప్ప రాజకీయ నాయకుడు డా. నందమూరి తారక రామారావు పేరుమీదుగా ఏర్పాటు చేసిన అవార్డును ఆయన వీరాభిమాని, తెలంగాణ తొలి శాసనసభ సభాపతి, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారికి ఎంతో సబబుగా ఉందని నిర్వాహ కులను అభినందిస్తూ అవార్డు స్వీకర్త మధు సూదనా చారికి నిరంజన్ రెడ్డి శుభాకాంక్షలను తెలి పారు. తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతికశాఖ, శృతిలయ ఆర్ట్స్ అకాడమీ, సీల్‌వెల్ కార్పొరేషన్, ఆర్.ఆర్.ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో రవీంద్రభారతి ప్రధాన మందిరంలో ఎన్టీఆర్-కృష్ణ-దాసరి జయంతి వేడుకలు, సీల్‌వెల్ సుస్వరాలు-36 శీర్షికన నవరస గాయని, శృతిలయ వ్యవస్థాపక కార్యదర్శి ఆమని నేతృత్వంలో పలువురు వర్ధమాన గాయకులచే వీరు నటించిన, దర్శకత్వం వహించిన అద్భుత చలనచిత్రాల్లోని ఆణిముత్యాల్లాంటి పాటలతో ఎన్‌టిఆర్-కృష్ణ-దాసరి సినీగీతాంజలి కార్యక్రమాలు సీల్‌వెల్ సీఈఓ బండారు సుబ్బారావు సభాధ్యక్షతన జరుగగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి విశిష్ట అతిథులు దామోదర్‌గుప్తా, బి.భీమ్‌రెడ్డి, సీనియర్ సంపాదకుడు డా. మహ్మద్‌రఫీ, కుసుమ భోగరాజు, టి.రామకృష్ణ, ఎం.శివకుమార్, ఆమని, దైవజ్ఞశర్మ తదితరులతో కలిసి ఎమ్మెల్సీ ఎస్.మధుసూదనాచారిని ఘనంగా సత్కరించి విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు డా. నందమూరి తారక రామారావు స్ఫూర్తి అవార్డు, హీరో సుమన్‌కు కృష్ణ అవార్డు, బొమ్మకు మురళికి దాసరి నారాయణరావు యువదర్శక అవార్డులతోపాటు ఎన్టీఆర్ సేవాపురస్కారాలను ఎలమంచిలి జగదీష్, తాటికొండ పట్టాభి, ఎన్టీఆర్ శ్రమశక్తి పురస్కారం సర్పంచ్ జి.శ్రీనివాస్‌గౌడ్‌లకు ప్రదానం చేసి ఎంతగానో అభినందించారు. ముందుగా స్వాగతోపన్యాసంలో బండారు సుబ్బారావు కార్యక్రమ నేపథ్యాన్ని సవివరంగా తెలియజేశారు. సభకుముందు సభానంతరం సీల్‌వెల్ సుస్వరాలు-36 శీర్షికన నవరస గాయని, శృతిలయ వ్యవస్థాపక కార్యదర్శి ఆమని నేతృత్వంలో పలువురు వర్ధమాన గాయకులచే వీరు నటించిన, దర్శకత్వం వహించిన అద్భుత చలనచిత్రాల్లోని ఆణిముత్యాల్లాంటి పాటలతో ఎన్‌టిఆర్-కృష్ణ-దాసరి సినీగీతాంజలి అధికసంఖ్యలో విచ్చేసిన చలనచిత్ర, సినీసంగీత ప్రియులు, ఎన్టీఆర్, కృష్ణ, దాసరిల అభిమానులు, ఔత్సాహిక ప్రేక్షకులను ఎంతగానో అలరించి వీనులవిందు చేశాయి.

## నేడు ఇసెట్ పరీక్ష

### 23,263 మంది దరఖాస్తు

**హైదరాబాద్, మే 19,ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఇంజినీరింగ్ కోర్సుల్లో ద్వితీయ సంవత్సరంలో ప్రవేశాల కోసం నిర్వహించే ఇసెట్-2023 పరీక్షను నేడు (శనివారం) నిర్వహించనున్నారు. పాలిటెక్నిక్‌లో ఇంజినీరింగ్ డిప్లమాను పూర్తి చేసిన వారు.. నేరుగా ద్వితీయ సంవత్సరం ఇంజినీరింగ్ కోర్సులో చేరడం కోసం ఇసెట్ పరీక్షను నిర్వహించనున్న సంగతి తెలిసిందే. పరీక్షకు రాష్ట్రవ్యాప్తంగా 23,263 మంది దరఖాస్తు చేసుకున్నారని ఇసెట్-2023 అధికారులు తెలిపారు. ఇసెట్-2023 పరీక్ష కోసం రెండు తెలుగు రాష్ట్రాల్లో 91 కేంద్రాలను ఏర్పాటు చేశారు. హైదరాబాద్ రీజియన్‌లో 40, తెలంగాణ జిల్లాల్లో 44, ఆంధ్రప్రదేశ్‌లో 7 కేంద్రాలను ఏర్పాటు చేశారు. పరీక్ష కేంద్రంలోనికి గంటన్నర ముందు నుంచే అనుమతించనున్నట్టు అధికారులు స్పష్టం చేశారు. పరీక్షకు నిమిషం ఆలస్యం అయినా అనుమతించబోమని తెలిపారు. విద్యార్థులు త్వరగా పరీక్ష కేంద్రాలకు రావాలని సూచించారు.

## జర్నలిస్టులకు ఇచ్చిన హామీని ప్రభుత్వం అమలుచేయాలి

### వారికి ఇళ్ల స్థలాలు కేటాయించాలి

### సర్కారుకు ఎఐఎస్‌ఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ విజ్ఞప్తి

**హైదరాబాద్, మే 19,ప్రభాతవార్త:** రాష్ట్రంలో జర్నలిస్టులకు ఇచ్చిన హామీలను అమలుచేయాలని అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎఐఎస్‌ఎఫ్) తెలంగాణ రాష్ట్ర కౌన్సిల్ డిమాండ్ చేసింది. 2014 ఎన్నికల హామీ అయిన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు విషయం ఇప్పటివరకు కెసిఆర్ ప్రభుత్వం అమలు చేయలేదని సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మణికంఠరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ విమర్శించారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా సమయపాలన లేకుండా సమాజ శ్రేయస్సు కోసం కృషి చేస్తూ.. ప్రజాసమస్యలను వెలికితీస్తున్న జర్నలిస్టుల పట్ల ప్రభుత్వం చిన్నచూపు చూడటం తగదన్నారు. రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో ఇళ్ల స్థలాలు ఇస్తామంటూ ప్రజాప్రతినిధులు మాటలు, ప్రకటనలకే పరిమితం అయ్యారు తప్ప అమలు చేయడంలో విఫలం అయ్యారని విమర్శించారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో జర్నలిస్టులు కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. జర్నలిస్టుల సంక్షేమ నిధి, అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, ఇళ్లు నిర్మించి ఇవ్వాలని, అందరికీ హెల్త్‌కార్డులు, అందరికీ అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వడంలో జాప్యం తగదన్నారు. జర్నలిస్టులకు ప్రభుత్వం నుంచి వచ్చే అన్ని సంక్షేమ పథకాలను అందించాలని.. హైదరాబాద్‌లో జర్నలిస్టు భవన్‌ని నిర్మించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## భర్త వేధింపులకు నవవధువు బలి



నిషిత (ఫైల్)

**హైదరాబాద్ (పేట్‌బషీరాబాద్), మే 19, ప్రభాతవార్త:** భర్త వేధింపులు భరించలేక నవవధువు ఆత్మహత్య చేసుకున్న సంఘటన పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బాపునగర్‌కు చెందిన నర్సింహారెడ్డి కుమార్తె నిషిత(24) వివాహం ఇటీవలె వీర్లపల్లి శ్రీరాంరెడ్డి కుమారుడు సంతోష్‌రెడ్డితో వైభవంగా జరిగింది. వివాహ సమయంలో సంతోష్‌రెడ్డికి కట్నంగా ఇస్తానన్న 550 గజాల స్థలం వెంటనే తన పేరుమీద రిజిష్టర్ చేయాలని భార్య నిషిత, మామ నర్సింహారెడ్డిని ఒత్తిడి చేశాడు. అయితే సంతోష్‌రెడ్డి మామ వారంరోజుల తరువాత రిజిష్టర్ చేస్తానని చెప్పినా వినకుండా భార్య నిషిత సెల్‌ఫోన్‌ను బలవంతంగా తీసుకొని ఫోన్ కాంటాక్ట్‌లో ఉన్న అబ్బాయిల నెంబర్లు, వాట్సాప్ ఛాటింగ్‌లను చూపించి వారితో నిషితకు అక్రమంగా సంబంధం అంటగట్టి నిత్యం వేధించేవాడు. ఈ క్రమంలో సంతోష్‌రెడ్డి తన భార్యను తీసుకొని ఈ నెల 18న మామ నర్సింహారెడ్డి ఇంటికివెళ్లి అక్కడే నిషితపై దుర్భాషలాడుతూ చేయిచేసుకొని భార్య ఫోన్‌ను తీసుకొని వెళ్లిపోయాడు. ఈ విషయంపై నర్సింహారెడ్డి పెద్దమనుషులతో మాట్లాడుతుండగా రాత్రి 10గంటల సమయంలో సంతోష్‌రెడ్డి ఫోన్‌చేసి నిషితతో గొడవ పెట్టుకోగా మనస్తాపం చెంది గ్రౌండ్‌ఫ్లోర్‌లో చీరతో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. మృతురాలి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

## ఎన్టీఆర్ శత జయంతి వేడుకలకు సర్వం సిద్ధం

**హైదరాబాద్ (మూసాపేట), మే 19, ప్రభాతవార్త:** నందమూరి తారక రామారావు శత జయంతి వేడుకలకు సర్వం సిద్ధమైంది. నేడు సాయంత్రం 5గంటలకు కూకట్‌పల్లిలోని కైతలాపూర్ గ్రౌండ్‌లో ఈ సభను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు టీడీ జనార్ధన్ వెల్లడించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా నందమూరి కుటుంబ సభ్యులతో పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, సినీ రాజకీయ ప్రముఖులు హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగువారి ఖ్యాతిని ప్రపంచానికి చాటిన నందమూరి తారక రామారావుకి భారతరత్న ప్రకటించాలని ప్రధాని మోదీని విజ్ఞప్తి చేశారు. నేడు సాయంత్రం జరగబోయే సభలో ఎన్టీఆర్ జీవిత చరిత్రతో కూడిన పుస్తక ఆవిష్కరణతో పాటు ఆప్ వెబ్ సైట్‌ను కూడా ప్రారంభిస్తున్నట్లు నిర్వాహకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్, సినీ నటుడు మురళీమోహన్, నందమూరి రామకృష్ణతోపాటు పలువురు పాల్గొన్నారు.

## బిసిలంతా కాంగ్రెస్ పార్టీని నమ్మాలి

### కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు

**హైదరాబాద్, మే 19, ప్రభాతవార్త:** బిఆర్ఎస్, బిజెపిలు ఎన్నడూ లేని విధంగా బిసి నినాదాన్ని ఎత్తుకున్నారని కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు మండిపడ్డారు. శుక్రవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సీనియర్ నేతు రాములు నాయక్, సంగిశెట్టి జగదీష్,నగేష్ ముదిరాజ్, చరణ్‌కౌశిక్, రోహిన్‌రెడ్డి, మానవతారాయ్‌లతో కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా విహెచ్ మాట్లాడుతూ నిరుద్యోగులను, బిసిలను బిజెపి మోసం చేసిందన్నారు. బిసిలు కాంగ్రెస్ పార్టీని నమ్మాలన్నారు. కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే పనిచేసి తీరుతుందన్నారు. బిసిలంతా ఏకమైన కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వాన్నారు. రాహుల్‌గాంధీ భారత్ జోడోన యాత్ర తరువాత బిసి జనాభా ప్రకారం రిజర్వేషన్లు ఇవ్వాలని లేఖ రాశారన్నారు.

# 29న ఎంసెట్ ఫలితాలు

### విద్యార్థుల నుంచి 2,374 అభ్యంతరాలు

### అగ్రికల్చర్, ఫార్మసీలో 674.. ఇంజినీరింగ్‌లో 1700

### అభ్యంతరాలపై సబ్జెక్ట్ నిపుణుల కమిటీ

**హైదరాబాద్, మే 19, ప్రభాతవార్త:** తెలంగాణతోపాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనూ ఈ నెల 10 నుంచి 14 వరకు నిర్వహించిన ఎంసెట్-2023 పరీక్షలు ప్రశాంతంగా జరుగగా.. వాటికి సంబంధించిన ఫలితాలను ఈ నెల 29న విడుదల చేయడానికి పరీక్షను నిర్వహించిన జేఎన్‌టీయూ అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఒకవేళ 29న వీలు కాకపోతే 30న జేఎన్‌టీయూలోనే ఫలితాలను విడుదల చేయనున్నట్టు సమాచారం. ఎంసెట్-2023కి సంబంధించి విద్యార్థుల నుంచి మొత్తం 2374 అభ్యంతరాలు వచ్చినట్టు అధికారులు తెలిపారు. అయితే వాటిలో సరైన ఆధారాలతో ఉన్న అభ్యంతరాలు కేవలం 20 శాతం మాత్రమే ఉన్నట్టు అధికారులు చెబుతున్నారు. మిగిలినవి కేవలం అభ్యంతరాలను చెప్పాలి కాబట్టి చెప్పినట్టుగా ఉన్నాయని అధికారులు చెబుతున్నారు. ఈ నెల 10, 11 తేదిల్లో అగ్రికల్చర్, ఫార్మసీ పరీక్షలు జరగగా.. వాటికి సంబంధించిన ప్రాథమిక కీని 14న విడుదల చేశారు. ప్రాథమిక కీ పై 674 అభ్యంతరాలు వచ్చాయి. ఈ నెల 12 నుంచి 14 వరకు నిర్వహించిన ఇంజనీరింగ్ పరీక్షలకు సంబంధించిన ప్రాథమిక కీని 15న విడుదల చేశారు. ఇందుకు సంబంధించి 1700 అభ్యంతరాలు వచ్చాయి. అగ్రికల్చర్, ఫార్మసీ పరీక్షలతోపాటు.. ఇటు ఇంజనీరింగ్ పరీక్షలకు వచ్చిన అభ్యంతరాలను పరిశీలించడానికి ఎంసెట్-2023 అధికారులు సబ్జెక్టు ఎక్స్‌ఫర్ట్ కమిటీని నియమించారు. కమిటీ నివేదిక ఆధారంగా ఫైనల్ కీని ఫలితాలను విడుదల చేయనున్నారు. అందులో భాగంగా ఎంసెట్-2023 ఫలితాలను ఈ నెల 29న గానీ లేదా 30న గానీ విడుదల చేయడానికి అధికారులు ప్రణాళికలను సిద్ధం చేసినట్టు తెలిసింది.

## పర్యాటకరంగాన్ని 'టూరిజం డెస్టినేషన్'గా మారుస్తాం

- పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ గెల్లు శ్రీనివాస్‌యాదవ్



ప్రసంగిస్తున్న రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ గెల్లు శ్రీనివాస్‌యాదవ్

**హైదరాబాద్, మే 19, ప్రభాతవార్త:** తెలంగాణ పర్యాటకరంగాన్ని ప్రపంచ స్థాయిలో నిలిచేలా ప్రణాళికలు రచించాలని తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ గెల్లు శ్రీనివాస్‌యాదవ్ సంబంధిత అధికారులకు సూచించారు. శుక్రవారం సంస్థ ప్రధాన కార్యాలయంలో పర్యాటక అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ మనోహర్‌రావు, డిప్యూటీ డీజీఎం డి.నేత్ర, మార్కెటింగ్ మేనేజింగ్ కె.అంజిరెడ్డి తదితర అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా గెల్లు శ్రీనివాస్‌యాదవ్ మాట్లాడుతూ సిఎం కెసిఆర్, పర్యాటక శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ ఆద్వర్యంలో తెలంగాణ పర్యాటకరంగం అందరికి ఆకట్టుకుంటూ దేశంలో మొదటి స్థానంలో నిలిచిందని, నియోజకవర్గం, జిల్లా, స్థానిక స్థాయిల్లో పర్యాటకరంగంపై అకాడమిక్ సంవత్సరం విద్యార్థులను సమన్వయం చేస్తూ అందరికీ ఈ రంగంపై అవగాహన కల్పించాలని ఆదేశించారు. సిఎం కెసిఆర్ ఈరంగం అభివృద్ధికి అన్నివిధాలుగా అండగా ఉన్నారని, పర్యాటక రంగం అభివృద్ధికి అవసరమైన నిధులు పట్ల సానుకూలంగా ఉన్నారని అన్నారు. రానున్న రోజుల్లో తెలంగాణ పర్యాటకరంగాన్ని 'టూరిజం డెస్టినేషన్'గా మార్చేదిశగా ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో సూపరింటెండెంట్ ఇంజనీర్ జి.సరిత, ప్రాజెక్ట్స జనరల్ మేనేజర్ ఉపేందర్‌రెడ్డి, పిఆర్వో మధురరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కుల వృత్తులకు లక్ష రుణం ఎన్నికల స్టంట్

### 5.77 లక్షల పెండింగ్ దరఖాస్తులకు రుణాలు ఇవ్వండి

### బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపి ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్, మే 19,ప్రభాతవార్త:** ఎన్నికలు దగ్గర పడుతుండటంతో సిఎం కెసిఆర్ తన హామీలతో బిసిలను మభ్యపెడుతున్నాడని రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య విమర్శించారు. కేబినేట్ మీటింగ్‌లో బిసికులవృత్తులు చేసే వారికి లక్షల రూపాయలు రుణాలు ఇస్తామని ప్రకటించారని ..ఇది కేవలం ఎన్నికల స్టంట్ అని ఎద్దేవా చేశారు. గత ఎన్నికల సమయంలో ఇదే తరహాలో రుణాలు ఇస్తామని ..5లక్షల 77వేలమంది నుంచి అప్లికేషన్లు తీసుకుని పెండింగ్‌లో పెట్టారని మండిపడ్డారు. ఈమేరు శుక్రవారం కాచిగూడలో బిసిసంక్షేమసంఘం జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జసత్యం, రాష్ట్ర కన్వీనర్ లాల్‌కృష్ణల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశానికి కృష్ణయ్య ముఖ్యఅతిధిగా హాజరై ప్రసంగించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బిసి బంధు కోసం తాము పోరాటాలు చేస్తే త్వరలోనే బిసిబంధు అమలు చేస్తామని హామీ ఇచ్చిన సిఎం ఇప్పటి వరకు దాన్ని నెరవేర్చలేదన్నారు. ప్రభుత్వానికిచిత్తశుద్ధి ఉంటే వెంటనే బిసిబంధు ప్రకటించి ప్రతికుటుంనికి 10లక్షల మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర అభివృద్ధిలో ఎక్కువ పన్నులు కడుతున్న బిసిలను పాలకులు బిచ్చగాళ్లగా చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సిఎం కెసిఆర్ బిసివ్యతిరేక విధానాన్ని అవలంభిస్తున్నారని ..తనవైఖరి మార్చుకోవాలని లేకుంటే రానున్న ఎన్నికల్లో బిసిలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు ఎర్ర సత్యనా రాయణ, సి.రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

### రేపు తిరుపతిలో బిసి ఉద్యోగుల మహాసభ : ఎంపి ఆర్.కృష్ణయ్య

దేశవ్యాప్తంగా ఉన్న బిసి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలని ఎంపి. ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఈమేరకు శుక్రవారం విద్యానగర్‌లో జాతీయ కన్వీనర్ గుజ్జకృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగించారు. ఈసందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ బిసి రిజర్వేషన్లపై ఉన్న క్రిమిలేయర్‌ను తొలగించాలని డిమాండ్ చేస్తూ బిసి ఉద్యోగుల రాష్ట్ర మహాసభలను మే 21న తిరుపతిలోని ఎస్వీ యూనివర్సిటీలోని సెనేట్ హాల్‌లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బిసి ఉద్యోగులకు పెద్దఎత్తున హాజరుకావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు డా.ఎన్ శ్రీనివాస్, నీలం వెంకటేష్, భూపేష్‌సాగర్, సుధాకర్, వేముల రామకృష్ణ, అంగిరేకుల వరప్రసాద్, రామరాజు,బెల్లంకొండ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## నిస్తేజంగా ఉంటే ఏర్పడేది ఫాసిజమే

- లోకసభ పూర్వ సెక్రటరీ జనరల్ పిడిటి.చారి
- సుందరయ్య విజ్ఞానకేంద్రంలో పుచ్చలపల్లి సుందరయ్య స్మారకోపన్యాసం



ప్రసంగిస్తున్న లోకసభ పూర్వ సెక్రటరీజనరల్ పిడిటి.చారి

**హైదరాబాద్ (చిక్కడపల్లి), మే 19, ప్రభాతవార్త:** నేటి పాలకులకు చరిత్ర అంటే గౌరవం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. భారత కమ్యునిస్ట్ ఉద్యమ నిర్మాత పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి సందర్భంగా 38వ స్మారకోపన్యాసాన్ని శుక్రవారం రాత్రి బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో ఎస్‌వికె ట్రస్ట్ చైర్మన్ బి.వి.రాఘవులు అధ్యక్షతన జరిగింది. 'భారత పార్లమెంటరీ ప్రజాస్వామ్యం-సవాళ్ళు, రాజ్యాంగ విలువలు' అనే అంశంపై పీడీటీ చారి ప్రసంగించారు. విలువ అంతకన్నా లేదని, తమవాదనలు నెగ్గించుకోవడానికి వీలుగా తప్పుడు చరిత్రను సృష్టించడానికి వాస్తవాలను తలకిందులు చేయటానికి కూడా నేడు వారు సన్నదద్దులేనని అన్నారు. ప్రజాస్వామ్యం విలువ ఏమిటో ప్రజలకు అర్థమైతేనే ప్రజాస్వామ్యం అని, రాజ్యాంగ విలువలు కాపాడుకోవడానికి నడుంబిగ్గించాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ప్రస్తుతం మనచుట్టూ జరుగుతున్న అనేక పరిణామాలు స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను హరిస్తున్నా స్పందించలేని స్థితికి చేరుకున్నామని, నాగరికత ప్రస్థానంలో ఏ ఒక్క తరం నిస్తేజంగా మారినా ఫాసిస్టు రాజ్యాం ఏర్పడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇదే నేటి లౌకి ప్రజాతంత్ర గణతంత్ర భారతం ఎదుర్కొంటున్న అతి పెద్ద సవాలు అని అన్నారు. రానున్న కాలంలో పరిణామాలు ఏ మలుపు తీసుకుంటాయో ఇప్పుడే చెప్పలేని పరిస్థితి దాపురించిందన్నారు. భారత ప్రజాస్వామ్య ప్రస్థానంలో ఎప్పుడైతే శక్తివంతమైన నాయకుడు అధికారానికొస్తాడో ఆయా సందర్భాల్లో పార్లమెంట్ బలహీనపడుతూ రావడం దురదృష్టకరమైన సందర్భం అని, రానురాను భారత ప్రజాస్వామ్యం వ్యవస్థాగత ప్రజాస్వామ్యంగా మనుగడ సాగించడానికి బదులు నాయకత్వానికి కేంద్రంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. శక్తివంతమైన నాయకుడికి ఎక్కడాలేని ప్రాధాన్యత ఇవ్వడం అలవాటుగా మారిందని, వివిధ రాజకీయ పార్టీల అధినేతల ముందు సాష్టాంగ ప్రమాణం చేసే వేదికలుగా చట్టసభలు మారిపోయాయని, అధినేత అన్న పదం ప్రజాస్వామిక సంస్కృతిని వ్యక్తం చేసే పదం కాన్నప్పటికీ మన పార్లమెంటేరియన్‌లు తమ విధేయతను ప్రదర్శించుకోవడానికి అధినేతల అడుగులకు మడుగులొత్తటం ప్రారంభమైందని అన్నారు. భారత పార్లమెంట్ ఎదుర్కొంటున్న సవాళ్ళు ఏమిటన్న ప్రశ్న వేసుకుని విశ్లేషించే క్రమంలో భారత పార్లమెంట్ ఎదుర్కొంటున్న అతిపెద్ద సవాళ్ళ వర్తమాన రాజకీయాలేనని అని అన్నారు. భారత పార్లమెంటరీ వ్యవస్థలో 150కోట్ల భారతీయుల భవిష్యత్తును నిర్ణయించే బడ్జెట్‌ను కేవలం 15 నిమిషాల్లోనే ఆమోదం పొందడం కార్యనిర్వాహకవర్గపు బాధ్యతారాహిత్యానికి నిదర్శంగా చెప్పవచ్చని, ఇవి ఉదాహరణలు మాత్రమేనని అన్నారు. డాక్టర్ బిఆర్.అంబేడ్కర్ చెప్పినట్లుగానే భారతదేశ ప్రజాస్వామ్యం అసమానతలు, అణచివేతతో కూడిన సమాజాన్ని రుద్దటమేనని, రాజ్యాంగం మన దేశానికి పరిచయం చేసిన న్యాయం, సమానత్వం, సౌభ్రాతృత్వం, స్వేచ్ఛ సూత్రాలు భారతీయ చరిత్ర సాంప్రదాయాలకు తేలిని అంశాలుగా మిగిలిపోయాయని, కాని తెలిసిందల్లా దైవత్వం ఆపాదించబడిన సామాజిక అసమానతలేనని అన్నారు. కాని నేడున్న పరిస్థితులను చూస్తుంటే దేశంలో ప్రజాస్వామ్యం కార్యనిర్వాహకవర్గం చేతుల్లో బంధీ అయిందని మాత్రం చెప్పగలను అని, అదే సమయంలో నిబద్ధత కలిగిన నెహ్రూ లాంటి ప్రజాతంత్ర వాదులు శక్తివంతమైన కార్యనిర్వాహక వర్గాన్ని అదుపులో ఉంచగలిగారని, కానీ అదే కార్యనిర్వాహకవర్గం తర్వాతి కాలంలో అనూహ్యమైన స్థాయిలో ఎదగటంతో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని అన్నారు. మరోవైపు ప్రజాస్వామ్యానికి నాల్గవ స్తంభంగా ఉండాల్సిన మీడియా ప్రభు త్వాలకు బాకాగా మారేలా అనేక ఒత్తిళ్ళకు గురిచేస్తోందని, ఈ పరిణామాలన్నీ వెరసి 1975లో అత్యవసర పరిస్థితి రూపంలో ముందుకొచ్చిందని చెప్పవచ్చు న్నారు. రాజ్యాంగం దేశానికి ఓ ప్రజాస్వామిక సౌధాన్ని అందించిందని, కానీ ఆది నుండీ కార్యనిర్వాహకవర్గం రకరకాల రూపాల్లో పౌరస్వేచ్ఛ హరిస్తూనే ఉంద న్నారు. కార్యక్రమంలో ఎస్వీకె మేనేజింగ్ కమిటీ కార్యదర్శి ఎస్.వినయకుమార్, ప్రముఖ రాజకీయ విశ్లేషకులు తెలకపల్లి రవి, డిజి నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.



ఉద్యోగ కేంద్రాల్లో మహిళలపై వేధింపుల నివారణకు పోలీసు శాఖ సాహస్ పేరిట రూపొందించిన కార్యక్రమాన్ని ప్రారంభించిన హోంమంత్రి మహమూద్‌అలీ. చిత్రంలో డిజిపి అంజనీకుమార్, అదనపు డిజిపి శిఖా గోయల్ తదితరులు

### ఉద్యోగ కేంద్రాల్లో మహిళలపై వేధింపుల నివారణకు

## పోలీసు శాఖ వినూత్న ప్రక్రియ

### 'సాహస్'ను ప్రారంభించిన హోంమంత్రి మహమూద్‌అలీ

**హైదరాబాద్, మే 19, ప్రభాతవార్త:** రాష్ట్రంలో మహిళల భద్రతకు పోలీసు శాఖ మరో వినూత్న ప్రక్రియను చేబట్టింది. ఇప్పటికే షీ బృందాలతో పాటు భరోసా కేంద్రాలు సమర్థవంతం గా సేవలదింస్తుండగా తాజాగా ఉద్యోగ కేంద్రాల్లో పనిచేస్తున్న మహిళల భద్రత కోసం కొత్తగా సాహస్ పేరిట మరో కార్యాచరణను హోం మంత్రి మహమూద్ అలీ శుక్రవారం ప్రారంభించా రు. డిజిపి కార్యాలయంలో మహిళా భద్రతా విభాగం ఆధ్వర్యంలో జరిగిన ఓ కార్యక్రమంలో హోం మంత్రి దీనిని లాంఛనంగా ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగ కేంద్రాలలో మహిళలు ఎలాంటి ఇబ్బందులు పడకుండా వుండేందుకు సాహస్ ఉపయోగ పడుతుందని తెలిపారు. తెలంగాణలో శాంతి భద్రతలు భేషుగ్గా వున్నాయని, మారుమూల గ్రా మంలోని పోలీసు స్టేషన్లలో కూడా మహిళా పోలీసులు ధైర్యంగా పనిచేస్తుండడం గమనించాల్సిన అంశమని ఆయన అన్నారు.

ఇతర రాష్ట్రాల్లో ఎక్కడా లేనట్లుగా రాష్ట్రంలో సాహస్ ఏర్పాటవడం శుభ పరిణామని ఆయన తెలిపారు. రాష్ట్రంలో నేరాల నివారణకు పోలీసు లు అహర్నిషలు కృషి చేస్తున్నారని, ఇదే సమయంలో అనేక సమస్యలను మానవీయ కోణంలో పరిష్కరిస్తున్నారని ఆయన కొనియాడారు. డిజిపి అంజనీ కుమార్ మాట్లాడుతూ పోలీసు శాఖ లో అత్యధిక మహిళా పోలీసులు వున్న రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందని అన్నారు. సాహస్‌ను రూపొందించి, అమలు చేయడంతో మహిళా భద్రతా విభాగం మరో మైలు రాయిని అధిగమిం చిందని ఆయన తెలిపారు.

మహిళా భద్రతా విభాగం అదనపు డిజిపి శిఖా గోయల్ మాట్లాడు తూ రాష్ట్రం ఏర్పాటయ్యాక రూపుదిద్దుకున్న మహిళా భద్రతా విభాగం వల్ల రాష్ట్రంలోని మహిళలు, చిన్నారుల భద్రతకు ఒక భరోసా లభించిందని తెలిపారు. మహిళా భద్రతా విభాగం ఏర్పాటయ్యాక మహిళలపై అఘాయిత్యాలు తగ్గాయని ఆమె అన్నారు. ఈ క్రమంలోనే ఉద్యోగ కేంద్రాలలో మహిళలకు వేధింపులు లేకుండా చూసేందుకు సాహస్‌ను ప్రారంభించామని ఆమె వెల్లడించారు. ఈ క్రమంలోనే సాహస్ మైక్రోసైట్, సాహస్ సాతి, చాట్ బోట్, సాహస్ వాట్సాప:, నంబర్, ఫోరం, ఆన్‌లైన్ సపోర్ట్ సౌకర్యాలను ప్రారంభించామని ఆమె తెలిపారు. సాహస్ రూపకల్పనలో పోలీసు శాఖతో పాట పారిశ్రామిక సంస్థల సహకారం కూడా వుందని శిఖా గోయల్ కొనియాడారు.

సాహస్‌కు సంబంధించిన సమాచారం కోసం మహిళా భద్రతా విభాగం వెబ్‌సైట్‌ను లాగిన్ చేయాలని, వాట్సాప్ నంబర: 7331194540 నంబర్‌కు ఫోన్ చేయవచ్చని ఆమె తెలిపారు. దీంతోపాటు సాహస్‌మిత్రు.డబ్ల్యుఎస్‌డబ్ల్యు ఎట్‌ది రేట్ ఆఫ్ జి మెయిల్.కాంకు ఈ మెయిల్ చేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో గ్రే హౌండ్స్ అదనపు డిజి విజయ్ కుమార్, ఐజి రమేష్ రెడ్డి, 2020 మిస్ ఇండియా మానస, సిఐఐ ఛైర్మన్ శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు,

## రాష్ట్రంలో కరోనా తాజా కేసులు - 20

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 19:** రాష్ట్రంలో కరోనా పాజిటీవ్ కేసులు మెల్లిగా పెరుగుతున్నాయి. శుక్రవారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 20 పాజిటీవ్ కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది.ఇప్పటివరకు రాష్ట్రంలో 8,44,118పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు.రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది.ఒక్క రోజులో 4596మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,88,85,058 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు కరోనా నుంచి 8,39,892 మంది కోలుకోగా (99.50శాతం) శుక్రవారం 13మంది కోలుకున్నారు. మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 115కు చేరింది. శుక్రవారం జిహెచ్ఎంసి పరిధిలో 10 మందికి పాజిటీవ్‌గా నమోదు అయింది.

## మంచిర్యాలలో వివాహిత దారుణ హత్య

### మూడెకరాల భూమి కోసం కత్తులతో దాడిచేసి హతమార్చిన రెండో భర్త?



స్వప్న (ఫైల్)

**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త:** మంచిర్యాల జిల్లా కేంద్రంలో పట్టపగలు వివాహితను అత్యంత దారుణంగా హత్య చేశారు. ద్విచక్రవాహనంపై వచ్చిన దుండగులు కత్తులతో మహిళపై దాడిచేసి హెచ్చరిస్తూ వెళ్లిపోయారు. దీంతో స్థానికులు భయాందోళనలకు గురయ్యారు. హత్య ఘటనకు సంబంధించిన విడియోలు సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టడంతో ఈ ఘటన జిల్లాలో సంచలనం రేపింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. కోటిపల్లి మండలం వెంచపల్లికి చెందిన జనగామ స్వప్న(26) కొంతకాలంగా జిల్లా కేంద్రంలోని రాజీవ్‌నగర్‌లో భర్త జనగామ రవితో కలిసి నివాసం ఉంటున్నది. మృతురాలికి మూడు పెళ్లిళ్ల జరిగినట్లు సమాచారం. మొదటి భర్త విద్యుత్‌షాక్‌కు గురై ప్రాణాలు కోల్పోయాడు. దీంతో అదే గ్రామానికి చెందిన వేల్పుల మధుతో రెండో వివాహం జరిగింది. అతడు భార్యను పట్టించుకోకపోవడంతో కుటుంబంలో వివాదాలు తలెత్తాయి. దీంతో ఆమె రెండో భర్త మధు నుంచి విడాకులు తీసు కుంది. అనంతరం జనగామ రవి అనే వ్యక్తిని పెళ్లి చేసుకుని జిల్లాలోని రాజీవ్‌నగర్‌లో ఉంటున్నది.

### ఆస్తి కోసం హత్య చేసిన రెండో భర్త?

స్వప్న రెండో భర్త వేల్పుల మధుతో కలిసి ఉన్న సమయంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన దళితులకు మూడెకరాల భూమి పథకం ద్వారా భూమి పొందింది. విడాకుల అనంతరం ఈ భూమిపై వాటా కోసం మధు చాలాసార్లు గొడవ పెట్టుకున్నాడు. పెద్దల సమక్షంలో ఒప్పందం కుదుర్చుకున్నప్పటికీ గొడవ సద్దుమణగలేదు. ఈ క్రమంలో జిల్లా కేంద్రంలో పని నిమిత్తం మాజీ భర్త బంధువుల అమ్మాయి రాజమణి ఫోన్‌చేసి పిలువడంతో స్వప్న మంచిర్యాలకు వచ్చింది. స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదుట నుంచి రోడ్డుపై వెళుతున్న క్రమంలో ద్విచక్రవాహనంపై మాజీ భర్త, అతని సోదరుడు రాజేష్, తండ్రి వెంకటితో కలిసి కత్తులతో దాడి చేసినట్లు స్థానికులు చెబుతున్నారు. మూడెకరాల భూమి కోసం ఈ హత్య చేసి ఉంటారని మృతురాలి బంధువులు తెలిపారు. సంఘటన స్థలాన్ని పరిశీలించిన మంచిర్యాల పోలీసులు మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతురాలి భర్త జనగామ రవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## గిరిజనాభివృద్ధిపై జాతీయ కమిషన్ సమీక్ష

**హైదరాబాద్, మే 19, ప్రభాతవార్త :** తెలంగాణలో గిరిజనుల అభివృద్ధి, సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వ అమలు చేస్తున్న కార్యక్రమాలు, పథకాలు, అవి అమలు జరుగుతున్న తీరుతెన్నులపై గిరిజన జాతీయ కమిషన్ సమీక్షించింది. కమిషన్ ఛైర్పర్సన్ హరీష్ చౌహాన్ నేతృత్వంలో కమిషన్ కార్యదర్శి అలోక తివారీ, సభ్యులు అనంతనాయక్ హైదరాబాద్లో శుక్రవారం సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. రాష్ట్రంలో గిరిజనుల హక్కులు, అవి అమలు తీరును రాష్ట్ర చీఫ్ సెక్రెటరీ శాంతికుమారి తదితర అధికారులను అడిగి తెలుసుకున్నారు. గిరిజనుల ఆర్థికాభివృద్ధి పథకాలు, సఫాయిగ్రాస్ట్ తదితర అంశాలపై చర్చించారు. అలాగే ఐఎఫ్ఆర్, సిఎఫ్ఆర్, సిఎఫ్ఆర్ఆర్లకు సంబంధించిన వాటిపై వివరాలను సేకరించారు. గిరిజన భూముల సమస్య, రిజర్వేషన్లు, ధరణి పోర్టల్, ఎస్టీలకు భూముల కేటాయింపు తదితర వాటిని గుర్చి ప్రభుత్వం తీసుకున్న చర్యలను గుర్చి నివేదికలను కోరింది. అంతేకాకుండా గిరిజన ప్రాంతాల్లో వైద్య సౌకర్యాలు, డాక్టర్లు, సిబ్బంది కొరత, రోడ్లు, రవాణా, విద్యుత్ సౌకర్యాలు, మొబైల్ ఫోన్ కనెక్టివిటీలను సమీక్షించింది.

# కేన్సర్ బాధితుల పిల్లల కోసం ఆసుపత్రిలోనే పాఠశాల

## ఎంఎన్జె ఆసుపత్రిలో ప్రత్యేక పాఠశాల: సిఎం కెసిఆర్ ఆదేశాలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 19:** కేన్సర్ బాధితుల పిల్లల కోసం తెలంగాణ సిఎం కెసిఆర్ తీసుకున్న నిర్ణయంపై సర్వత్రా ప్రశంసలు వస్తున్నాయి. క్యాన్సర్ బాధితుల పిల్లలు చదువుకు దూరం కాకుండా,ప్రత్యేక పాఠశాల ఏర్పాటు చేయాలని సిఎం కెసిఆర్ సంకల్పించారు. క్యాన్సర్ చికిత్స సుదీర్ఘకాలం పాటు తీసుకోవాల్సి ఉంటుంది. క్యాన్సర్ బాధితులు ఎక్కువ రోజుల పాటు చికిత్స కోసం ఆసుపత్రులకు వెళ్లి వస్తుండాలి. కొన్నిసార్లు దంపతులు తమ పిల్లలతో కలిసి ఆసుపత్రిలోనే కొన్ని వారాల పాటు ఉండాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. దాంతో పిల్లల చదువు దెబ్బతింటోంది. ఈ విషయాన్ని గుర్తించిన సిఎం కెసిఆర్... హైదరాబాద్లోని ఎంఎన్జె క్యాన్సర్ ఆసుపత్రిలోనే పిల్లల కోసం ప్రత్యేక పాఠశాల ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. సిఎం కెసిఆర్ ఆలోచనకు తాము సహకారం అందిస్తామని ఎంఎన్జె ఆసుపత్రి యాజమాన్యం కూడా సంసిద్ధత వ్యక్తం చేసింది. దీనిపై వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్రావు స్పందించారు. అమ్మ,నాన్న క్యాన్సర్ చికిత్స కోసం ఆసుపత్రికి వెళితే, వారి వెంట వెళ్లే చిన్నారులు చదువుకు దూరం అవుతున్నారని వెల్లడించారు. దీనిపై మానవీయ కోణంలో ఆలోచించిన సిఎం కెసిఆర్... క్యాన్సర్ బాధితులకు చికిత్సతో పాటు వారి పిల్లల చదువు కోసం అక్కడే ప్రత్యేక పాఠశాల ఏర్పాటు చేయాలని ఆదేశించారని హరీశ్రావు వెల్లడించారు. ఎంఎన్జె ఆసుపత్రిలో త్వరలో అందుబాటులోకి రానున్న ఈ పాఠశాల వల్ల విద్యార్థుల చదువు నిరాటకంగా కొనసాగుతుందని తెలిపారు.



## దశాబ్ది ఉత్సవాల్లో వ్యవసాయాభివృద్ధిపై చాటి చెప్పాలి : మంత్రి నిరంజన్రెడ్డి

**హైదరాబాద్, మే 19, ప్రభాతవార్త :** తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా వ్యవసాయ రంగం అభివృద్ధిని గుర్చి ప్రజల్లో చాటి చెప్పాలని ఆ శాఖ మంత్రి ఎస్ నిరంజన్రెడ్డి అధికారులను సూచించారు. జూన్ 2 నుండి 21 రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమంలో పదేళ్ల వ్యవసాయ విజయాలను వివరిస్తూ రైతులు, ప్రజలకు అవి చేరేలా నిర్వహిస్తామన్నారు. హైదరాబాద్లోని సచివాలయంలో శుక్రవారం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ పదేళ్లలో తెలంగాణ వ్యవసాయ రంగ స్వరూపం మారిపోయిందన్నారు. దేశానికి వ్యవసాయంలో రాష్ట్రం దిక్సూచిలా నిలిచిందని చెప్పారు. రైతు బంధు, రైతు బీమా, ఉచిత 24 గంటల విద్యుత్ తదితర పథకాలు వారిలో ఆత్మవిశ్వాసాన్ని నిలిపాయన్నారు. రైతు బంధుక కింద ఇప్పటి వరకూ 65 వేల కోట్ల రూపాయలు, రైతు బీమా పరిహారాన్ని లక్ష మంది కుటుంబాలకు అందిచామని వివరించారు. వరి ఉత్పత్తిలో రాష్ట్రం నెంబర్ వన్గా నిలిచిందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ ప్రత్యేక కమిషనర్ హన్మంతు దితరులు పాల్గొన్నారు.

# కొండెక్కిన కోడి

## చికెన్ ధరలకు రెక్కలు

**హైదరాబాద్, మే 19, ప్రభాతవార్త :** వేసవి తీవ్రత కోళ్లపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ఉష్ణోగ్రతలు పెరగడంతో చికెన్, కోడిగుడ్ల ధరలు భగ్గుమంటున్నాయి. కోళ్ల ఉత్పత్తిలో తగ్గుదల పోటు చేసుకోవడంతో చికెన్ ధరలకు రెక్కలొచ్చాయి. కేవలం ఒక్క వారం రోజుల వ్యవధిలోనే చికెన్ కిలోకు 20 రూపాయల నుండి 50 రూపాయల వరకూ రేటు పెరిగింది. గత వారం స్కిన్లెస్ చికెన్ ధర కిలో 200 రూపాయలు ఉండగా, ఇప్పుడది 250 రూపాయలకు పెరిగింది. ఇక కోడి గుడ్లపై రూపాయి అదనంగా వసూలు చేస్తున్నారు. మరికొన్ని చోట్ల కిలో 270 రూపాయలకు పైబడి విక్రయిస్తున్నారు. వారం రోజుల నుండి ఎండల తీవ్రతతో కోళ్ల ఫారాలలో కోళ్ల సంఖ్య తగ్గిపోతున్నాయి. వివిధ ప్రాంతాల్లో ఉక్కపోత, వాతావరణంలో మార్పులు రావడం వంటి కారణాలతో కోళ్ల మృత్యువాత పడుతున్నాయి. వడగాలులు, ఎండల తీవ్రతతో కోళ్లు చనిపోతుండటంతో నష్టాల నుండి గట్టెక్కడానికి పౌల్ట్రీలను వాటి యజమానులు మూసివేశారు. దీని ప్రభావంతో అమాంతం దిగుబడి తగ్గిపోయింది. ఇదే సమయంలో కోళ్లకు డిమాండ్ పెరడగడంతో రేటు పెరిగింది.

# రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల నిర్వహణపై కసరత్తు ముమ్మరం

## మంత్రులు శాఖల వారీగా సమీక్షలు, కార్యక్రమాల రూపకల్పన

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 19:** రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకలను అట్టహాసంగా నిర్వహించేందుకు ప్రభుత్వం కసరత్తు ముమ్మరం చేసింది. దశాబ్ది ఉత్సవాల నిర్వహణపై సచివాలయంలో ఆర్థిక మంత్రి హరీశ్రావు ఆధ్వర్యంలో శుక్రవారంనాడు సమావేశం నిర్వహించారు. మంత్రులు సత్యవతి రాథోడ్, మహమూద్ అలీ,తలసాని శ్రీనివాస్ యాదవ్, ఎర్రబెల్లి దయాకర్రావు,నిరంజన్రెడ్డి, కొప్పుల ఈశ్వర్, ఇంద్రకరణ్రెడ్డి, పువ్వాడ అజయ్, శ్రీనివాస్గౌడ్, మల్లారెడ్డి, ప్రశాంత్రెడ్డి ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి,డిజిపి అంజనీకుమార్, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ హాజరయ్యారు. వేడుకల నిర్వహణపై మంత్రులు అధికారులతో సమాలోచనలు జరిపారు. రాష్ట్రావతరణ దశాబ్ది ఉత్సవాలను ఊరూరా పండుగలా... ఘనంగా నిర్వహించాలని,ప్రజలను భాగస్వాములను చేయాలని పంచాయతీరాజ్ శాఖ మంత్రి దయాకర్రావు అన్నారు. కనీవినీ ఎరగని రీతిలో వేడుకలు నిర్వహించాలని, గ్రామాన్ని ఓ యూనిట్గా తీసుకుని 21 రోజుల పాటు ప్రణాళికా బద్ధంగా కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. పదేళ్లలో ఏఏ పథకాలు వచ్చాయి. వాటి ఫలాల వల్ల జరిగిన ప్రయోజనం వివరించాలని అధికారులకు సూచించారు. పల్లె ప్రగతితో గ్రామాల్లో నర్సరీలు, డంపింగ్ యార్డులు, కల్లాలు,రైతు వేదికలు,శ్మశాన వాటికలు,పల్లె ప్రకృతి వనాలు,క్రీడీ ప్రాంగణాలు ఏర్పాటు చేసిన దృష్ట్యా ఆ అభివృద్ధిపై దండోరా వేసి ప్రజలకు తెలియజెప్పాలన్నారు. రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ,మండల స్థాయిలో సంక్షేమ పథకాల లబ్దిదారులను భాగస్వాములను చేస్తూ కార్యక్రమాలు చేపట్టాలని మంత్రి కొప్పుల ఈశ్వర్ అధికారులను ఆదేశించారు. పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేలా డాక్యుమెంటరీ,ఫోటో ప్రదర్శనలు నిర్వహించాలని సూచించారు. గురుకుల విద్యార్థులు సాధించిన ప్రతిభను కళ్లకు కట్టేలా దృశ్యరూపకంగా చూపించాలని పేర్కొన్నారు.

# రాష్ట్రంలో పత్తి మిల్లులకు నష్టాలు

## మూసివేస్తున్న యాజమాన్యాలు

**హైదరాబాద్, మే 19, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని పత్తి మిల్లులు నష్టాల్లో కొట్టుమిట్టాడుతున్నాయి. యూర్న్ ధరలు పెరిగి మల్టీ నేషనల్ కంపెనీల నుండి ఆర్డర్లు లేకపోవడంతో ఉన్న కొద్ది పాఇ పత్తిని జిన్నింగ్, స్పిన్నింగ్ చేసేలా కన్పించడం లేదు. దీంతో సరుకు లేక మిల్లులు మూసేసుకుంటున్నారు. పెరిగిన పత్తి ధర, మార్కెట్లో యార్న్కు పడిపోయిన ధరలతో, కరెంటు బిల్లులు, సిబ్బంది వేతనాలు ఇచ్చే పరిస్థితి మిల్లు యజమానులకు కనిపించడం లేదు. ఈ పరిస్థితుల్లో మిల్లులు నడిపితే కోటి నుండి 3 కోట్ల రూపాయల వరకూ నష్టం వస్తుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇదే సమయంలో మిల్లులను నడపకుండా ఉంటే 50 లక్షల రూపాయల వరకూ సీజన్లో నిర్వహణ ఖర్చుల కింద చెల్లించాల్సి వస్తోందని వాపోతున్నారు. దీనికి తోడు పత్తి పెద్ద ఎత్తున మిల్లులకు వస్తే హమీలీల చార్జీలు వసూలు చేసుంటారు, అదే పత్తి రాని క్రమంలో వారికి గిట్టుబాటు కాదు. ఈ నేపథ్యంలో పత్తి మిల్లుల యజమానుల నుండి వేతనాల రూపంలో వసూలు చేస్తారు. ఈ భారం మిల్లర్లపై అదనంగా పడుతోందని చెబుతున్నారు. ఈ విధంగా ఒక్క ఉమ్మడి నల్లగొండ జిల్లాలో దాదాపు 40 పత్తి మిల్లులు ఉండగా, ఇందులో ఇప్పటికే 80 శాతం మేర మూతపడ్డాయి. ఫలితంగా సుమారు 1,600 మంది కార్మికులకు ఉపాధి లేకుండా పోయారని మిల్లర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# అవినాష్ మళ్లీ గైర్హాజర్

ఆమెకు గుండెపోటు రావడంతో స్థానిక పులివెందుల ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందించారు. లక్ష్మమ్మ వయస్సు ఆరోగ్య పరిస్థితి దృష్ట్యా మరింత మెరుగైన వైద్య సేవలు అవసరమని డాక్టర్లు సూచించడంతో పులివెందుల నుంచి హైదరాబాద్కు బయల్దేరారు. దీంతో తాను నేటి సిబిఐ విచారణకు రావడం లేదని, తన తల్లి అనారోగ్య కారణాల వల్ల హాజరుకాలేక పోతున్నానని, తన న్యాయ వాదుల చేత అవినాష్ రెడ్డి సిబిఐ అధికారులకు లేఖ పంపారు. ఈ లేఖను ఆయన తరపు న్యాయవాదులు సిబిఐ అధికారులకు అందజేశారు. అవినాష్ రెడ్డి తండ్రి భాస్కర్ రెడ్డి అరెస్టయి జైల్లో వుండడంతో తల్లి బాధ్యతలను ఆయన చూడాల్సి వుందని, ఈ నేపథ్యంలోనే విచారణకు రాలేక పోయారని, దీనికి బదులు మరోరోజున విచారణకు పిలిస్తే వస్తారని న్యాయవాదులు సిబిఐ అధికారులకు తెలిపారు. కాగా దీనిపై సిబిఐ అధికారులు ఇంకా స్పందించలేదు.

**మాసాబ్ట్యాంక్ వద్ద టీవీ ఛానళ్ల వాహనాలపై ఎంపి అనుచరుల దాడి**

మరోవైపు హైదరాబాద్ నుంచి పులివెందులకు బయలుదేరే క్రమంలో అవినాష్ రెడ్డి తన అనుచరులతో కలిసి భారీ కాన్వాయ్తో వెళుతుండగా మాసాబ్ ట్యాంక్ వద్ద రెండు ఛానళ్ల వాహనాలపై ఎంపి అనుచరులు దాడిచేశారు. ఈ సందర్భంగా ఛానళ్ల వాహనాల అద్దాలను వారు ధ్వంసం చేశారు. అవినాష్ రెడ్డి కాన్వాయ్ను ఈ ఛానళ్ల సిబ్బంది ఫాలో కావడంతో ఎంపి అనుచరులు దాడిచేసినట్లు తెలిసింది, కాగా తమపై ఎంపి అవినాష్ రెడ్డి అనుచరులు దాడిచేసిన ఘటనపై ఆ ఛానళ్ల ప్రతినిధులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. మరోవైపు అవినాష్ రెడ్డి తన కాన్వాయ్తో పులివెందులకు వెళుతుండగా తాడిపత్రి మండలం చుక్కలూరు వద్ద తల్లి శ్రీలక్ష్మిని అంబులెన్స్లో హైదరాబాద్కు తీసుకు వస్తుండగా ఎదురు పడ్డారు. దీంతో అవినాష్ రెడ్డి తన కారును ఆపి అంబులెన్స్లో వున్న తల్లిని చూశారు. అనంతరం తల్లిని అదే అంబులెన్స్లో కర్నూలులోని విశ్వ భారతి ఆసుపత్రికి తరలించారు. అవినాష్ రెడ్డి కూడా వారితో పాటే అక్కడే ఆగిపోయారు. కాగా తల్లితో పాటు ఆసుపత్రికి వచ్చిన అవినాష్రెడ్డి స్వల్ప అస్వస్థతకు లోనవడంతో ఆయనకు కూడా వైద్యులు వైద్యం అందించారు.

**సిబిఐ స్పందన ఎలా వుంటుందో...?**

ఇదిలావుండగా వివేకా హత్య కేసులో ఎంపి అవినాష్ రెడ్డి ఐదు రోజుల వ్యవధిలో రెండుసార్లు విచారణకు గైర్హాజర్ అవడంతో సిబిఐ అధికారులు ఎలా స్పందిస్తారనేదానిపై ఇంకా స్పష్టత రాలేదు. ఈ కేసులో మొదట ఈ నెల 15వ తేదీన హాజరు కావాలని అవినాష్ రెడ్డికి సిబిఐ తాఖీదులు ఇవ్వడం తెలిసిందే. అయితే ఒకరోజు వ్యవధిలో సమాచారం ఇచ్చి వెంటనే విచారణకు రావాలని కోరితే ఎలా అని చెబుతూ అవినాష్ రెడ్డి విచారణకు హాజరు కాలేదు. దీని తరువాత అదే రోజున సిబిఐ అ ధికారులు అవినాష్ రెడ్డికి మరోసారి నోటీసులు జారీ చేసి ఈ నెల 19వ తేదీన విచారణకు రావాలని కోరారు. దీంతో శుక్రవారం నాటి విచారణకు హాజరయ్యేందుకు అ వినాష్ రెడ్డి రెడీ అవుతుండగా తల్లి ఉన్నట్లుండి అనారోగ్యం పాలవడంతో మరోసారి గైర్హాజర్ అయ్యారు. దీంతో ఐదు రోజుల వ్యవధిలో ఆయన రెండుసార్లు సిబిఐ వి చారణకు రాలేక పోయారు. అయితే శుక్రవారం నాటి విచారణకు అవినాష్ రెడ్డి రాకపోవడంపై సిబిఐ ఇంకా ఎలాంటి నిర్ణయాన్ని తీసుకోలేదు. మరోసారి విచారణకు రావాలని నోటీసులు ఇస్తుందా...? లేదా మరేదైనా నిర్ణయం తీసుకుంటుందా...? అనేది చూడాల్సి వుంది.

# ఎన్నికలవేళ కెసిఆర్ దొరకు బిసిలు గుర్తుకొచ్చారు!

## వైఎస్సార్టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

**హైదరాబాద్, మే 19, ప్రభాతవార్త :** ఎన్నికల వేల కెసిఆర్ దొరకు బిసిలు గుర్తుకువచ్చారా అంటూ వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల మండిపడ్డారు. ఓట్ల కోసంలక్ష సాయమంటూ నయా వంచనకు తెరలేపాడన్నారు. ఇప్పటికే దళితబంధు పేరుతో దళితులను దగాచేశాడన్నారు. ఇప్పటికే దళితబంధు పేరుతో దళితులను దగాచేశాడన్నారు. గిరిజన బంధు అంటూ ఊరించి గిరిజనులను ఉసూరుమనిపించాడన్నారు. ఇప్పుడు బిసిలను మోసంచేసేందుకు సిద్ధమయ్యాడు దొర అన్నారు. తొమ్మిదేళ్లుగా బిసిలకు కేటాయించిన నిధులు పక్కదారి పట్టించాడన్నారు. బిసిలకు 55వేల కోట్ల బడ్జెట్ అని చెప్పడమే కానీ రూపాయి ఇచ్చింది లేదన్నారు. స్వయం ఉపాధి రుణాల కోసం ఆరు లక్షల మంది బిసి యువత ఎదురుచూస్తుంటే ఒక్కరికి లోన్ ఇవ్వలేదన్నారు. బిసి బిడ్డలకు మూడువేల కోట్ల ఫీజు రీయంబర్స్ మెంట్ దిక్కులేదన్నారు.

# నకిలీబాంబ్తో బ్యాంక్ దోపిడీకి యత్నం

## నిందితుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

**కుత్బుల్లాపూర్, మే 19, ప్రభాతవార్త:** నకిలీ బాంబుతో బ్యాంకులో ప్రవేశించి రెండు లక్షల రూపాయలను డిమాండ్ చేసిన ఒ ఆగంతకుడిని పోలీసులు చాకచక్యంగా అదుపులోకి తీసుకున్న సంఘటన జీడిమెట్ల పోలీస్స్టేషన్ పరిధిలోని ఆదర్శబాంక్లో చోటుచేసుకుంది. సంఘటనకు సంబందించిన వివరాలు ఇలా ఉన్నాయి. ఒ వ్యక్తి మానవ దమ్మి బాంబును నడుముకు చుట్టుకుని తనకు రెండు లక్షల రూపాయలు ఇవ్వకుంటే బ్యాంకును పేల్చివేస్తానని నడుముకు చుట్టుకున్న బాంబును బ్యాంకులో ఉద్యోగులకు చూపించి బెదిరించడం శుక్రవారం సాయంత్రం సుమారు ఆరుగట ప్రాంతంలో అలజడి సృష్టించాడు. పోలీసులకు సమాచారం అందటంతో హుటాహుటిన బ్యాంకులోకి ప్రవేశించిన పోలీసులు ఆ వ్యక్తిని అదుపులోకి తీసుకుని విచారించగా అతని పేరు శివాజీ అని తను నడుపుచుట్టు వైర్లతో కూడిన నకిలీ బ్యాంబును చుట్టుకుని ఉన్నట్లు గుర్తించారు. నడుముకు చుట్టూ వైర్లను అమర్చి నిజమైన బాంబుగా అందరినీ బెదిరిచాడు. కర్ణాటక పిఎన్సి కంపెనీలో ఉద్యోగిగా గుర్తించారు. సూరారంలోని మెగా ఇంజనీరింగ్ కంపెనీలో డ్రైవర్గా పనిచేస్తున్నాడరని పోలీసులు వివరించారు. తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించాలనే ఆశతో మానవబాంబుగా అవతారం ఎత్తినట్లు పోలీసులు దృవీకరించారు. ఈమేరకు జీడిమెట్ల సర్కిల్ఇన్స్పెక్టర్ పవన్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేప్తున్నారు.

# ఢిల్లీకి బండి సంజయ్..

## ఈటల తిరిగొచ్చాక వెళ్లడంపై చర్చ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 19:** బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ఢిల్లీ వెళ్లారు. వ్యక్తిగత కారణాలతోనే ఆయన హస్తినకు వెళ్లినట్లు ఆ పార్టీ వర్గాలు చెబుతున్నాయి. కానీ, ఎమ్మెల్యే ఈటల రాజేందర్ మూడు రోజుల పాటు ఢిల్లీ పర్యటన ముగించుకుని తిరిగి వచ్చాక సంజయ్ వెళ్లడం ప్రాధాన్యం సంతరించుకుంది. దీనిపై పార్టీలోనూ చర్చ జరుగుతున్నట్లు సమాచారం. ఢిల్లీ పర్యటనలో భాగంగా ఈటల కేంద్ర హోమ్ మంత్రి అమిత్షాతో భేటీ అయ్యారు.

# పంజాబ్కింగ్స్పై రాయల్గా రాజస్థాన్ విక్టరీ

## నాలుగు వికెట్ల తేడాతో కింగ్స్ ఓటమి

**ధర్మశాల, మే 19 :** ఐపిఎల్ 2023 సీజన్లో 66వ మ్యాచ్ చివరి బంతివరకూ ఉత్కంఠగానే సాగింది. చివరిలో మూడు బంతుల్లో ఆరుపరుగులు అవసరం కాగా రాజస్థాన్ రాయల్స్ లక్ష్యాన్ని ఛేదించి విజయం నమోదుచేసింది. ప్లే ఆఫ్స్ రేసులో నిలవాలంటే తప్పకుండా నెగ్గాల్సిన మ్యాచ్లో రాజస్థాన్రాయల్స్ అద్భుత విక్టరీ సాధించింది. పంజాబ్కింగ్స్తో జరిగిన ఈ పోటీలో నాలుగు వికెట్ల తేడాతో గెలిచింది. తొలుత బ్యాటింగ్చేపట్టిన పంజాబ్కింగ్స్ ఐదు వికెట్ల నష్టానికి 187 పరుగులుచేసింది. తదనంతరం బ్యాటింగ్బరిలోకి దిగిన రాయల్స్ జట్టు మరో రెండు బంతులు మిగిలి ఉండగానే నాలుగు వికెట్ల తేడాతో ఆరువికెట్ల నష్టానికి 189 పరుగులుచేసి విక్టరీ నమోదుచేసింది.జట్టులోని దేవ్దత్పడిక్కల్ 30 బంతుల్లో 51 పరుగులుచేసాడు. ఐదుఫోర్లు, మూడు సిక్స్లు ఆతనిఖాతాలో వేసాడు. యశస్విజైస్వాల్ 36 బంతుల్లో 50 పరుగులుచేసి ఎనిమిదిఫోర్లుకూడా సాధించాడు. ఇద్దరూ అర్థసెంచరీలుచేయడంతో స్కోరు 100 పరుగులు దాటింది. సిమ్రాన్ హెట్మెయిర్ 28 బంతుల్లో 46 పరుగులుచేసాడు. నాలుగుఫోర్లు, మూడు సిక్స్లు కూడా ఆయన సాధించాడు. మ్యాచ్ విన్నింగ్ ఇన్నింగ్స్ ఆడారు. చివరిలో భారీ సిక్సర్ బాదిన ధ్రువ్జురెల్ నాలుగు బంతుల్లో పది పరుగులుచేసి నాటౌట్గా నిలిచాడు. ఒకే ఒక్క సిక్స్తో మ్యాచ్ను



ఫినిష్చేసాడు. ఈసీజన్లో 14వ మాన యచ్ ఆడిన రాజస్థాన్కు ఇది ఏడో విజయం కాగా పాయింట్ల పట్టికలో ఐదో స్థానానికిపెరిగింది. మరోవైపు 14వ మ్యాచ్ ఆడిన పంజాబ్కి ఇది ఎనిమిదవ ఓటమి కాగా ఆ జట్టు టోర్నినుంచి నిష్క్రమించాల్సి వస్తోంది. లక్ష్యఛేదనలో ముందు రాజస్థాన్కు గట్టిషాక్ తగిలింది. ఓపెనర్ జోస్బట్లర్ డకౌట్ అయ్యాడు. కానీ సూపర్ఫామ్లో ఉన్న మరో ఓపెనర్ యశస్విజైస్వాల్ 50 పరుగులుచేసాడు. 36 బంతుల్లోనే ఎనిమిది ఫోర్లతో అర్థశతకం సాధించాడు. మూడోస్థానంలో వచ్చిన దేవద్ పడిక్కల్ 51పరుగులుచేసి ఇద్దరూ స్కోరును ఒకేసారి 100కు దాటించేసారు. రెండో వికెట్కి 73 పరుగులు భాగస్వామ్యం తెచ్చారు. కానీ టీమ్స్కోరు 85 వద్ద పడిక్కల్ ఔట్ అయ్యాడు. తర్వాత వచ్చిన సంజుశాంసన్ రెండు పరుగులకే నిరాశపరిచాడు. కానీ చివరిలో సిమ్రాన్ హెట్మెయిర్ 46 పరుగులుచేసాడు. 27 బంతుల్లో నాలుగుఫోర్లు,మూడు సిక్స్లు చేసి దూకుడు చూపించాడు. కానీ 179పరుగులవద్ద ఔట్ అయ్యాడు. రాజస్థాన్ విజయానికి చివరి ఆరుబంతుల్లో తొమ్మిదిపరుగులు అవసరం కాగా రాహుల్చాహర్ బౌలింగ్చేసాడు. లాస్ట టోవర్లో సిక్స్ బాదిన ధ్రువ్ జురెల్ పది పరుగులుచేసి నాటౌట్గా నిలిచాడు. నాలుగు బంతుల్లో ఒకసిక్స్ బాది గెలుపులాంఛనాన్ని పూర్తిచేసాడు. అంతకుముందు శాంమ్కరన్ 49 నాటౌట్గా నిలిచాడు. షారూక్ఖాన్ 41పరుగులుచేసాడు.జితేశ్శర్మ 44పరుగులుచేఇ పర్వాలేదనిపించడంతో టాస్ ఓడి మొదట బ్యాటింగ్చేసిన పంజాబ్టీమ్ ఐదు వికెట్లనష్టానికి 187 పరుగులుచేసింది. రాజస్థాన్ బౌలర్లలో నవదీప్సైనీ మూడు వికెట్లుతీస్తే ఆడమ్జంపా, ట్రెంట్బౌల్ట్ చెరో వికెట్తీసారు.

# విద్యుత్ కీలక సమస్యల పరిష్కారం

**పునరుత్పాదకత, స్వయంసమృద్ధే లక్ష్యం**

**పవర్ సామర్థ్యం పెంపునకు కృషి**

**ఖర్చుల తగ్గింపు, అవసరాల దిశగా చర్యలు**

**కేంద్ర విద్యుత్ శాఖకు ఉన్నత స్థాయి కమిటీ నివేదిక**

**హైదరాబాద్, మే 19, ప్రభాతవార్త :** విద్యుత్ సమస్యలను ధీటుగా ఎదుర్కొనే దిశగా కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. విద్యుత్ సామర్థ్యం పెంపు, ఉత్పత్తి, సరఫరా తదితర నిర్వహణ ఖర్చుల తగ్గింపు, అవసరాలకు తగినట్లుగా చర్యలు తీసుకునేందుకు ప్రణాళికా బద్ధంగా అడుగులు వేస్తోంది. దీనికి సంబంధించి ఇప్పటికే ఏర్పాటు చేసిన ఒక ప్రత్యేక ఉన్నత స్థాయి బృందం తాజాగా కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖకు పలు సిఫార్సులతో కూడిన నివేదికను సమర్పించింది. ఈ మేరకు కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ వెల్లడించిన వివరాల ప్రకారం స్వీయ, షెడ్యూలింగ్పై తక్కువ ఆధారపడటం ద్వారా దుబారా, దుర్వినియోగాన్ని తగ్గించడం, మొత్తం విద్యుత్ ఉత్పత్తిలో పునరుత్పాదకత వాటాను పెంచడం, పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తుల కోసం మార్కెట్ భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం, అభివృద్ధి చెందిన అనుబంధ సేవల మార్కెట్ ద్వారా సేకరణలో ఎదురయ్యే సమస్యలను కూడా పరిష్కారించాల్సిన అవసరం ఎంతైనా ఉందని స్పష్టం చేసింది. విద్యుత్ పరివర్తన, గ్రిడ్లో పునరుత్పాదక శక్తికి సంబంధించి ఏకీకరణను ప్రారంభించేందుకు సమర్థవంతమైన, అనుకూలమైన, నమ్మదగిన మార్కెట్ ఫ్రేమ్వర్క్ను రూపొందించడాన్ని లక్ష్యంగా కలిగి ఉండాలని తేల్చిచెప్పింది. దేశంలో విద్యుత్ మార్కెట్లు పునరుత్పాదక ఇంధనం వైపు మళ్లడంలో గణనీయమైన మార్పులకు లోనవుతాయని పేర్కొంది. పునరుత్పాదక ఇంధన లక్ష్యాలను చేరుకునేందుకు ప్రతిపాదిత సంస్కరణలు కీలకమని, పునరుత్పాదక ఇంధనంలో పెట్టుబడులకు అనుకూలమైన వాతావరణాన్ని కూడా సృష్టిస్తాయని విద్యుత్ మంత్రిత్వ శాఖ అధికారులు తెలియచేశారు. విద్యుత్ సామర్థ్య ఒప్పందాల రూపకల్పనలో అత్యంత సమర్థవంతమైన మరియు 12 నుండి 15 సంవత్సరాల వ్యవధిలో దీర్ఘకాలిక విద్యుత్ కొనుగోలు ఒప్పందాలు (పిపిఎ) కలిగి ఉండాలనే సిఫార్సులు చేసింది. పోటీ, పారదర్శకతను నిర్ధారించేందుకు కాంట్రాక్ట్ ఫర్ డిఫరెన్స్ (సిఎఫ్డి) మెథడాలజీ ఆధారంగా కొత్త పునరుత్పాదక సామర్థ్యాన్ని అభివృద్ధి చేయాల్సి ఉంటుంది. విద్యుత్ ఎక్స్ఛేంజ్, క్లియరింగ్ ఇంజిన్ సెంట్రల్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ (సిఇఆర్సీ) ద్వారా ధృవీకరించబడేలా చర్యలు తీసుకుంటారు. తాజా డేటా ప్రకారం దేశ విద్యుత్ మార్కెట్లో మొత్తం కొనుగోలు పరిమాణం 1,02,276 మిలియన్ యూనిట్లుగా రికార్డయింది. అలాగే ఇదే సమయంలో విద్యుత్ కోసం గరిష్ట డిమాండ్ 215.8 గిగావాట్లుగా ఉంది. 2029-30 ఆర్థిక సంవత్సరం నాటికి ఇది 335 గిగావాట్లకు పెరుగుతుందని అంచనా. ఈ పరిస్థితుల్లో ఉన్నత స్థాయి బృందం చేసిన సిఫార్సులతో విద్యుత్ మార్కెట్లలో వినూత్న ఫలితాలను సాధించడంతో పాటు, విద్యుత్ ఉత్పత్తి లక్ష్యాలను స్థిరమైన రీతిలో సాధించడంలో స్వయం సమృద్ధికి సహాయ పడతాయని విద్యుత్ మంత్రిత్వ శాఖ అధికారులు పేర్కొన్నారు.

కాగా దేశంలో విద్యుత్ మార్కెట్ అభివృద్ధి కోసం విద్యుత్ మంత్రిత్వ శాఖ కార్యదర్శి అధ్యక్షతన విద్యుత్ మంత్రిత్వ శాఖ, నూతన, పునరుత్పాదక ఇంధన మంత్రిత్వ శాఖ, సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ, సెంట్రల్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్, గ్రిడ్ కంట్రోలర్ ఆఫ్ ఇండియా ప్రాతినిధ్యంతో ఈ ఉన్నత స్థాయి బృందం సమర్పించిన నివేదికలో కీలక విషయాలను పొందుపరచింది. విద్యుత్ మార్కెట్ అభివృద్ధికి స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక జోక్యాలను వివరించే రోడ్ మ్యాప్ను రూపొందించింది. ప్యానల్ సూచించిన ప్రతిపాదనలో విద్యుత్ సరఫరా పూర్తి స్థాయిలో నిర్వహించబడుతుందో లేదో పర్యవేక్షించేందుకు ఒక యంత్రాంగాన్ని ఏర్పాటు చేయడం కూడా ఉంది. రాష్ట్రాల విద్యుత్ పంపిణీ సంస్థల ద్వారా, డే ఎహెడ్ మార్కెట్ యొక్క సామర్థ్యాన్ని పెంచడం, ద్వితీయ నిల్వల కోసం మార్కెట్ ఆధారిత మీటరింగ్, షెడ్యూలింగ్, డిస్పాచ్, సెటిల్మెంట్లను పరిష్కరించడం వంటి వాటిని చేపడుతుంది. విద్యుత్ అవసరాలు, ఖర్చులను తగ్గించేందుకు పలు సూచనలు చేస్తుంది. అలాగే బహిరంగ మార్కెట్లో భాగస్వామ్యాన్ని గుర్తించడానికి, ధరల అస్థిరతను నివారించడానికి, మార్కెట్ పర్యవేక్షణ, నిఘా కార్యకలాపాలను బలోపేతం చేయడం జరుగుతుంది. ప్రాంతీయ స్థాయి బ్యాలెన్సింగ్ ఫ్రేమ్ వర్క్ అమలు చేయబడుతుంది. దీని ఫలితంగా అంతరాష్ట్రాలు, రాష్ట్రాల పంపిణీ (ఐఎస్టిఎస్) స్థాయిలో రాష్ట్రాలకు విధించే జరిమానాలు కూడా తగ్గుతాయని కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ అధికారులు వెల్లడించారు. అలాగే విద్యుత్ ఉత్పత్తి, సరఫరా నిమిత్తం దీర్ఘకాలిక ఒప్పందాలపై ఆధిపత్యం, సమకాలిక గ్రిడ్ స్వాభావిక వైవిధ్యాన్ని ఉపయోగించడం, రాష్ట్రాల్లో వనరుల సమృద్ధి ప్రణాళిక అవసరం వంటి కీలక సమస్యలను పరిష్కరించేందుకు పలు సూచనలు ప్రతిపాదించింది.


**తెలంగాణ ప్రభుత్వం**

**నీటి పారుదల మరియు ఆయకట్టు అభివృద్ధి శాఖ**

**కార్యనిర్వాహక ఇంజనీరు కార్యాలయము యల్.ఎమ్.డి. కాలనీ**

**టెండర్ నోటీసు నెం.01,02 & 03/EE/ID.5/1C-2/LMD/2023-24** **తేది: 15.05.2023**

**పని పేరు:** 2023-24 సంవత్సరమునకు గాను లోయర్ మానేరు డ్యామ్కు దిగువన గల కాకతీయ ప్రధాన కాలువ మీద కి.మీ.146.600 మరియు కి.మీ.147.500 వద్ద దెబ్బ తిన్న లైనింగును మరమ్మత్తు చేయుట గురించి (జి.ఓ సంఖ్య 59. తేది 21.05.2016 ప్రకారం షెడ్యూల్ తెగల కాంట్రాక్టర్ కోసం ప్రతిపాదించడమైనది). **పని సుమారు విలువ రూ./పూర్తి చేయు కాలము:** రూ.1,16,624/-, 45 రోజులు. **పని పేరు:** 2023-24 సంవత్సరమునకు గాను కరీంనగర్, ఎల్.ఎం.డి కాలనీ-ప్రొఫ్. జి.వి. సుధాకర్ రావు లోయర్ మానేర్ డ్యామ్-ఆర్.సి. గేట్స్, హెచ్.ఆర్. గేట్స్, పంప్స్, జెనరేటర్ మరియు డ్రైనేజ్ గ్యాలరీ యొక్క కార్యనిర్వహణ కొరకు సిబ్బంది-గేట్ ఆపరేటర్, పంపు ఆపరేటర్, ఎలక్ట్రీషియన్, వాచ్మెన్ల అవసరం గురించి వార్షిక కార్యనిర్వహణ అంచన. **పని సుమారు విలువ రూ./పూర్తి చేయు కాలము:** రూ.19,77,342/-, 12 నెలలు. **పని పేరు:** 2023-24 సంవత్సరమునకు గాను ఎల్.ఎమ్.డి R/F దగ్గర ఉన్న అతిథి గృహం యొక్క సాధారణ కార్యనిర్వహణ అంచన గురించి. **పని సుమారు విలువ రూ./పూర్తి చేయు కాలము:** రూ.7,25,784/-, 12 నెలలు. 1) అర్హతా ప్రమాణం: Class-V Civil మరయు ఆపైన, 2) టెండర్లు స్వీకరించు తేదీ/సమయం: 18.05.2023 ఉ.11.00 నుండి 25.05.2023 సా. 04.00 వరకు. 3) టెండర్లు స్వీకరించు ఆఖరి తేదీ/సమయం: 25.05.2023 సా.4.00 గం. గంటల వరకు, 4. టెండరు తెరుచు సమయం: 25.05.2023న సా.4.30 గం., 5. సంబంధిత కార్యనిర్వాహక అభియంత పేరు/చిరునామా: మిగతా వివరములకు ఇ-ప్రొక్యూర్మెంట్ @www.eprocurement.gov.in వెబ్సైట్లో చూడగలరు.

సం/- కార్యనిర్వాహక అభియంత, విభాగము-5, 1.C- 2, యల్.ఎమ్.డి. కాలనీ, కరీంనగర్-505527

DIPR.No.1876-PP/CL/Advt/1/2023-24, తేది: 18.05.2023

**The Singareni Collieries Company Limited**
**(A Government Company)**
**Regd. Office: KOTHAGUDEM-507101, Telangana.**
**E-PROCUREMENT TENDER NOTICE**

Tenders have been published for the following Services/Material Procurement through e-procurement platform. For details, please visit https://tender.telangana.gov.in-or-https://www.scclmines.com

**NIT/Enquiry No.- Description/Subject - Last date and time for Submission of bid(s)**

**E072200542-** Refilling of CO2 and DCP Type Fire Extinguishers on Rate Contract for a period of two years - 30.05.2023 -17:00 Hrs.

**E062300060-** Procurement of 5 Nos. of Not less than 6.5 Cu.Mtr. Bucket Capacity Diesel Operated Crawler Mounted, Hydraulic Excavator with standard boom & arm backhoe attachment for handling sand stone, overburden and coal in opencast mines with spare parts cost cap contract of 08years/ 40,000 hours whichever is earlier from the date of commissioning- 31.05.2023- 17:00 Hrs.

**E142300057-** Transportation of Coal from KTK OC-II and KTK 00-III,BHP area to GDK OCP-1 CHP of RG-III area and GDK-6 CHP of RG-II area on weight basis for a period of one year- 19.05.2023-15:00Hrs

**E032300051-** Procurement of Plain Vaccutainers (5m1) on Rate contract basis for Use at SCCL Hospitals for a period of 2 Years- 01.06.2023 -17:00 Hrs.

**E122300052-** Transportation of material within the areas and out side areas with 20T, 35T and 40T Trailers under rate contract for a period of two years- 02.06.2023 -17:00 Hrs.

**E122300018-** Hiring of 2 (two) Nos of not less than 500 TPH capacity Mobile/Semi-Mobile Crushers for-crushing total quantity of 70 LT of coal to -100mm size at JKOC, Yellandu for a period of 3 years-05.06.2023 -17:00 Hrs.

**E142300059-** Transportation of Coal from PK OC (OC-IV Section) to KCHP on weight basis for a period of 2 Years- 07.06.2023 -15:00 Hrs. **General Manager (Material Procurement)**

**NIT/Enquiry No.- Description/Subject/Estimated Contract Value - Last date and time.**

**CW/KGM/e-08/2023-24, Dt.11.05.2023-** Repairs including replacement of existing damaged GI sheets with pre-painted sheets to Main sheds of Central Stores at Kothagudem Corporate, Bhadradri Kothagudem District, Telangana State. ("Invited under earmarked works - SCCL registered contractors belonging to SC Community only are eligible to participate")- Rs. 44,80,615.00 - 29.05.2023 - 4.00 P.M.

**CW/KGM/e-10/2023-24, Dt.17.05.2023-** Repairs to roofing of CNC section (lathem shed) & Machine shop shed at Main Workshop at Kothagudem Corporate, Bhadradri Kothagudem District, Telangana State -Rs. 40,83,323.00 - 02.06.2023 - 4.00 P.M. **General Manager (Civil)**

**MMR/CVL/E-MM/T-21/2023-24-** M and R works to pit mouth buildings at Mines and public buildings at Mandamarri Township, Mandamarri area for the year 2022-23. ("Invited under earmarked work Waddera/ Sagara/Uppara Community are eligible to participate")- Rs. 42,22,120/- -30.05.2023- 4.30 P.M. **General Manager (Mandamarri Area)**

PR/2023-24/ADVT/M P/CVL/MMR/11

**DIPR.No. 1957-PP/CL/Advt/1/2023-24. Dt: 19.05.2023**

# లైకా ప్రొడక్షన్స్ 'లాల్ సలాం'

ప్రముఖ నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్ బ్యానర్‌పై రూపొందుతోన్న లేటెస్ట్ క్రేజీ ప్రాజెక్ట్ 'లాల్ సలాం'. విష్ణు విశాల్, విక్రాంత్ హీరోలుగా నటిస్తోన్న ఈ చిత్రాన్ని ఐశ్వర్య రజనీకాంత్ డైరెక్ట్ చేస్తున్నారు. సూపర్ స్టార్ రజనీకాంత్ ఇందులో కీలక పాత్రలో నటిస్తుండడం మెయిన్ హైలైట్. రీసెంట్‌గా ముంబై డాన్ మొయిద్దీన్ భాయ్‌గా నటిస్తోన్న తలైవర్ లుక్‌ను చిత్ర యూనిట్ రివీల్ చేయగా ఎక్స్‌ట్రార్డినరీ రెస్పాన్స్ వచ్చింది. సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు ఏర్పడ్డాయి. ఈ ఎక్స్‌పెక్టేషన్స్‌ను తన ట్వీట్‌తో నెక్స్ట్ రేంజ్‌కు తీసుకెళ్లిపోయారు రజనీకాంత్. తాజాగా ఆయన తన ట్విట్టర్‌లో లెజెండ్రీ క్రికెటర్, 1983లో తొలిసారి ఇండియాకు క్రికెట్ వరల్డ్ కప్‌ను సాధించి పెట్టి నాటి కెప్టెన్ కపిల్ దేవ్‌తో కలిసి ఉన్న ఫోటోను షేర్ చేశారాయన. లెజెండ్రీ పర్సన్, మనం అందరం ఎంతో గౌరవించాల్సిన గొప్ప మనిషి కపిల్ దేవ్‌జీతో కలిసి పనిచేయడాన్ని గౌరవంగా భావిస్తున్నాను. క్రికెట్ వరల్డ్‌కప్‌ను సాధించి మన భారతదేశం గర్వపడేలా చేశారాయన అంటూ కపిల్ దేవ్‌తో వర్కింగ్ ఎక్స్‌పీరియెన్స్‌ను షేర్ చేసుకున్నారు రజనీకాంత్. నటనలో లెజెండ్రీ పర్సనాలిటీ క్రికెట్ లెజెండ్‌ను ప్రశంసిస్తూ చేసిన సదరు ట్వీట్ హాట్ టాపిక్‌గా మారటమే కాదు, నెట్టింట తెగ వైరల్ అవుతోంది.



భారీ బడ్జెట్ విజివల్ వండర్స్ చిత్రాలతో పాటు డిఫరెంట్ కంటెంట్ చిత్రాలను ప్రేక్షకులకు అందిస్తూ చిత్ర నిర్మాణ రంగంలో తమకంటూ ఓ ప్రత్యేకస్థానాన్ని సంపాదించుకున్న ప్రముఖ నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్స్. రీసెంట్‌గా విడుదలైన పాన్ ఇండియా మూవీ పొన్నియిన్ సెల్వన్ 2తో సూపర్ సక్సెస్‌ను సాధించిన విషయం విదితమే. ఈ నిర్మాణ సంస్థ నుంచి రానున్న మరో క్రేజీ ప్రాజెక్ట్ 'లాల్ సలాం'. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతుంది. మరోవైపు కమల్ హాసన్, స్టార్ డైరెక్టర్ శంకర్ కాంబోలో రూపొందుతోన్న 'ఇండియన్2, అరుణ్ విజయ్, ఎమీ జాక్సన్ హీరో హీరోయిన్లుగా నటిస్తోన్న మిషన్ చాప్టర్ 1, కోలీవుట్ అగ్ర కథానాయకుడు అజిత్‌తో చేస్తోన్న భారీ బడ్జెట్ చిత్రం 'విడా ముయర్చి' వంటి క్రేజీ ప్రాజెక్ట్స్‌ని కూడా లైకా ప్రొడక్షన్స్ నిర్మిస్తోంది.

లైకా ప్రొడక్షన్స్ బ్యానర్‌పై నిర్మిస్తున్న 'లాల్ సలాం' చిత్రంలో సూపర్ స్టార్ రజనీకాంత్, విష్ణు విశాల్, విక్రాంత్ తదితరులు నటిస్తున్నారు. ఈ చిత్రానికి సమర్పణ: సుభాస్కరన్, స్క్రీన్ ప్లే, దర్శకత్వం: ఐశ్వర్య రజనీకాంత్, సంగీతం: ఎఆర్ రెహమాన్, సినిమాటోగ్రఫీ, విష్ణు రంగస్వామి, ఎడిటింగ్: బి.ప్రవీణ్ భాస్కర్ ఆర్ట్: రాము తంగరాజ్, స్టైలిష్ట్: లసతన్య ఎన్.జె.పబ్లిసిటీ డిజైనర్: శివ మ్ సి.కబిలన్, పిఆర్ఒ: నాయుడు సురేంద్ర కుమార్-ఫణి కందుకూరి

## 'శ్రీరంగనీతులు' టైటిల్ పోస్టర్ విడుదల



సుహాస్, కార్తిక్ రత్నం, రుహాని శర్మ ప్రధాన పాత్రలలో నటిస్తోన్న చిత్రం 'శ్రీరంగనీతులు'. రాధావి ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై ప్రొడక్షన్ నం.1గా వెంకటేశ్వరరావు బల్మూరి నిర్మిస్తున్నారు. న్యూ ఏజ్ కామెడీ డ్రామాగా తెరకెక్కుతోన్న ఈ చిత్రం ద్వారా ప్రవీణ్ కుమార్ విఎస్ఎస్ దర్శకుడిగా పరిచయమవుతున్నారు. ఈ చిత్రం ప్రస్తుతం షూటింగ్ పూర్తిచేసుకుని శరవేగంగా నిర్మాణాంతర కార్యక్రమాలు జరుపుకుంటోంది. ప్రచార కార్యక్రమాల్లో భాగంగా టైటిల్ పోస్టర్ విడుదల చేసింది చిత్ర యూనిట్. అర్జున్ రెడ్డి ఫేమ్ హర్ష వర్ధన్ రామేశ్వర్, సేవ్ ది టైగర్స్ ఫేమ్ అజయ్ అర్సాడ సంగీత దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రానికి టిజో టామి సినిమాటోగ్రాఫర్‌గా వ్యవహరిస్తున్నారు. విరాజ్ అశ్విన్, తనికెల్ల భరణి, గీతా భాస్కర్, శ్రీనివాస్ అవసరాల కీలక పాత్రలలో కనిపించనున్నారు. ఈ చిత్రంలో సుహాస్, కార్తిక్ రత్నం, రుహాని శర్మ, విరాజ్ అశ్విన్, తనికెళ్ల భరణి, గీత భాస్కర్ శ్రీనివాస్ అవసరాల, దేవీ ప్రసాద్, జీవన్ రెడ్డి, సంజయ్ స్వరూప్, సివిఎల్ నరసింహారావు తదితరులు నటిస్తున్నారు. ఈ చిత్రానికి కథ, మాటలు, స్క్రీన్ ప్లే, దర్శకత్వం: ప్రవీణ్ కుమార్ విఎస్ఎస్, నిర్మాత: వెంకటేశ్వరరావు బల్మూరి, సంగీతం: హార్షవర్ధన్ రామేశ్వర్, అజయ్ అర్సాడ, సినిమాటోగ్రఫీ: టిజో టామి.

## 'వృషభ' ట్రైలర్ విడుదల



వికే మూవీస్ బ్యానర్‌లో జీవన్, అలేఖ్య నటీనటులుగా, ఉమాశంకర్ రెండి నిర్మాతగా, అశ్విన్ కామరాజు కొప్పల దర్శకుడిగా నిర్మిస్తున్న చిత్రం వృషభ. ఈ చిత్రం ట్రైలర్‌ను ఎమ్మెల్యే వెంకటయ్య గౌడ్ విడుదల చేశారు. ఈ కార్యక్రమం పలమనేరులో ఘనంగా నిర్వహించారు. మూవీ టైటిల్ పోస్టర్‌ను గవర్నమెంట్ హాస్పిటల్ చైర్మన్ ఆర్ చెంగారెడ్డి, మున్సిపల్ చైర్మన్ పవిత్ర మురళికృష్ణ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంకటయ్య గౌడ్ మాట్లాడుతూ, వృషభ చిత్రం ట్రైలర్ చాలా బాగుంది. కొత్త కథతో వస్తున్న ఈ చిత్రాన్ని ప్రేక్షకులు తప్పకుండా ఆదరిస్తారన్న నమ్మకం ఉంది. ఈ చిత్రం బృందానికి అభినందనలు తెలుపుతున్నాను అన్నారు. నిర్మాణ ఉమాశంకర్ రెడ్డి మాట్లాడుతూ మా వృషభ చిత్రం ట్రైలర్ లాంచ్‌చేసిన ఎమ్మెల్యే వెంకటయ్య గౌడ్ గారికి ధన్యవాదాలు అన్నారు.

ఈ సందర్భంగా దర్శకుడు అశ్విన్ కామరాజు కొప్పల మాట్లాడుతూ, ఎమ్మెల్యే వెంకటయ్య గౌడ్ గారి చేతుల మీదుగా వృషభ ట్రైలర్ విడుదల చేయడం చాలా ఆనందంగా ఉంది. 1960 కాలం నాటి నేపథ్యంలో కథ ఉంటుంది. ఒక డిఫరెంట్ కాన్సెప్ట్‌తో ఈ చిత్రాన్ని తెరకెక్కించాము. మా నిర్మాత ఉమాశంకర్ రెడ్డి ఎక్కడా కూడా ఖర్చుకు వెనకాడకుండా ఈ చిత్రాన్ని నిర్మించారు అన్నారు. అనిల్, మురళి క్రిష్ణారెడ్డి, లక్ష్మి, ప్రియ, కృష్ణచైతన్య తదితరులు నటిస్తున్న ఈ త్రానికి డిఒపి యుఎస్ విజయ్, ఎడిటర్: మహేంద్రనాథ్, సంగీతం: ఎంఎల్.రాజూ, నిర్మాత: ఉమాశంకర్ రెడ్డి, దర్శకత్వం: అశ్విన్ కామరాజు కొప్పల.




# విడుదలకు సిద్ధమైన 'ట్రక్కర్'



నువ్వొస్తానంటే నేనొద్దంటానా, బొమ్మరిల్లు వంటి సినిమాలతో తెలుగు ప్రేక్షకుల హృదయాల్లో చెరగని స్థానాన్ని సంపాదించుకున్న చార్మింగ్ హీరో సిద్ధార్థ్ త్వరలో 'టక్కర్' సినిమాతో అలరించడానికి సిద్ధమవుతున్నారు. ఈ చిత్రానికి కార్తీక్ జి క్రిష్ దర్శకత్వం వహిస్తున్నారు. ప్రముఖ చిత్ర నిర్మాణ సంస్థ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ అధినేత టిజి విశ్వప్రసాద్ ఈ చిత్రాన్ని అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్, పాషన్ స్టూడియోస్‌తో కలిసి నిర్మిస్తున్నారు. సాధారణంగా సిద్ధార్థ్ సినిమాలలో ప్రేమ సన్నివేశాలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయి. అయితే ఈ సినిమాలో ప్రేమ సన్నివేశాలతో పాటు ఉత్కంఠను రేపేలా అదిరిపోయే యాక్షన్ సన్నివేశాలు కూడా ఉండనున్నాయి. ఇప్పటికే విడుదలైన టక్కర్ ప్రేక్షకులను ఎంతగానే ఆకట్టుకుంది. రొమాన్స్, యాక్షన్ మేళవింపుతో రూపొందిన ఈ టీజర్ సినీ ప్రియుల దృష్టిని ఆకర్షించింది. ఈ రొమాంటిక్ యాక్షన్ రైడ్ ప్రేక్షకులను ఆకట్టుకొని ఘన విజయం సాధించి, సిద్ధార్థ్ కెరీర్‌లో మరో గుర్తుండిపోయే సినిమా అవుతుందని చిత్ర బృందం ఎంతో నమ్మకంగా ఉంది. ఈ సినిమాలో అభిమన్యు సింగ్, యోగి బాబు, మునీష్ కాంత్, ఆర్జే విఘ్నేశ్ కాంత్ తదితరులు ఇతర ముఖ్యపాత్రలు పోషిస్తున్నారు. నివాస్ కె ప్రసన్న సంగీతం అందిస్తున్న ఈ చిత్రానికి సినిమాటోగ్రాఫర్‌గా వాంచినాథన్ మురుగేశన్, ఆర్ట్ డైరెక్టర్‌గా ఉదయ కుమార్ కె. ఎడిటర్‌గా జీవి గౌతమ్ వ్యవహరిస్తున్నారు. రచన, దర్శకత్వం: కార్తీక్ జి.క్రిష్

# ఎల్‌వి గంగాధర శాస్త్రికి 'గౌరవ డాక్టరేట్'

ప్రసిద్ధ గాయకులు, గీతాగాన, ప్రవచన ప్రచారకర్త శ్రీ ఎల్‌వి.గంగాధర్ శాస్త్రికి ఉజ్జయిని, మధ్యప్రదేశ్‌లోని 'మహర్షి పాణిని సంస్కృత ఏవం వైదిక విశ్వవిద్యాలయం 'గౌరవ డాక్టరేట్' ప్రకటించింది. భారతీయ సంస్కృతిని పరిరక్షించడంలో భాగంగా భారతీయ ఆధ్యాత్మిక సారమైన భగవద్గీతలోని 700 శ్లోకాలను స్వీయ సంగీతంలో తెలుగు తాత్పర్య సహితంగా గాన చేసి వింటుంటే దర్శిస్తున్న అనుభూతి కలిగించే అత్యున్నత సాంకేతిక విలువలతో రికార్డు చేసి, విడుదల చేసి అంతటితో తన బాధ్యత తీరిపోయిందని భావించకుండా స్వార్థ రహిత ఉత్తమ సమాజ నిర్మాణం కోసం గీతా ప్రచారమే తన జీవితంగా మలుచుకున్నందుకు శ్రీ గంగాధర శాస్త్రికి గౌరవ డాక్టరేట్‌ను ప్రకటిస్తున్నామని పాణిని విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య సి.జి విజయ కుమార్ తెలియచేశారు. మే 24, 2023 ఉదయం 11 గంటలకు కాఠీ మార్గ్‌లోని విక్రం కీర్తి మందిరం, ఉజ్జయిని మధ్యప్రదేశ్‌లో జరిగే మహర్షి పాణిని సంస్కృత్ ఏవం వైదిక్ విశ్వవిద్యాలయం నాల్గవ స్నాతకోత్సంలో ఆయనకు గౌరవ డాక్టరేట్‌తో సన్మానించునట్లు తెలిపారు. ఈ సందర్భంగా గీతాగాన, ప్రవచన, ప్రచారకర్త భగవద్గీతా ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఎల్‌వి గంగాధర శాస్త్రి తన సంతోషాన్ని వ్యక్తం చేస్తూ, మధ్యప్రదేశ్ గవర్నరు, ఆ రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల కులపతి శ్రీ మంగుభాయ్ పటేల్‌కు, మహర్షి పాణిని విశ్వవిద్యాలయం ఉపకులపతి శ్రీ విజయ్ కుమార్ సిజికు, మధ్యప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రి శ్రీ శివరాజ్ సింగ్ చౌహాన్‌కు, ఉన్నత విద్యాశాఖా మంత్రి శ్రీ మోహన్ యాదవ్‌లకు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియచేశారు. కాగా భగవద్గీతా ఫౌండేషన్ ద్వారా తాను 17యేళ్లుగా చేస్తున్న కృషిని గుర్తించిన భారతీయ జనతా పార్టీ మధ్యప్రదేశ్ ఇన్‌ఛార్జ్, తెలుగువాడైన శ్రీ పి.మురళీధర రావు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడం ద్వారా తనకీ గౌరవం దక్కిందని, అందుకు ఆయనకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియచేస్తున్నానని గంగాధర శాస్త్రి అన్నారు.సంస్కృత వ్యాకర్త అయినా 'పాణిని మహర్షి' పేరుతో స్థాపించిన విశ్వవిద్యాలయం నుంచి ఈ గౌరవం పొందడం సముచితంగా, అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. తనకు లభించిన ఈ గౌరవం-తనకు జన్మనిచ్చి తల్లిదండ్రులకు, తన 17యేళ్ల భగవద్గీతా ప్రయాణంలో సహకరించిన భార్యాబిడ్డలకు, మార్గనిర్దేశకత్వం చేసిన గురువులకు, ప్రపంచం నలుమూలల నుంచి చేయూతనందించిన భగవద్గీత అభిమానులకే చెందుతుం దని, తాను కేవలం శ్రీకృష్ణుడు ఉపయోగించుకున్న సాధనం మాత్రమేనని గంగాధర శాస్త్రి అన్నారు. స్వార్థ రహిత ఉత్తమ సమాజ నిర్మాణమే ధ్యేయంగా భగవద్గీత పునాదులపై నిర్మించిన లాభాపేత లేని ఆధ్యాత్మిక, సామాజిక సంస్థ భగవద్గీతా ఫౌండేషన్ ద్వారా గీతా ప్రచారంతో పాటు పేద విద్యార్థులకు, అనాధ బాలలకు వికలాంగులకు, వృద్ధాశ్రమాలకు చేయూత, గోసేవ, యోగ శిక్షణ, పర్యావరణ పరిరక్షణ వంటి సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు గంగాధర శాస్త్రి చెప్పారు. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా ఆధ్యా త్మిక సామాజిక సేవా క్షేత్రంగా తెలుగునాట 'భగవద్గీతా యూనివర్సిటీ' స్థాపనే పరమ లక్ష్యంగా 'భగవద్గీతా ఫౌండేషన్' కృషి చేస్తుందని చెబుతూ మతాలకు అతీతమైన జ్ఞాన గ్రంథం భగవద్గీతను ప్రతి ఒక్కరూ చదివి ఆచరించాలని, గీతను బాల్య దశ నుంచే పిల్లలకు నేర్పించాలని కోరారు.



## 'సింహాద్రి' రీ రిలీజ్ ఈవెంట్‌లో హీరో విశ్వక్ సేన్



యంగ్ టైగర్ ఎన్టీఆర్ సింహాద్రి సినిమాను ప్రపంచవ్యాప్తంగా మే 20న రిలీజ్ చేస్తున్న విషయం విదితమే. ఎన్టీఆర్ బర్త్‌డే సందర్భంగా సింహాద్రి వెయ్యి షోలను ప్లాన్ చేశారు. ఇక ఈ సినిమాను రీ రిలీజ్ ఈవెంట్‌ను బుధవారం గ్రాండ్‌గా నిర్వహించారు. ఈ ఈవెంట్‌కు యంగ్ హీరో విశ్వక్ సేన్, హను రాఘవపూడి, గోపీచంద్ మలినేని, మైత్రి నిర్మాత నవీన్‌లు ముఖ్య అతిథులుగా వచ్చారు. ఈ ఈవెంట్‌లో.. విశ్వక్ సేన్ మాట్లాడుతూ కొన్ని చోట్ల చీఫ్ గస్ట్ అని తప్పుగా వేశారు. కొన్ని చోట్ల డై హార్డ్ ఫ్యాన్స్ అని కరెక్ట్‌గా వేశారు. ఓ హీరో బర్త్ డే సందర్భంగా పాత సినిమాకు వెయ్యి షోలు వేయడం మామూలు విషయం కాదు. ఎన్టీఆర్‌కు అభిమాని అవ్వడం గర్వంగా ఉంది. మూడు రోజుల పెళ్లి ఉంటుంది. ఇప్పుడు మూడు రోజుల బర్త్ డే. అమెరికాలో ఎన్ని ఈవెంట్లు ఉన్నా కూడా నా మూవీ ఈవెంట్ కోసం వచ్చారు. నచ్చిన హీరోతో ఫోటో దిగితే చాలని అనుకుంటాం. అలాంటిది మన హీరో మన కోసం వచ్చి మనల్ని బ్లెస్ చేస్తే ఇంకెలా ఉంటుంది. మనం మన హీరోలను దేవుళ్లుగా భావిస్తుంటాం. థియేటర్లను దేవాలయాలుగా చూసుకుందాం. అభిమానులంతా కూడా జాగ్రత్తగా ఇంటికి వెళ్లండి అని అన్నారు. హను రాఘవపూడి మాట్లాడుతూ, రాజమౌళి గారు ఈ సినిమాను చేస్తున్నప్పుడు నేను చంద్రశేఖర్ యేలేటి వద్ద పని చేస్తున్నాను. నేను ఎన్టీఆర్ గారికి చాలా పెద్ద అభిమానిని. ఈ సినిమాను మా ఊళ్లో ఫ్రెండ్స్ అందరితో కలిసి చూశాను అని అన్నారు. గోపీచంద్ మలినేని మాట్లాడుతూ, సినిమా రీ రిలీజ్‌కు ఇలాంటి పెద్ద ఫంక్షన్ జరగడం ఇది మొదటి సారి. సింహాద్రితో ఫ్యాన్స్ కొత్త ఒరవడిని సృష్టించారు. సింహాద్రి ట్రైలర్‌ను ఇప్పుడు ప్లే చేసినా గూస్ బంప్స్ వస్తున్నాయి. ఈ సినిమాను నేను హైదరాబాద్, ఒంగోలు, విజయవాడలో మూడు సెంటర్లలో చూశాను. ఇంటర్‌వెల్ బ్లాక్ అదిరిపోతుంది. ఈ సినిమాలో నాకు కొన్ని సీన్స్ చాలా ఇష్టం. నాజర్ గారు స్నానం చేసి వచ్చేలోపు అల్లరి రవిని కొట్టి వస్తాడు. ఆ సీన్ మామూలుగా ఉండదు. అలాంటి ఎపిసోడ్స్ చాలా ఉంటాయి. మాస్‌లో డైలాగ్ చెప్పాలన్నా, హీరోయిజాన్ని పీక్స్‌కు తీసుకువెళ్లాలన్న ఎన్టీఆర్ వల్లే సాధ్యమన్నారు.

మైత్రీ నిర్మాత నవీన్ మాట్లాడుతూ, ఇది చాలా కొత్త ఎక్స్‌పీరియెన్స్. ప్రీ రిలీజ్ ఈవెంట్‌లు చూశాం. కానీ ఇది రీ రిలీజ్ ఈవెంట్. 20యేళ్ల క్రితం వచ్చిన ఈ సినిమా ట్రైలర్‌ను ఇప్పుడు చూశాక మళ్లీ సినిమాను చూడాలనిపిస్తుంది. ఈ సినిమాను నేను అమెరికాలో చూశాను అన్నారు.

## డిఫరెంట్ కాన్సెప్ట్‌తో 'డైరెక్టర్ సాబ్'

హార్తిక్ ప్రొడక్షన్స్ పతాకంపై రమణ భార్గవ, పింగ్ పాంగ్ సూర్య, రిమ్‌జిమ్ శర్మ, జోగి బ్రదర్స్ అశోక్ కుమార్, చిన్నా, చిత్రం శీను నటీనటులుగా హార్తిక్ స్వీయ దర్శకత్వంలో వస్తున్న చిత్రం 'డైరెక్టర్ సాబ్'. ఈ చిత్రం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న సందర్భంగా చిత్ర మోషన్ పోస్టర్ అండ్ ఫస్ట్ లుక్‌ను లాంచ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి నటుడు అశోక్ కుమార్, తోటపల్లి సాయినాథ్‌లు ముఖ్య అతిథులుగా పాల్గొని డైరెక్టర్ సాబ్ మోషన్ పోస్టర్ అండ్ పష్టన లుక్‌ను విడుదల చేయడం జరిగింది.

ప్రముఖ రచయిత తోటపల్లి సాయినాథ్ మాట్లాడుతూ, దర్శకులు రాజమౌళి గారు తెలుగు సినిమాకు ఆస్కార్ తీసుకొచ్చి కొత్త దర్శకులకు ఇన్స్పిరేషన్‌గా నిలిచారు అన్నారు. నటుడు అశోక్ కుమార్ మాట్లాడుతూ సినిమా అంటే ఎంతో ప్యాషన్ ఉన్న దర్శకుడు హార్తిక్, సినిమా ద్వారా ప్రేక్షకులకు కొత్త దనం చూపించాలనే తపన తనలో కనబడింది. ఇప్పుడు విడుదల చేసిన డైరెక్టర్ సాబ్ చిత్ర మోషన్ పోస్టర్ అండ్ ఫస్ట్ లుక్ చాలా డిఫరెంట్‌గా ఉంది. చూడగానే మంచి పాజిటివ్ వైబ్స్ కలిగేలా చాలా బాగుంది అన్నారు.

చిత్ర దర్శక, నిర్మాత హార్తిక్ మాట్లాడుతూ, మా మోషన్ పోస్టర్ అండ్ ఫస్ట్ లుక్ లాంచకు వచ్చిన పెద్దలకు ధన్యవాదములు. తెలుగు ప్రేక్షకులకు ఈ మధ్య కొత్త కథలను ఎంకరేజ్ చేయడమే కాకుండా కొత్త కాన్సెప్ట్‌తో వస్తు్న సినిమాలకు బ్రహ్మరథం పడుతున్నారు. ఇప్పుడు మేము కూడా డిఫరెంట్ కాన్సెప్ట్‌తో సెలెక్ట్ చేసుకొని తీస్తున్న మా డైరెక్టర్ సాబ్ సినిమా శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుంది అని ఆయన అన్నారు.

ఈచిత్రంలో రమణ భార్గం, పింగ్ పాంగ్ సూర్య, రిమ్‌జిమ్ శర్మ, జోగి బ్రదర్స్ అశోక్ కుమార్, జెవెల్ శ్రీనివాస్, చిన్నా, చిత్రం శీను, నరసింహా రాజు, జెమినీ సురేష్; వినోద్ బాలా, పి కృష్ణ, సుచరిత, భరత్ రాజ్, కెఆర్ వెంకటేశ్. ఈ చిత్రానికి లిరిక్స్, డైలాగ్స్, కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం, నిర్మాత: హార్తిక్, డిఒపి: గణేష్ అర్లీ, సంగీతం: సారథి ఆర్‌జి, ఎడిటింగ్: శాంసన్.



# పలు వన్యప్రాణులను సంరక్షిస్తూ..



పట్టణీకరణ, ప్రకృతిలో వస్తోన్న మార్పుల వల్ల మనుషులకు, వన్యప్రాణులకు మధ్య సంఘర్షణలు ఏర్పడుతున్నాయి. దీనివల్ల జంతుజాలంతో పాటు మనుషులకూ నష్టాలు వాటిల్లుతున్నాయి. మన దేశంలోని కశ్మీర్ లోయలో కూడా ఇలాంటి సంఘటనలు ఎక్కువ. కానీ వీటికి తన వంతుగా పరిష్కారం చూపించాలనుకున్నారు జంతు సంరక్షకురాలు **ఆలియామిర్.** కశ్మీర్‌లోనే మొదటి జంతు సంరక్షకురాలైన ఆలియా దాదాపు రెండు దశాబ్దాలుగా పక్షులు, పాములు, ఎలుగుబంట్లతో పాటు పలు వన్యప్రాణులనూ సంరక్షిస్తున్నారు. ఆమె సేవలను గుర్తించిన అక్కడి ప్రభుత్వం ఇటీవలే 'వైల్డ్ లైఫ్ కన్జర్వేషన్ అవార్డు'తో సత్కరించింది. తద్వారా ఈ అవార్డు అందుకున్న తొలి కశ్మీర్ మహిళగా పేరు సొంతం చేసుకున్నారు. ఆమె గూర్చి తెలుసుకుందాం..

కశ్మీర్‌లోని శ్రీనగర్‌లో జన్మించిన ఆలియా మిర్.. సైన్స్, మేథమెటిక్స్ రెండిటిలోనూ పిహెచ్‌డి చేశారు. అయితే ఆమె మొదట మ్యాథ్స్ టీచర్‌గా రాణించాలని కలలు కన్నారు. కానీ విధి మరోలా ఆలోచించింది. ఆమె భర్త 'వైల్డ్ లైఫ్ ఎస్ఓఎస్' స్వచ్ఛంద సంస్థలో పనిచేస్తుండడంతో ఆమె కూడా భర్తతో కలిసి కొన్ని కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అలా క్రమంగా వన్యప్రాణుల సంరక్షణపై మక్కువ పెంచుకున్నారు. దాంతో 2004లో అదే సంస్థలో వాలంటీర్‌గా చేరి సంస్థ తరపున వీధి జంతువుల సంరక్షణ బాధ్యతలు నిర్వర్తించారు. ఆ తర్వాత 2006లో అదే స్వచ్ఛంద సంస్థలో ఉద్యోగిగా మారారు. ఆ సంఘటన షాక్‌కు గురి చేసింది..

2006లో జరిగిన ఒక సంఘటన ఆలియాను షాక్‌కు గురి చేసింది. కశ్మీర్ లోయలోని ఓ ప్రాంతంలో ఎలుగుబంటి జనావాసాల్లో ప్రవేశించింది. దాంతో అక్కడి ప్రజలు భయాందోళనలకు గురై ఆ ఎలుగుబంటిని రాళ్లతో కొట్టి చంపారు. అది ఆమెనుఎంతో కలిచివేసింది. పట్టణీకరణ, ప్రకృతిలో వస్తోన్న మార్పుల వల్ల మనుషులు, వన్యప్రాణుల మధ్య సంరక్షణ ఏర్పడుతోందని, దీనివల్ల జంతువులతో పాటు మనుషులకు కూడా నష్టం జరుగుతోందని గమనించారు. ఈ విషయంపై ప్రజల్లో అవగాహన కల్పించడంతోపాటు గాయపడిన వన్యప్రాణులను సంరక్షించాలని భావించారు.

**నేర్పుగా పాముల్ని పట్టేస్తారు...** సాధారణంగా చాలామంది పామును చూడగానే ఆమడ దూరం పారిపోతుంటారు. కానీ, ఆలియా మాత్రం అలా కాదు. ఎంత ప్రమాదకరమైన పామునైనా అవలీలగా పట్టేస్తారు. ఆ తర్వాత వాటిని సురక్షితమైన ప్రాంతంల్లో విడిచిపెడుతుంటారు. పట్టణీకరణ, పర్యావరణంలో జరుగుతోన్న మార్పుల వల్ల చాలా రకాల పాములు జనావాసాల్లోకి వస్తున్నాయి. వీటి గురించి సరైన అవగాహన లేక చాలామంది స్థానికులు వాటిని చంపేస్తుంటారు. అంటోంది ఆలియా. ఈ సమస్యను నివారించడానికి తనవంతుగా వాటిని రక్షించాలనుకున్నారు. అలా ఎవరైనా సమాచారం ఇచ్చిన వెంటనే అక్కడికి వెళ్లి వాటిని సురక్షితమైన ప్రాంతాల్లో వదిలి పెట్టడం మొదలుపెట్టారు. ఇలా కొన్ని సంవత్సరాలుగా ఎన్నో పాములను ఆమె రక్షించారు. ఇందులో అత్యంత విషపూరితమైనవి కూడా ఉన్నాయి. పాములు పట్టే క్రమంలో ఓ సందర్భంలో ఆలియా వార్తల్లో నిలిచారు. ముఖ్యమంత్రి నివాసంలోకి వచ్చిన ఓ విషపూరితమైన పామును ఆమె గంటపాటు శ్రమించి పట్టుకున్నారు.

**అందుకే పురస్కారం...** కశ్మీర్ లోయలో మనుషులు-చిరతలు.. మనుషులు-ఎలుగుబంట్ల మధ్య సంఘర్షణలు ఎక్కువగా జరుగుతాయి. వీటికి కూడా పట్టణీకరణ, మారుతోన్న వాతావరణ పరిస్థితులే కారణమంటారామె. ఈ క్రమంలో జంతు సంరక్షకురాలిగా ఆలియా ఎన్నో వన్యప్రాణులను సంరక్షించారు. అలాగే ఇటు ప్రజల్లోనూ పలు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. వీటితో పాటు ఆలియా రెండు ఎలుగుబంట్ల సంరక్షక కేంద్రాలను నిర్వహిస్తున్నారు. ఆమె రక్షించిన వన్యప్రాణుల్లో పక్షులు పాములు చిరతలతో పాటు ఆసియా నల్ల ఎలుగుబంట్లు, హిమాలయన్ గోధుమ రంగు ఎలుగుబంట్లు, ఇతర వన్యప్రాణులుకూడా ఉన్నాయి. వైల్డ్‌లైఫ్ ఎస్ఓఎస్' ప్రవేశపెట్టిన రెస్క్యూ హెల్ప్‌లైన్ కూడా ఆలియా నేతృత్వంలోనే కొనసాగుతోంది. ఇవే కాకుండా వన్యప్రాణుల్లో అరుదైన జాతులకు సంబంధించిన సర్వేల్లో కూడా ఆలియా పాలుపంచుకున్నారు. ఒక మహిళగా వన్యప్రాణుల సంరక్షణ కోసం చేస్తోన్న సేవలను గుర్తించి ప్రభుత్వం ఆలియాను ఇటీవలే వైల్డ్ లైఫ్ కన్జర్వేషన్ అవార్డుతో సత్కరించింది. ఆమె ఈ అవార్డును జమ్మూ కశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ చేతుల మీదుగా అందుకున్నారు. ఆలియా ప్రస్తుతం 'వైల్డ్‌లైఫ్ ఎస్ఓఎస్' సంస్థకు ప్రోగ్రామ్ హెడ్, ఎడ్యుకేషన్ ఆఫీసర్ సేవలందిస్తున్నారు. ❑



# రోజూ నేలపై కూర్చోండి..



**ఇప్పుడంటే డైనింగ్ టేబుల్స్, సోఫాల్లో కూర్చొని భోజనం చేస్తున్నాం కానీ.. ఒకప్పుడు నేలపై కూర్చోనే తినే వారు. 'ఆ పాత తరం పద్ధతులు' అని కొట్టిపారేయకండి. దాని వల్ల బోలెడు ఆరోగ్య ప్రయోజనాలున్నాయి అంటున్నారు నిపుణులు.**

- కచ్చితంగా భోజనమే చేయక్కర్లేదు కానీ.. రోజూ కాసేపు నేల మీద కూర్చోవాలట. అయితే దేనికీ అనుకోకుండా కూర్చోవాలి. ఇలా తరచూ చేస్తోంటే వెన్నెముక బలోపేతమవుతుంది. కాళ్లు మడిచి నిటారుగా కూర్చోవడం వల్ల నడుము నొప్పి తగ్గుతుంది. కంటి ప్రాంతానికీ వ్యాయామమిది.
- నేల మీద కూర్చోవడం కొన్ని రకాల స్ట్రెచ్ వ్యాయామాలతో సమానం ఆహారం జీర్ణమవడంలోనూ సాయపడుతుంది. నిటారుగా కూర్చోవడం వల్ల పొట్టపై ఒత్తిడి పడి, అక్కడి కొవ్వు కరగడంలోనూ సాయపడుతుంది. నెలసరి సమయంలో వచ్చే నొప్పినీ ఇది దూరం చేయగలదు
- కాళ్లు ముడుచుకొని కూర్చొనే ముద్ర ఒత్తిడినీ దూరం చేయగలదని ధ్యానశాస్త్రం చెబుతోంది. ఈ భంగిమలో శరీరం మొత్తానికి ఆక్సిజన్ సరఫరా పెరుగుతుందట. ఓ యూరోపియన్ అధ్యయనం.. నేలమీద కాళ్లు ముడుచుకొని కూర్చోవడం లేదా పద్మాసనం వేయడం గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుందని చెబుతోంది. ఇన్ని ప్రయోజనాలున్నాయి. కాబట్టి రోజూ కొద్దిసేపు నేలమీద కూర్చోండి. అలాగని ఒకే భంగిమలో కూర్చోవాలనీ లేదు. పద్మాసనం, సుఖాసనం కాళ్లు పక్కకి పెట్టి చాచి.. ఎలాగైనా కూర్చోవచ్చు. అవసరమైతే కింద మెత్తని దుప్పటి దిండు వేసుకున్నా మంచిదే! ❑

# వేసవిలో చక్కని చల్లకుండ

వేసవి రాగానే తాపానికి చల్లటి నీళ్లు తాగాలనిపిస్తుంది. అలాగని ఫ్రిజ్‌లో మరీ చల్లగా ఉండే నీళ్లు తాగితే ఆరోగ్యానికి హానికరం. మరేం చేయాలి? ఈ కుండల్ని చూడండి. ఆధునిక హంగులతో, చక్కగా రంగులద్దుకొని ఎంత బాగున్నాయో,నీళ్ల, చల్లగా, మీరు ఆరోగ్యంగా ఉండాలంటే ఈ కుండలు తెచ్చేసుకోండి మరి..

















## చెలి చిట్కా

యాపిల్స్ తరిగాక అవి త్వరగా రంగు మారిపోతాయి. అలా కాకుండా ఉండాలంటే.. వాటిపై కొద్దిగా నిమ్మరసం చల్లండి. లేదా కత్తికి కొద్దిగా నిమ్మరసం రాసి ఆ తర్వాత యాపిల్‌ను కోయండి. ❑

## ఆరోగ్య భాగ్యం

# పిల్లల్లో నోటి సమస్యలు



డాక్టర్. కె.ఉమాదేవి,
తిరుపతి

పిల్లల నాలుక, చిగుళ్ళు, గొంతు, దవడ లోపల, పెదవుల లోపల ఎరుపు, పసుపు, బూడిద రంగులో ఉండే చిన్న గుండ్రని పుండ్లు లేదా పొక్కుల్ని మౌత్ అల్సర్స్, నోటి పుండ్లు, నోటి పూత, స్టమటైటిస్ అని అంటారు. ఇది 1మీ.మి. నుండి కొన్ని సెంమీ. వరకు పెరుగుతాయి. ఇవి ఒకటి లేదా ఎక్కువగా రావచ్చు దీని వల్ల నోటిలోని మ్యూకస్ పొర (ఒరల్ ఎపిథిలియమ్) డామేజ్ అవుతుంది. ఇది దాదాపు 9% పిల్లల్లో కన్పించే సాధారణ సమస్య. ఇవి 6 నెలల పసిపిల్లల నుంచి 5 సంవత్సరాల పిల్లల్లో ఎక్కువగా కన్పిస్తుంది. 10-19 సంవత్సరాల వారిలో వ్యాధి తీవ్రత తక్కువగా ఉంటుంది. ఇవి ఎలాంటి హాని కలిగించకపోయినా నోటికి కారం, పులుపు తగిలినా చాలా ఇబ్బందిగా ఉండి తినలేరు 1-2 వారాలకి తగ్గిపోతుంది. ఇది అంటువ్యాధి కాదు.



**కారణాలు :** చాలా వరకు ఎలాంటి కారణం కన్పించదు. ఇవి ఇన్‌ఫ్లమేషన్, ఇంటేషన్, రేడియేషన్, ఇన్ఫెక్షన్స్ వల్ల వస్తాయి. నోటి అపరిశుభ్రత, మలబద్ధకం, హార్మోన్‌లలో మార్పులు ఎసిడిటీ విటమిన్ బి,సి ఐరన్, ఫోలిక్ ఆసిడ్ లోపం, జలుబువల్ల, పోషకాహార లోపం, రక్తహీనత వల్ల వస్తుంది. క్షయ, ఎయిడ్స్, ఆస్త్మా, మలేరియా వంటి దీర్ఘకాలిక వ్యాధుల వల్ల, రోగనిరోధకశక్తి తక్కువగా ఉన్నవారిలో ఎక్కువగా కన్పిస్తుంది. తినేటప్పుడు, మాట్లాడేటప్పుడు అనుకోకుండా నోటి లోపలి చర్మంను దంతాలలో కొరుక్కోవడం వల్ల పెదవులు నోటి లోపలి చర్మంను దంతాలతో కొరుక్కోవడం వల్ల, పెదవులు, నోటి చుట్టూ పగలడం వల్ల, పిల్లలు ఆడుకునేటప్పుడు ఆటవస్తువుల్ని నోట్లో పెట్టుకోవడం, మురికి చేతుల్ని నోట్ల పెట్టుకోవడం, కొరకడం వల్ల కూడా నోటి పండ్లు వస్తాయి. పోతపాలు త్రాగే పిల్లల్లో సరిగా శుభ్రపర్చని బాటిల్ వల్ల కూడా నోటి పొక్కులు వస్తాయి. దంతాలు వచ్చేటప్పుడు, వంకర, పదునుగా ఉండే దంతాలు గ్రుచ్చుకోవడం వల్ల గాట్లు పడి పుండ్లు వస్తాయి, దంతాల్ని ఎక్కువగా రుద్దడం, టూత్‌బ్రష్ తగిలి చిగుళ్లకి గాయం కావడం, టూత్‌పేస్ట్, మౌత్ వాష్‌లోని రసాయనాల వల్ల, ఎలర్జీ, నోటి బాక్టీరియా వల్ల పొక్కులు వస్తాయి. అరుదుగా నోటి కేన్సర్‌వల్ల వస్తుంది. కారంగా ఉండే ఆహార పదార్థాల్ని తినడం, మసా లాలు, వేడి సూప్‌లు తీసు కోవడం, సరిపడన పదార్థాలు తినడం వల్ల కూడా పొక్కులు వస్తాయి. జన్యు పరమైన లోపాల వల్ల కూడా నోటి పూత వస్తుంది. బాక్లెట్స్, వేరు శనగ గింజలు, నట్స్, గ్రుడ్లు, చిక్కుళ్ళు, స్ట్రాబెర్రీ, సిట్రస్ పండ్లు, జెల్స్, బాదం, జున్ను వంటి ఆహార పదార్థాల ఎలర్జీ వల్ల కూడా నోటి పూత వస్తుంది. సీలియాక్ డిసీజ్, క్రోన్స్ డిసీజ్, మాల్ అబ్జర్షన్ సింట్రోమ్, అజీర్తి వంటి జీర్ణాశయ, ప్రేగు వ్యాధులు, ఎసిడిటీ వల్ల కూడా నోటి సమస్యలు వస్తాయి. పెయిన్ కిల్లర్స్, బీటా బ్లాకర్స్, ఆంటి బయాటిక్స్ వంటి మందుల దుష్ప్రభావం వల్ల కూడా నోటి సమస్యలేర్పడతాయి. ఆందోళన, డిప్రెషన్, ఒత్తిళ్ల వల్ల, స్ట్రెస్, భయాలవల్ల, నిద్ర సరిగా లేకపోవడం, డీహైడ్రాషన్ వల్ల కూడా నోటి పూత వస్తుంది. స్ట్రెప్టోకాకస్, హెర్పిస్ వంటి బాక్టీరియా, వైరల్ ఇన్ఫెక్షన్స్ వల్ల, ఫెమ్పిగస్, హిస్టోప్లాస్మోసిస్, ఒరల్ థ్రష్ వంటి ఫంగల్ ఇన్ఫెక్షన్‌స వల్ల కూడా నోటి పొక్కులు, పండ్లు కల్గుతాయి. ❑

# సెలవుల్లో చలాకీ ఆటలు..



బడులకు సెలవులు మొదలవుతున్నాయి. చదువుల ఒత్తిడితో సతమతమైన చిన్నారులకు కాస్త విరామం. అలాగని, వారి అల్లరి నియంత్రించడానికి మొబైళ్లు ఇచ్చేయకండి. బదులుగా ఇవి పాటించండి. వారి సమయం ఉత్సాహంగా సాగుతుంది.

- స్కూలు వెళ్లేప్పుడు ఎంత క్రమశిక్షణతో ఉన్నారో.. సెలవుల్లోనూ దాన్ని అలవాటు చేయండి. అయితే, కాస్త ఎక్కువ సమయం దొరుకుతుంది కాబట్టి దాన్ని ఆరుబయట ఆటల కోసం కేటాయించుకునేలా ప్రోత్సహించండి. ఇందుకోసం ప్రత్యేక శిక్షణే అక్కర్లేదు. వారి ఈడు పిల్లలందరినీ చేరదీసి రోజూ ఓ ఆటలపోటీ పెడితే చాలు ఉత్సాహంగా పాలుపంచుకుంటారు. దీనివల్ల వారిలో సామాజిక చొరవ పెరుగుతంది. శరీరానికి వ్యాయామమేకాదు. వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుంది.
- సెలవులన్నీ ఆటపాటతోనే కాలక్షేపం చేయకుండా బొమ్మలూ,అలంకరణ వస్తువుల తయారీ నేర్చుకునేలా చేయండి.

అంత ఖాళీ లేదు, అయినా మాకేం వచ్చని అంటారా మీలాంటి వారి కోసంఎన్నో యూట్యూబ్ ఛానెల్స్ ఇప్పుడు డిఐవై మెలకువల్ని ఉచితంగా చెబుతున్నాయి. మీ బుజ్జాయి ఆసక్తిని బట్టి పప్పుట్స్ తయారీ నుంచి టెడ్డీ బేర్ వరకూ నచ్చినవన్నీ ఇంట్లోనే నేర్పుచ్చు. పైగా రెడీమేట్ డిఐవై కీట్లు దొరుకుతున్నాయి. ఇంటి నిర్మాణం నుంచీ రెజిన్ ఆర్ట్ వరకూ వారికి నచ్చింది. ఏదైనా తెప్పించి కానుక ఇవ్వండి. సరదాగా గడుపుతూనే కొత్త అంశాలపై పట్టు తెచ్చుకోవడం వల్ల మెదడూ చురుగ్గా పనిచేస్తుంది.

- ఎంత చదివినా లోకజ్ఞానం, సామాజిక చొరవ లేకపోతే ఎలా? వీలైతే ఈ సమయంలో మీ బంధు వులూ, స్నేహితులకు సంబంధించిన ఛార్ట్ తయారు చేసి ఓ చోట అతికించండి. వారాంతాల్లో వారిని కలవడం, ఫోన్లో మాట్లాడటం వంటివి చేయిం చండి. దీని వల్ల అను బంధాలు అలవడ తాయి. దగ్గర్లోని మ్యూజియం, చారిత్రక ప్రదేశాలూ వంటివి కూడా చూపించాలి. తర్వాత వారి అభిప్రయాలను ఓ కాగితం మీద పెట్టమని ప్రోత్సహించండి. దీనివల్ల పిల్లలు సంతో షంగా ఉండటమే కాదు చక్కటి భావ వ్యక్తి కరణనూ అలవాటు చేసుకోగలుగు తాయి. ❑

# ఓం రాధాకృష్ణులు

**రాధా, కృష్ణుని ప్రేయసి, వీరి ప్రేమ అనిర్వచనీయమైనది.** కృష్ణుడు రాధను అన్ని విధాలా అదుకున్నాడు. ఆమె ప్రేమను చూరగొన్నాడు. అందుకు ప్రతిగా రాధ కూడా కృష్ణుని ఆరాధన భావంతో చూసింది. ఆరాధించింది. ఈ జన్మకు నీవు చూపించిన ప్రేమ చాలు నీ దాసిగా ఉండటమే నా కిష్టం కృష్ణా అని తన మనసులోని మాట చెప్పింది. కృష్ణుడు కూడా రాధను ఓ మంచి స్నేహితురాలిగా భావించాడు. ఆమెకు తోడ్పాటు అందించాడు. వారిద్దరి మధ్య ఏలాంటి చెడు భావం లేదు. చాలా మంది అనుకున్నట్లుగా కృష్ణుని గోపికలలో ఈమె కూడా ఒకరు అనుకుంటారు. అది చాలా తప్పు, ఆమె ఎప్పుడుఏ గోపికలతో కూడి లేదు. శ్రీకృష్ణుని మనసారా ఒంటరిగానే ఆరాధించింది. ప్రేమించింది. వారి మధ్య ఏ రాసలీల లేదు. మంచి స్నేహమే వారి మధ్య చిగురించింది. జీవితాంతం నీ ప్రేమ, స్నేహమే నాకు కావలసింది నీ పాదాల దగ్గర కాసింత చోటు అని ఆమె పలుమార్లు చెప్పింది. వారిద్దరూ కలుసుకున్నప్పుడు కూడా వారి కళ్లలో ఆనంద భాష్పాలు రాలేవి. వారిద్దరిది ఒక స్నేహబావోద్వేగము ఉంది. ఓ మంచి స్నేహితుడిగా రాధ కృష్ణుని ఆరాధించింది. కృష్ణుడు కూడా రాధను ఓంచి భావాలుగల మిత్రురాలుగానే చూశాడు. చాలా మచి ఉన్నతమైన ఆదర్శం వీరి ప్రేమ అంతకు మించి స్నేహం. రాధాకృష్ణ అంటారే కాని కృష్ణరాధా అని ఎక్కడా అనరు. అందుకే కృష్ణుని ముందు రాధ పేరు సార్థకమైంది.



**- కనుమ ఎల్లారెడ్డి.**

ఆధ్యాత్మికం

# ఆరోగ్యానికి ద్రాక్ష !

**ఈ కాలంలో ఎక్కడ చూసిన ద్రాక్ష పళ్లు విరివిగా కనిపిస్తున్నాయి. ఇవి శరీరాన్ని హైడ్రేట్‌గా ఉండడమే కాదు. అనేక పోషకాలను అందించి అనారోగ్యాలనూ దూరం చేస్తాయి.**

- ద్రాక్ష పండ్లలో పొటాషియం ఎక్కువ. ఇది అధిక రక్తపోటుని అదుపులో ఉంచుతుంది. వీటిల్లోని విటమిన్ కె. కాపర్ రక్తం గడ్డకట్టడంలో ఉండే లోపాలను సరి చేసి.. శక్తినీ ఎముక బలాన్నీ పెంచుతాయి. ముఖ్యంగా మహిళల్ని మనోపాజ్ తర్వాత ఇబ్బంది పెట్టే ఆస్టియోపోరోసిస్ సమస్య తీవ్రతను తగ్గిస్తాయి. రక్తహీనతనూ అదుపులో ఉంచుతాయి.
- . ఫైబర్, విటమిన్ బి6, పొటాషియం, విటమిన్ సి, మాంగనీస్ వంటి పోషకాలు కూడా ద్రాక్షలో ఎక్కువే. కొలెస్ట్రార్ సమస్యలతో బాధపడేవారు వీటిని తీసుకోవడం మేలు. ముఖ్యంగా ఫైటోకెమికల్స్ చెడు కొలెస్ట్రాల్ స్థాయిల్ని తగ్గిస్తాయి. క్యాన్సర్ రాకుండా అడ్డుపడతాయి కూడా. ద్రాక్షలోని యాంటీ ఆక్సిడెంట్లు ఫ్రీరాడికల్స్‌ను బయటకు పంపించి.. కణాల పునరుద్ధరణలో కీలకంగా పనిచేస్తాయి.
- వీటిలోని యాంటీ ఆక్సిడెంట్లు శరీరంలోని వ్యర్థాలను తొలగిస్తాయి. అధికబరువుని నియంత్రిస్తాయి. అధికవేడి, దాహం, డీహైడ్రేషన్ వంటి సమస్యలతో బాధపడేవారు రోజూ గుప్పెడు పళ్లను తింటే ఈ ఇబ్బందులు తగ్గుతాయి.



# నావరకూ కోహ్లీకంటే క్లాసెన్ సూపర్

## ఇంగ్లండ్ మాజీ లెజెండ్ కెవిన్ పీటర్సన్



**ముంబయి:** సన్‌రైజర్స్‌తో తప్పక గెలిచే మ్యాచ్‌లో ఆర్సీబీ స్టార్ కోహ్లీ చెలరేగాడు. అద్భుత సెంచరీతో జట్టుకు మంచి విజయం తెచ్చాడు. దీనితో ఆజట్టు ప్లే ఆఫ్స్ రేసులో కీలకంగా ఉంది. అదేమ్యాచ్‌లో సన్‌రైజర్స్ వికెట్‌కీపర్ బ్యాటర్ హెన్రిక్ క్లాసెన్‌కూడా సెంచరీచేసాడు. వీళ్లిద్దరిలో అందరూ కోహ్లీసెంచరీని మెచ్చుకుంటుంటే ఇంగ్లండ్ మాజీ లెజెండ్ కెవిన్ పీటర్సన్‌మాత్రం క్లాసెన్ సెంచరీయే సూపర్ అంటున్నాడు. ఈ మ్యాచ్‌లో ఐపిఎల్ చరిత్రలోనే తొలిసారి రెండుజట్లలో ఒక్కొక్కరు ఒక్కో సెంచరీతో చెలరేగారు. ఇలా ఇప్పటివరకూ ఐపిఎల్‌లో జరగలేదు. అంత పాపులర్ అవని ఓపినియన్ చెపుతున్నా వినండి కోహ్లీ, క్లాసెన్ ఇద్దరూ సెంచరీచేసినా నావరకూ హెన్రిక్ సెంచరీ బెటర్. సరైన సహకారం కూడా లేని సరిగ్గా పనిచేయని ఒక టీమ్‌లో నువ్వు ఉన్నావనుకో అలాంటప్పుడు ఇంత అద్భుత సెంచరీ చేయడం మాటలు కాదు. ఇప్పటికే ప్లేఆఫ్స్ రేసునుంచి తప్పుకున్న జట్టుకు ఆడుతూ కూడా క్లాసెన్ ఇరగదీశాడు అని మెచ్చుకున్నాడు. ఓవరాల్‌గా చూసుకున్నా క్లాసెన్ తన ఆటలో ప్రత్యర్థిపై బాగా ఎదురుదాడికి దిగాడని చెప్పాలి. కొన్ని అద్భుత షాట్లతో 200కిపైగా స్ట్రైక్‌రేట్‌తో క్లాసెన్ తన సెంచరీ పూర్తిచేసుకున్నాడు.

ముఖ్యంగా స్పిన్నర్లను క్లాసెన్ ఎదుర్కొన్న తీరు అందరికీ ఆశ్చర్యం కలిగించింది. చాలామంది ఓవర్సీస్ బ్యాటర్లు స్పిన్నర్లను ఎదు ర్కొనడంలో తడబడతారనే విషయం తెలిసిందే. కానీ క్లాసెన్‌మాత్రం స్పిన్ బౌలింగ్‌లోనే తన ప్రతాపంచూపించడం చాలా మందిని ఆకర్షించింది. రివర్స్‌స్వీప్, స్వీప్ వంటిషాట్ల జోలికి క్లాసెన్ వెళ్లలేదు. క్లాసిక్‌షాట్లతోపాటు తన బలాన్ని నమ్ముకుని భుభారీ షాట్లు ఆడటం అందరికీ నచ్చింది. ముఖ్యంగా భారత పిచ్‌లపై స్పిన్నర్లను ఇలా ఒక విదేశ ఈప్లేయర్ ఎదుర్కొనడం చాలామందికి ఆశ్చర్యం కలిగించింది.

అయితే కోహ్లీసెంచరీని కూడా తక్కువ అంచనా వేయకూడదు. ప్లే ఆఫ్స్ రేసులో కచ్చితంగా గెలవాల్సిన మ్యాచ్‌లో కోహ్లీ అదర గొట్టాడు. క్రీజులో అడుగుపెట్టినప్పటినుంచే సన్‌రైజర్స్ బౌలర్లపై ఎదురుదాడికి దిగాడు. అలాగే ఐపిఎల్‌లో ఆరుసెంచరీలు సాధించిన ఏకైక ఇండియన్ క్రికెటర్‌గా రికార్డు సాధించాడు.



# ఉమ్రాన్‌ను పక్కనపెడుతున్న సన్‌రైజర్స్

## స్పీడ్‌స్టర్‌కు మద్దతుగా పలువురు మాజీల ఆరోపణ

**ముంబయి:** ఐపిఎల్ 2023సీజన్‌లో ఉమ్రాన్ మాలిక్‌ను సరిగ్గా వినియోగించలేదని సన్‌రైజర్స్‌పై మాజీలు విమర్శలుచేసారు. మేనేజ్‌మెంట్ ఆతడికి అండగా లేదని ఆరోపించారు. యువపేసర్ జీవితంతో చెలగాటం ఆడుతున్నారన్న విమర్శలు కూడా వెల్లువెత్తాయి. గంటకు 150 కిలోమీటర్ల వేగంతో బౌలింగ్‌చేసే మాలిక్ ప్రత్యర్థి బ్యాటర్లకు చెమటలు పట్టించాడు. టీమిండియాకు మరో స్పీడ్‌స్టర్ దొరికాడని భావించారు. మాలిక్ ప్రతిభకు మరింత మెరుగుపెడితే భారత జట్టుకు ఒక ఆయుధం అవుతాడని భావించారు. ఐర్లాండ్‌తో జరిగిన టి20 మ్యాచ్‌తో అరంగేట్రం కూడా చేసాడు. ఈసీజన్‌లో మాత్రం ఉమ్రాన్ ఆకట్టుకోలేదు. ఏడు మ్యాచ్‌లు ఆడిన మాలిక్ ఐదు వికెట్లు మాత్రమే తీసాడు. 10.35 ఎకానమితో పరుగులిచ్చాడు. ఆడిన చివరిమూడు మ్యాచ్‌ల్లో ఒక్కవికెట్‌కూడా తీయలేదు. ఢిల్లీతోజరిగిన మ్యాచ్‌లో ఒక ఓవర్ బౌలింగ్‌చేసి 22 పరుగులిచ్చాడు. దీనితో ఆతడికి మళ్లీ బౌలింగ్ ఇవ్వలేదు. ఫామ్‌లోలేడనే కారణంతో ఆరు మ్యాచ్‌ల పాటు ఉమ్రాన్‌ను పక్కనపెట్టారు. ఇదే విషయమై కెప్టెన్ ఎయిడెన్‌మార్‌క్రమ్ ఎక్స్‌ఫ్యాక్టర్‌గా ఎలా ఉంటాడని పేర్కొన్నాడు. వెనుక ఏంజరుగుతుందో నిజంగా తనకు తెలియదని బదులిచ్చాడు. దీనితో సన్‌రైజర్స్ మేనేజ్‌మెంట్ ఉమ్రాన్‌మాలిక్ విషయంలో సక్ర మంగా వ్యవహరించడంలేదని జహీర్‌ఖాన్, ఇర్ఫాన్‌ఖాన్‌లాంటి మాజీ క్రికెటర్లు నిశితంగా విమర్శించారు.

# ఢిల్లీ జెర్సీపైనే చెన్నైకి గుబులు



**న్యూఢిల్లీ:** ఐపిఎల్ 2023సీజన్‌లో ఢిల్లీ కేపిటల్స్ కథ శనివారంతో ముగుస్తుంది. ఇప్పటికే ప్లే ఆఫ్స్ రేసునుంచి నిష్క్రమించిన ఢిల్లీకేపిటల్స్ తన చివరి మ్యాచ్‌ని చెన్నై సూపర్‌కింగ్స్‌తో ఆడుతోంది. ఈ మ్యాచ్‌కి ఢిల్లీలోని అరుణ్‌జైట్లీ స్టేడియం వేదిక అవుతోంది. సీజన్‌లో తమకి లాస్ట్ మ్యాచ్‌కావడంతో ఢిల్లీ కేపిటల్స్ రెయిన్‌బో జెర్సీతో ఈ మ్యాచ్ ఆడుతోంది. ఇదే ఇపుడు చెన్నై సూపర్‌కింగ్స్ జట్టును కంగారుపెడుతోంది. 2020 సీజన్ నుంచి ఢిల్లీ కేపిటల్స్ టీమ్ ప్రతిసీజన్‌లోనూ కనీసం ఒక మ్యాచ్ రెయిన్‌బో జెర్సీలో ఆడుతున్నది. ఈ జెర్సీలో ఆడిన మ్యాచ్‌ల్లో ఢిల్లీ టీమ్ ఇప్పటివరకూ ఓటమి చవిచూడలేదు. 2021లో ముంబయి ఇండి యన్స్‌ని 4వికెట్ల తేడాతో ఓటమి పాలుచేసింది. గత ఏడాది కోల్‌కత్తా నైట్‌రైడర్స్‌ని కూడా నాలుగు వికెట్ల తేడాతో ఢిల్లీ టీమ్ ఓడించింది. దాంతో ఒకవేళ శనివారం మ్యాచ్‌లోకూడా ఢిల్లీ గెలిస్తే అప్పుడు చెన్నై టీమ్ ప్లేఆఫ్స్ కష్టాలు మొదలవుతున్నాయి. ముంబయి ఇండియన్స్ లేదా ఆర్సీబీ జట్టు తమ చివరిమ్యాచ్‌లో ఓడిపోవాలని చెన్నై కోరుకోవాల్సి ఉంటుంది. సీజన్‌లో ఇప్పటివరకూ 13 మ్యాచ్‌లు ఆడిన చెన్నై సూపర్ కింగ్స్ ఏడు విజయాలు సాధించింది. ఒక మ్యాచ్ వర్షం కారణంగా ఎల్ఎస్‌జితో కలిసిపంచుకుంది. దాంతో 15పాయింట్లతో ప్రస్తుతం రెండోస్థానంలో ఉంది. ఢిల్లీకేపిటల్స్ 13మ్యాచ్‌లుఆడి 8మ్యాచ్‌ల్లోఓడింది. దాంతో పాయింట్లపట్టికలో 9వ స్థానంలో ఉంది. పంజాబ్‌కింగ్స్‌తో ఈనెల 17న జరిగిన మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ఢిల్లీ 213 పరుగులుచేసి తర్వాత పంజాబ్‌ని 198పరుగులకే పరిమితంచేసి మంచి జోష్‌లోకి వచ్చింది.




# హైదరాబాద్ ఫ్యాన్స్‌కు కోహ్లీ ఫిదా

**హైదరాబాద్:** ఐపిఎల్ 16వ సీజన్‌లో హైదరాబాద్ లోని ఉప్పల్ వేదికగా ఎస్సార్‌హెచ్ ఆర్సీబీ మ్యాచ్ తర్వాత కోహ్లీ స్టేడియంలో ఫ్యాన్స్ చూపించిన అభిమానంపట్ల ఫిదా అయ్యాడు. అందుకే సెంచరీ చేయగానే స్టేడియంలో ఉన్న ప్రతిస్టాండ్‌వైపు తన బ్యాట్‌ను చూపి తన అభిమానం చాటుకున్నాడు. ఇక మ్యాచ్‌ముగిసిన అనంతరం ఉప్పల్‌లోని రాజీవ్‌గాంధీ స్టేడియం సిబ్బందితోకోహ్లీ దిగిన ఫోటో ఇపుడు సోషల్‌మీడియాలోవైరల్ అయింది. హైదరాబాద్ మ్యాచ్‌లో అటు సన్‌రైజర్స్ జట్టులో క్లాసెన్ సెంచరీకి స్టేడియంలో చప్పట్లు మారు మోగించిన ఫ్యాన్స్ కోహ్లీ సెంచరీకిసైతం చప్పట్లు మారుమోగించడంతో కోహ్లీ వీరి అభిమానానికి ముగ్ధుడయ్యాడు. స్టేడియం సిబ్బందిపై కోహ్లీ ప్రశంసలు కురిపించాడు.

ఆటలో 11 మంది ఎంతముఖ్యమో 12 వాటగాడిగా సిబ్బంది అంతే కీలకపాత్రపోషిస్తారు. మేం మ్యాచ్ ఆడటానికి ముందు సిబ్బందిపడే కష్టం ఎలాంటిదో నాకు తెలుసు. వాళ్లపై నిరంతరంప్రేమను చూపిం చాల్సిందే. వాళ్లంతా మాదృష్టిలో 12వ ఆర్మీమాన్ అని పేర్కొన్నాడు. ఈ ఫోటోను ఆర్సీబీ తన ట్విట్టర్‌లో పోస్టుచేసింది.

# స్పైడర్‌మ్యాన్ లుక్‌తో శుభ్‌మన్‌గిల్!



**అహ్మదాబాద్:** గుజరాత్ టైటాన్స్ ఓపెనర్ శుభమన్ గిల్ స్పైడర్‌మాన్ అవ తారం ఎత్తాడు. ఓపెనర్‌గా సెంచరీలు బాదేస్తూ సంచ లనం సృష్టిస్తున్న ఈ యువ ఓపెనర్ ఇపుడు చిన్నారుల సూపర్‌హీరో స్పైడర్ మాన్ సినిమాకు ఇటీవలే డబ్బింగ్‌చెప్పాడు. హిందీ, పంజాబీ వెర్షన్‌కు గిల్ గొంతును ఇచ్చినట్లు చిత్ర నిర్మాతలు తెలిపారు. తాజాగా ఆ సినిమా ట్రైలర్ లాంచ్‌లోకూడా గిల్‌పాల్గొన్నాడు. హ్యాండ్‌సమ్‌లుక్‌తో స్పైడర్‌మ్యాన్ తరహాలో కారుపై ఎక్కి ఫోటోలకు ఈ యువబ్యాటర్ ఫోజులిచ్చాడు. కాగా ఫార్మాట్‌తో సంబంధంలేకుడా అంచనాలకు మించి రాణిస్తున్నాడు. సన్‌రైజర్స్ హైదరాబాద్ మ్యాచ్‌లోసెంచరీ సాధించాడు. ఈసీజన్‌లో 13 మ్యాచ్‌లాడిన శుభ్‌మన్‌గిల్ 576 పరుగులుచేసి ఆరెంజ్‌క్యాప్‌రేసులో రెండోస్థానంలో ఉన్నాడు. ఫ్యూచర్ ఇండియన్‌స్టార్‌గా పిలిపించుకుంటున్న ఈయువబ్యాటర్ ఇపుడు స్పైడర్‌మాన్ ట్రైలర్‌లో నటించి అందరి దృష్టిని ఆకర్షించాడు. ఆతనికి మార్కెట్‌లోకూడా మంచి డిమాండ్ ఉంది. దీనితో ఆతని ఫేమ్‌ను ఉపయోగించుకోవాలనిమేకర్స్ భావిస్తున్నారు. అందువల్లనే స్పైడర్‌మ్యాన్ సినిమాకు డబ్బింగ్‌చెప్పాడు.

# మైక్రోసాఫ్ట్ సిఇఒకు ట్విట్టర్ హెచ్చరిక

**వాషింగ్టన్, మే 19:** తమ డేటాను టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్ అక్రమంగా ఉపయోగించుకుంటోందని ట్విట్టర్ ఆరోపించింది. ఈ మేరకు మైక్రోసాఫ్ట్ సిఇఒ సత్య నాదెళ్లకు లేఖ రాసింది. ట్విట్టర్ డేటా వినియోగం విష యంలో మైక్రోసాఫ్ట్ నిబంధనలను అతిక్రమించిందని లేఖలో ఆరోపించింది. పైగా దీనికి డబ్బులు చెల్లించడానికి కూడా నిరాకరిస్తోందని తెలిపింది. నిబంధనల ప్రకారం ఉపయోగించాల్సిన దాని కంటే అధిక డేటాను మైక్రో సాఫ్ట్ ఉపయోగించుకుందని ట్విట్టర్‌లేఖలో ఆరోపించింది. అలాగే ఎలాంటి అనుమతి లేకుండా తమ డేటాను ప్రభుత్వ ఏజెన్సీలతో పంచుకున్నట్లు పేర్కొంది. ఇలా పలు విధాలుగా మైక్రోసాఫ్ట్ నిబంధనలను ఉల్లంఘించిందని ఎలాన్ మస్క్ వ్యక్తిగత న్యాయవాది అలెక్స్ స్పైరో నాదెళ్లకు పంపిన లేఖలో ఆరోపించారు. తమ డేటాను వినియోగించుకుంటున్న మైక్రోసాఫ్ట్ నుంచి డబ్బులు వసూలు చేయాలనే ఉద్దేశంతోనే ట్విట్టర్ ఈ చర్యకు ఉపక్రమించి ఉండొచ్చని టెక్ నిపుణులు అంటున్నారు.



తాజాగా పంపిన లేఖ దానికి నాంది అయి ఉండొచ్చని భావిస్తున్నారు. గత యేడాది ట్విట్టర్‌ను ఎలాన్ మస్క్ 44 బిలి యన్ డాలర్లకు సొంతం చేసుకున్న విషయం విదితమే. దాదాపు దివాలా అంచున ఉన్న ఈ కంపెనీని గట్టెక్కించేందుకు ఆయన పలు చర్యలు చేపట్టారు. ట్విట్టర్ బ్లూ సబ్‌స్క్రిప్షన్ పాలసీని తీసుకొచ్చారు. ఖర్చులను తగ్గించుకోవడం కోసం ఉద్యోగులను తొలగించారు. ఈ క్రమంలోనే తమ డేటాను వినియోగించు కుంటున్న కంపెనీల నుంచి ఆదాయం సమకూర్చుకోవడాన్ని కూడా ట్విట్టర్ ఒక మార్గంగా భావిస్తున్నట్లు తెలుస్తోంది. మస్క్, మైక్రోసాఫ్ట్ మధ్య గతకొంతకాలంగా సంబంధాలు అంత సజావుగా ఏమీ లేవు. చాట్‌జిపిటిని అభివృద్ధి చేసిన ఒపెన్‌ఎఐ స్థాపనలో మస్క్ కృషి కూడా ఉంది. అయితే ఈ కంపెనీలో 13 బిలియన్ డాలర్లు ఇన్వెస్ట్ చేసిన మైక్రోసాఫ్ట్, పూర్తిగా కార్యకలాపాలను నియంత్రిస్తోందని మస్క్ ఆరోపించారు.

# అదానీకి లాభాల సిరులు

**ముంబై, మే 19:** హిండెన్ బర్గ్ నివేదికలో అసలు వాస్తవం ఎంత అనే విష యాన్ని తేల్చేం దుకు సెబి దర్యాప్తును ప్రారంభించింది. దేశంలోని రాజ కీయ ప్రతిపక్షా లు పట్టుతో అది సుప్రీంకోర్టులో విచారణకు వెళ్లిన విషయం విదితమే. ఇదే క్రమంలో ఇటీ వల మారిషస్ ప్రభుత్వం కూడా తమ దగ్గర షెల్ కంపెనీలు లేవంటూ బదులిచ్చింది. అదానీ గ్రూప్‌పై దర్యాప్తునకు సుప్రీంకోర్టు నియ మించిన నిపుణుల బృందం కొన్ని వివరాలను వెల్లడించింది. ప్రస్తుతం ఉన్న దశలో అదానీ గ్రూప్ షేర్ల ధరలను తారుమారు ఆరోపణలపై నియంత్రణ వైఫల్యం జరిగినట్లు నిర్ధారించడం సాధ్యం కాదని చెప్పింది. దీంతో అదానీ షేర్లు భారీగా లాభపడ్డాయి. అదానీ ఎంటర్‌ప్రైజెస్ స్టాక్ బిఎస్ఇలో క్రితం ముగింపు రూ.1888.05తో పోలిస్తే 3.92శాతం పెరిగి రూ.1,962కి చేరుకుంది. అయితే ఈ యేడాది ఈ షేరు 49శాతం మేర క్షీణించింది. మధ్యాహ్నం ట్రేడింగ్‌లో అదానీ ఎంటర్‌ప్రైజెస్ మార్కెట్ విలువ రూ.2.22 లక్షల కోట్లకు పెరిగింది. బిఎస్ఇలో మొత్తం 2.24 లక్షల షేర్లు చేతులు మారాయి.



ఇదే సమయంలో అదానీ టోటల్ గ్యాస్ మినహా ఇతర అదానీ గ్రూప్ స్టాక్స్ 4శాతం వరకు పుంజుకు న్నాయి. అయితే అదానీ విల్మార్ షేర్లు 4.3శాతం పెరిగి 394.35 రూపాయల వద్దకు చేరుకోగా, అదానీ పోర్ట్స్ స్టాక్ 2.75శాతం పెరిగి రూ.682.20కి చేరుకుంది. అలాగే అదానీ గ్రీన్ ఎనర్జీ స్టాక్ బిఎస్ఇలో మునుపటి ముగింపు రూ.861.50 నుంచి 3.54శాతం పెరిగి రూ.892కి చేరింది. అలాగే అదానీ పవర్ స్టాక్ 4.13 శాతం పెరగ్గా, అదానీ ట్రాన్స్‌మిషన్ స్టాక్ 2.20శాతం పెరిగి 767.90 రూపాయలకు చేరుకుంది. చివరిగా టోటల్ గ్యాస్ స్టాక్ మాత్రం 5శాతం మేర నష్టాల్లో ట్రేడయింది.

# ఐటి కంపెనీల్లో వేతనాల కోత


**న్యూఢిల్లీ, మే 19:** ఐటి రంగంలో పనిచేస్తున్న చాలా మంది ఉద్యోగులకు ప్రస్తుతం షాక్‌ల మీద షాక్‌లు తగులు తూనే ఉన్నాయి. ఎందుకంటే కఠినమైన వ్యాపార పరిస్థితుల కారణంగా దిగ్గజ టెక్ కంపెనీలు ఉద్యోగుల వేరియబుల్ వేత నాల్లో భారీగా కోతలు విధిస్తున్నాయి. నాలుగో త్రైమాసికంలో దేశీయ ఐటి సేవల సంస్థ విప్రో తన ఉద్యోగులకు 80.25 శాతం వేరియబుల్ పేను విడుదలచేసింది. ఇదే సమయంలో మరో దిగ్గజ ఐటి కంపెనీ ఇన్ఫోసిస్ మాత్రం కేవలం 60 శాతం వేరియబుల్ వేతనాన్ని చెల్లించను న్నట్లు వెల్లడైంది.



విప్రో మూడవ త్రైమా సికంలో 87 శాతం, రెండవ త్రైమాసికంలో 100 శాతం వేరియబుల్ వేతనాన్ని ఉద్యోగులకు చెల్లించింది. మే పేరోల్‌లో ఉద్యోగులు తమ పనితీరు వేతనాన్ని అందుకోనున్నారు. టిసిఎస్ మాత్రం 100 శాతం వేరియబుల్ వేతనాన్ని ఉద్యోగులకు అందించింది. కంపెనీలకు డీల్స్ వేగంగా ముందుకు సాగకపోవడం, ఖర్చులను మదించుకుంటూ జాగ్రత్తగా ముందుకెళ్తున్న వాతావరణంలో కంపెనీలు పోరాడుతున్నాయి. ఇది నాలుగవ త్రైమాసికం వేరియబుల్ వేతనాలపై పడింది. ముఖ్యంగా భారతీయ టెక్ కంపెనీలు ఇప్పటి వరకు పెద్దగా ఉద్యోగులను తొలగించలేదు. డీల్స్ రాంప్ డౌన్ కారణంగా కంపెనీలు అంచనా వేసిన నాలుగవ త్రైమాసిక గణాంకాల కంటే తక్కువగా నివేదించ బడ్డాయి. మొత్తానికి గత ఆర్థిక సంవత్సరం దేశంలోని ఐటి కంపెనీలు బలమైన పనితీరు కనబరిచినప్పటికీ, చివరి త్రైమాసికం లో మాత్రం అస్థిర మార్కెట్లు, ఊహించని సంఘటనలు కంపెనీలను ప్రభావితం చేసినట్లు ఇన్ఫోసిస్ ఉద్యోగి ఒకరు వెల్లడించారు.

# పసిడిప్రియులకు కేంద్రం షాక్

**ముంబై, మే 19:** భారతదేశంలో పసిడికి ఉండే ఆదరణ కారణంగా దానిపై ఎల్లప్పుడూ కేంద్ర ప్రభుత్వం కొత్త మార్గదర్శకాలను ప్రవేశపెడు తూనే ఉంది. వాటి క్రయవిక్రయాలను క్రమ బద్ధీకరించేందుకు అనేక కొత్త రూల్స్ ప్రవేశ పెడుతోంది. ఈ క్రమంలో తాజాగా తీసుకొచ్చిన మార్గదర్శకాలు సామాన్యులకు కొత్త కష్టాలను తీసుకురానున్నాయి. దేశంలోని అనేక కుటుం బాలకు బంగారు ఆభరణాలు ఉన్న విషయం విదితమే. అయితే ఇకపై వారు తమ పాత బంగారు ఆభరణాలను విక్రయించడం లేదా మార్పిడి చేయలేరు. వాస్తవానికి హాల్ మార్కిం గ్ నిబంధనలను కేంద్ర ప్రభుత్వం దేశంలో తప్పనిసరి చేయడం వల్లే ఈ సంక్షోభం తలెత్తిం ది. కేంద్ర ప్రభుత్వం ఏప్రిల్ 1, 2023 నుంచి బంగారం స్వచ్ఛత కోసం హాల్‌మార్కింగ్ నియ మాన్ని తప్పనిసరి చేసింది. దీనితోపాటు గోల్డ్ ఆర్నమెంట్స్ బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ లోగో, స్వచ్ఛత గుర్తును కలిగి ఉండడం కూడా తప్పనిసరి అయింది. ఇది సామాన్య పసిడి ప్రియులను మోసాల నుంచి రక్షిస్తుంది. దీంతో కొనుగోలుపై స్వచ్ఛమైన బంగారం లభిస్తుంది. అయితే ఇప్పుడు వచ్చిన చిక్కల్లా ఇంట్లో ఉన్న పాత హాల్ మార్కింగ్ లేని ఆభరణాలను విక్రయించడం లేదా మార్పిడి చేసుకోవడం గురించే. బిఐఎస్ ప్రకారం హాల్‌మార్క్ లేని బంగారు ఆభరణాలను కలిగి ఉన్న వినియోగ దారులు దానిని విక్రయించే ముందు లేదా కొత్త




ఆభరణాల కోసం మార్చుకునే ముందు తప్పని సరిగా హాల్‌మార్క్ పొందాల్సి ఉంటుంది. ఇందుకోసం దగ్గరలోని బిఐఎస్ నమోదిత బంగారు వ్యాపారిని సంప్రదించాల్సి ఉంటుంది.

# వాణిజ్యం

ఆభరణాలను హాల్‌మార్కింగ్ కోసం బిహెచ్ఐఎస్‌హెచ్ అప్రైజల్, హాల్‌మార్కింగ్ సెంటర్‌కు తీసుకు వెళతారు. ఒక్కో వస్తువుకు కేవలం రూ.45 రుసుము చెల్లించాల్సి ఉంటుంది. దీంతో పాటు నాలుగు కంటే ఎక్కువ ఆభరణాలు ఉంచుకుంటే రూ.200 ఛార్జీ ఉంటుంది. అయితే ఇందులో కొందరికి ఉపశమనం కూడా ఉంది. 2 గ్రాముల కంటే తక్కువ బరువున్న బంగారు ఆభరణాలపై ఉపశమనం లభిస్తుంది. విదేశీ ఎగుమతుల కోసం తయారు చేసిన వస్తువులు, దేశంలో లేదా విదేశాల్లో ప్రదర్శన కోసం ప్రభుత్వ ఆమోదంతో తయారు చేసిన ఆభరణాలు, మెడికల్, డెంటల్, వెటర్నరీ, సైంటిఫిక్ లేదా ఇండస్ట్రియల్ ప్రయోజనాల కోసం ఉపయోగించే ఏదైనా ఆర్టికల్. బంగారు గడియారాలు, ఫౌంటెన్ పెన్నులు, ప్రత్యేక నగలు మొదలైన వాటికి ఉపశమనం లభిస్తుంది.

# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, మే 19:** దేశీయ స్టాక్ మార్కెట్లు మూడు రోజుల నష్టాలకు బ్రేక్ వేసి, శుక్ర వారం లాభాల్లో ముగిసాయి. దాదాపు చివరి గంటన్నర వరకు ఒడుదుడు కుల మధ్య ట్రేడ య్యాయి. ఆఖరికి కొనుగోళ్ల మద్దతుతో లాభాల్లో ముగిసాయి. చివరికి సెన్సెక్స్ 297.94 పాయింట్లు లాభపడి 61,729.68 పాయింట్ల వద్ద నిలవగా, నిఫ్టీ 73.45పాయింట్లు లాభపడి 18,203.40 వద్ద నిలిచింది. మార్కెట్లు ముగిసే సమయానికి డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.82.67 వద్ద నిలిచింది. టాటామోటార్స్, టెక్ మహీంద్రా, ఇన్ఫోసిస్, హెచ్‌సిఎల్ టెక్, యాక్సిస్‌బ్యాంకు, మహీంద్రా అండ్ మహీంద్రా, ఐసిఐసిఐ బ్యాంకు, విప్రో, అల్ట్రాటెక్ సిమెంట్స్, కోటాక్ మహీంద్రా బ్యాంకు వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. ఎన్‌టిపిసి, ఏసి యన్ పెయింట్స్, టైటాన్, పవర్‌గ్రిడ్ కార్పొ రేషన్, టాటా స్టీల్, సన్‌ఫార్మా, హెచ్‌డిఎఫ్‌సి, బజాజ్ ఫైనాన్స్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. రెప్రో ఇండియా షేర్లు 2.05 శాతం పెరిగి రూ.601.20 వద్ద నిలిచింది. గోద్రేజ్ ఇండస్ట్రీస్ ఏకీకృత నికర లాభం మార్చి త్రైమాసికంలో 33శాతం పెరిగింది. దీంతో కంపెనీ షేరు విలువ శుక్రవారం 2.24 శాతం పెరిగి రూ.470 వద్ద నిలిచింది.





# ఒరాకిల్‌లో ఉద్యోగుల తొలగింపు

**ముంబై, మే 19:** కరోనా మహమ్మారి వల్ల ఏర్పడిన సంక్షోభం ఇప్పటికీ వెంటాడుతూనే ఉంది. దానికి తోడు అంతర్జాతీయంగా ఏర్పడిన మాంద్యం పరిస్థితుల నేపథ్యంలో ప్రపంచవ్యాప్తంగా రోజూ ఏదో ఒక మూల నుంచి లేఆఫ్‌లు వినిపిస్తూనే ఉన్నాయి. దిగ్గజ కంపెనీలైన మైక్రోసాఫ్ట్, ఆపిల్, అమెజాన్, మెటా, గూగుల్ ఇప్పటికే కొంత మంది ఉద్యోగులను తొలగించాయి. తాజాగా క్లౌడ్ మేజర్ ఒరాకిల్ వంతు వచ్చింది. ఎలక్ట్రానిక్ హెల్త్ కేర్ రికార్డ్స్ సంస్థ సెర్నర్‌ను ఒరాకిల్ కొను గోలు చేసిన విషయం విదితమే. 28.4 బిలియన్ డాలర్లు వెచ్చించి ఆ కంపెనీని సొంతం చేసుకుంది. కాగా 28వేల మంది ఉద్యోగులు అందులో పనిచేస్తున్నారు. వారి లో 3వేల మందిని తాజాగా తొలగించినట్లు నివేదికలు వెలువడ్డాయి. దానికి తోడు ఈ యేడాది జీతాల పెంపు, ప్రమోషన్లను కూడా నిలిపివేసింది. మార్కెటింగ్, ఇంజినీరింగ్, అకౌంటింగ్, లీగల్, ప్రొడక్షన్ టీమ్స్ తాజా లేఆఫ్ వల్ల ప్రభావితం అయినట్లు ఓ మాజీ ఉద్యోగి చెప్పినట్లు నివేదిక వెల్లడించింది. గతంలో 200 మంది క్లౌడ్ నిపుణులను తొల గించిన ఒరాకిల్, రెండోసారి 3వేల మందిని ఇంటికి పంపించింది. అయితే మరో రౌండ్ తొలగింపులు ఉంటాయా లేదా ఇంతటితో ముగిసినట్లేనా అనే ప్రశ్నకు మాత్రం సమాధానం దొరక లేదు.





# 6% పెరిగిన రిటైల్ అమ్మకాలు

**న్యూఢిల్లీ, మే 19:** ఈ యేడాది ఏప్రిల్‌లో దేశ వ్యాప్తంగా రిటైల్ అమ్మకాలు గతే డాది కంటే 6శాతం సగటుతో వృద్ధి చెంది నట్లు రిటైలర్ల సంఘం తెలిపింది. కరోనాకు ముందు 2019తో పోలిస్తే రిటైల్ అమ్మకాలు 23శాతం, 2021 ఏప్రిల్ కంటే 41శాతం పెరిగాయి. ఈ యేడాది ముగిసేలోగా రిటైల్ అమ్మకాల వృద్ధి రెండంకెల స్థాయికి చేరుకుంటుందనే నమ్మకం ఉందని, రానున్న నెలల్లో అమ్మకాలు మరింత పెరుగుతాయని రిటైలర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (ఆర్ఎఐ) సిఇఒ కుమార్ రాజగోపాలన్ అన్నారు. ప్రధానంగా దక్షిణాదితో పాటు తూర్పున అమ్మకాలు 7శాతం చొప్పున పెరిగాయని, పశ్చిమలో 6శాతం, ఉత్తరాదిలో 3శాతం వృద్ధి కనిపించిందని ఆర్ఎఐ తెలిపింది. మొత్తం అమ్మకాల్లో క్విక్ సర్వీస్ రెస్టారెంట్ల అమ్మకాలు 16శాతం పెరగ్గా, ఆహార, కిరాణా అమ్మకాలు 15శాతం, ఫర్నిచర్ అండ్ ఫర్నిషింగ్ 14శాతం అమ్మకాలు సాధించాయని ఆర్ఎఐ వెల్లడించింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.